నువ్వు పక్కనున్నప్పుడు
ఇచ్చే విలువ కంటే..
నువ్వు లేనప్పుడు
నీకు ఇచ్చే విలువే అవతలి వాళ్ల
మనసులో నీ స్థానం ఏంటో
తెలియజేస్తుంది

TS-11-0036701

నేటి
# చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 50 సోమవారం, అక్టోబర్ 19, 2026 , పేజీలు - 12 వెల : 2/-


2లో.

## ఫ్రాన్స్‌లో హింసాత్మక నిరసనలు..

**143 ఏళ్ల నాటి లిమోజెస్ టౌన్ హాల్ భవనాన్ని దగ్ధం చేసిన ఆందోళనకారులు**

**దేశవ్యాప్తంగా 1200 మంది అరెస్ట్, 150 మంది పోలీసులకు గాయాలు**

**వలస విధానాలే హింసకు కారణమంటూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వ్యాఖ్య**

**హింసకు తావులేదంటూ ఖండించిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్**

# తప్పు నాదే

**భారత్ ఆగ్రహం.. దిగొచ్చిన వైస్ ప్రెసిడెంట్.. తప్పు తనదేనన్న జేడీ వాన్స్!**

**హెచ్-1బీ వీసాదారులపై చేసిన 'బానిసలు' వ్యాఖ్యలపై వాన్స్ వివరణ**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 18:**
హెచ్-1బీ వీసాదారులను 'ఇండెంచర్డ్ సర్వెంట్స్' (ఒప్పంద బానిసలు) అని సంబోధిస్తూ తాను చేసిన వ్యాఖ్యలపై అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ వెనక్కి తగ్గారు. తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆ పదప్రయోగం సరికాదని అంగీకరించారు. తన విమర్శ ఉద్యోగులను ఉద్దేశించి కాదని, అమెరికా కంపెనీలు అనుసరిస్తున్న వీసా విధానాలనుమిగతాది 2లో...

# కోల్‌కతా తొక్కిసలాట ఘటన..

## బాధితులను పరామర్శించిన అమిత్ షా..

**కోల్‌కతా దుర్గా పూజ మండపంలో తొక్కిసలాటలో 19 మంది మృతి, 25 మందికి గాయాలు**

**క్షతగాత్రులను పరామర్శించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఎం సువేందు అధికారి**

**నిర్వాహకులు సహా ఏడుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు ఆదేశం**

**కోల్‌కతా, అక్టోబర్ 18:**
పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో దుర్గా పూజ ఉత్సవాల్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఉత్తర కోల్‌కతాలోని చోర్‌బగాన్ సార్వజనిన్ దుర్గా పూజ మండపం వద్ద జరిగిన తొక్కిసలాటలో 19 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోల్‌కతాలో పర్యటించి, బాధితులను పరామర్శించారు. మిగతాది 2లో...



# వైసీపీ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**స్థానిక ఎన్నికల నామినేషన్ల గడువు విషయంలో వైసీపీకి చుక్కెదురు**

**గడువు ముగియడంతో పిటిషన్ నిరర్థకమని తేల్చిచెప్పిన న్యాయస్థానం**

**అమరావతి, అక్టోబర్ 18:**
ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై నెలకొన్న రాజకీయ వేడి నేపథ్యంలో, వైసీపీకి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నామినేషన్ల దాఖలుకు గడువును పొడిగించాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన హౌస్ మోషన్ పిటిషన్‌ను ఉన్నత మిగతాది 2లో...





# నింగినంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

**ట్యాంక్‌బండ్‌పై 700 మంది కళాకారుల ప్రదర్శనల నడుమ హోరెత్తిన ఉత్సవం**

**బతుకమ్మ ఆడిన గవర్నర్ సతీమణి జానకి, మంత్రి సీతక్క, సినీనటులు రష్మిక, విజయ్**

**బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనాలని పెళ్లప్పుడే ర ష్మికకు చెప్పా.. తీసుకొచ్చా: విజయ్**

**కులమతాలకు అతీతంగా ప్రజలను ఒకచోటకు చేర్చే పండుగ: మంత్రి జూపల్లి**

**హైదరాబాద్, అక్టోబర్ 18:**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబు రాలుఆదివారం రాష్ట్రవ్యాప్తంగా అంబరాన్నంటాయి. పూలనుపూజిస్తూ.. ఆటపాటలతో ఆడపడుచులు సందడి చేస్తూనిర్వహించిన వేడుకలతో తెలంగాణ పల్లె సంస్కృతి నగరవీధుల్లో పురి విప్పింది. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ట్యాంక్‌బండ్పై భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి. మిగతాది 2లో...

# బాలీవుడ్ హీరో టైగర్ ష్రాఫ్ పై కాల్పులు..

**ముంబైలో తీవ్ర కలకలం**

**దాడి నుంచి సురక్షితంగా బయటపడ్డ టైగర్, ఆయన డ్రైవర్‌కు గాయాలు**

**దాడికి బాధ్యత వహిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్**

**నిందితుల కోసం 12 బృందాలతో గాలింపు చేపట్టిన ముంబై పోలీసులు**




2లో.

# పండగ పూట ఛార్జీల బాదుడు..

**పండగ స్పెషల్ బస్సుల ఛార్జీల పెంపుపై హరీశ్ రావు విమర్శలు**

**సాధారణ బస్సులనే స్పెషల్స్‌గా నడుపుతూ అధిక ఛార్జీలు వసూలు**

**స్పెషల్ బస్సులపై 50 శాతం సర్ఛార్జి మాత్రమేనంటున్న టీజీఎస్ఆర్టీసీ**

**హైదరాబాద్, అక్టోబర్ 18:** బతుకమ్మ, దసరా పండగల వేళ తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. పండగకు సొంతూళ్లకు వెళ్లేవారి ఉత్సాహాన్ని ఈ ఛార్జీల పెంపు దెబ్బతీసిందని ఆయన ఆరోపించారు.
మిగతాది 2లో...



# ముగిసిన నామినేషన్లు

**ఏపీలో మున్సిపల్ ఎన్నికలు.**

**చివరి రోజు భారీగా తరలివచ్చిన అభ్యర్థులు**

**దర్శిలో సమయానికి చేరుకోలేక 25 మంది వైసీపీ అభ్యర్థుల వెనుదిరిగిన వైనం**

**అక్టోబర్ 19న నామినేషన్ల పరిశీలన, 28న పోలింగ్**

**అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి**

**అమరావతి,అక్టోబర్ 18:**
ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ ముగిసింది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు విధించిన గడువు ఆదివారం (అక్టోబర్ 18) మధ్యాహ్నం 3 గంటలతో ముగిసింది. చివరి రోజు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు అభ్యర్థులు, వారి మద్దతుదారులతో కిటకిటలాడాయి.ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయానికి కార్యాలయ ప్రాంగణాల్లో ఉన్న వారందరికీ అధికారులు టోకెన్లు జారీ చేసి, వారి నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీతో పాటు




స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో పురపోరు రసవత్తరంగా మారనుంది.
ప్రకాశం జిల్లా దర్శిలో వైసీపీకి ఊహించని పరిణామం ఎదురైంది. గడువు ముగియడంతో దాదాపు 25 మంది వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేకపోయారు. సమయానికి కార్యాలయానికి చేరుకోలేకపోవడంతో వారు నిరాశగా వెనుదిరగాల్సి వచ్చింది. ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశమైంది. మిగతాది 2లో...

# ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్



**నవంబర్ 3న పోలింగ్.. 5న ఓట్ల లెక్కింపు**

**నేటి నుంచి ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం..**

**23 వరకు నామినేషన్ల దాఖలు**

**అమరావతి: అక్టోబర్ 18:**
ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధుల ఎంపికకు సంబంధించి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు షెడ్యూల్ ఖరారు చేసినట్లు వెల్లడించాయి. అక్టోబర్ 19న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సమాచారం.

మిగతాది 2లో...

## సీఈసీ ఎంపిక కు మద్దతిచ్చి

# తప్పు చేశాం

## గవర్నర్‌ను కలిసిన జగన్

## ఈసీలో సంస్కరణలు అనివార్యం

**కమిషనర్ల నియామకపు ప్రక్రియ మారాలి**

**స్వయం ప్రతిపత్తి ఉంటేనే ప్రజాస్వామ్య మనుగడ: జగన్**

**టీడీపీ అరాచకాల్ని ఆపండి గవర్నర్, ఎస్ఈసీలకువైసీపీ అధినేత ఫిర్యాదు**



**అమరావతి, అక్టోబర్ 18:**
రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కోరారు. ఆదివారం ఆయన రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార కూటమి అప్రజాస్వామిక పద్ధతులకు పాల్పడుతోందని, ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని గవర్నర్‌కు ఫిర్యాదు మిగతాది 2లో...

## వైసీపీ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

న్యాయస్థానం తిరస్కరించింది.వివరాల్లోకి వెళితే, నామినేషన్ల స్వీకరణకు నిర్దేశించిన గడువు ఇప్పటికే ముగిసిపోయిందని, అందువల్ల ఈ పిటిషన్ విచారణకు అర్హత కోల్పోయిందని (నిరర్థకం) హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత తాము సాధారణంగా జోక్యం చేసుకోబోమని ఈ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో నామినేషన్ల గడువు పొడిగింపు కోసం వైసీపీ చేసిన ప్రయత్నం విఫలమైంది.మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలి రోజైన శుక్రవారం పుంగనూరులో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణలు జరిగాయి. ఈ ఘటనలకు సంబంధించి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో పాటు సుమారు 70 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా, సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి పుంగనూరు పట్టణంలోకి ప్రవేశించకుండా పోలీసులు నోటీసులు కూడా జారీ చేశారు.ఈ పరిణామాలపై స్పందించిన ఎంపీ మిథున్ రెడ్డి, అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గేది లేదని, అభ్యర్థుల హక్కుల కోసం న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## తప్పు నాదే :జేడీ వాన్స్

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంగా చేసుకుని మాత్రమే అని స్పష్టం చేశారు. భారత్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఆయన ఈ మేరకు వివరణ ఇచ్చారు.సీబీఎస్ నిర్వహించిన ఒక టౌన్‌హాల్ కార్యక్రమంలో జేడీ వాన్స్ మాట్లాడుతూ.. "నా మాటలు సరైనవి కావు, ఆ తప్పు నాదే" అని అంగీకరించారు. అమెరికన్లతో భర్తీ చేయలేని ఉద్యోగాలని చెప్పి, విదేశీ నిపుణులను నియమించుకుంటున్న కంపెనీల గురించే తాను మాట్లాడానని వివరించారు. వీసాపై ఆధారపడి పనిచేయడం వల్ల ఉద్యోగులు యాజమాన్యాల చేతిలో శక్తిహీనులుగా మారుతున్నారని, ఉద్యోగం పోతే తమ దేశానికి తిరిగి వెళ్లాల్సి వస్తుందన్న భయంతో వారు ఫిర్యాదు చేయడానికి కూడా సాహసించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ బలహీనతను కంపెనీలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయని వాన్స్ ఆరోపించారు.ఈ నెల ప్రారంభంలో వాన్స్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 'ఇండెంచర్డ్ సర్వెంట్స్' అనే పదం అత్యంత అవమానకరమని, దీని వెనుక బాధాకరమైన చారిత్రక, వలసవాద నేపథ్యం ఉందని భారత్ స్పష్టం చేసింది. భారతీయ నిపుణులు అత్యంత విద్యావంతులని, నైపుణ్యం కలవారని, వారు అమెరికా ఆర్థిక వ్యవస్థకు, ఆవిష్కరణలకు ఎనలేని సేవలందిస్తున్నారని విదేశాంగ శాఖ గుర్తుచేసింది. తరతరాలుగా వలస వచ్చిన వారి వల్లే అమెరికా చరిత్ర రూపుదిద్దుకుందన్న విషయాన్ని కూడా నొక్కి చెప్పింది.కొన్ని ఐటీ సంస్థలను గ్రీన్ కార్డ్ కార్యక్రమం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సందర్భంగా జేడీ వాన్స్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికన్ ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో తక్కువ జీతాలకు పనిచేసే విదేశీ నిపుణులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.
ఈ వ్యాఖ్యలు భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత నిపుణుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించాయి. తాజాగా వాన్స్ వివరణతో ఈ వివాదం కొంత సద్దుమణిగినట్లు కనిపిస్తోంది.

## నింగినంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

(మొదటి పేజీ తరువాయి)

అమరవీరుల స్మారకం నుంచి మంత్రి సీతక్కఆధ్వర్యంలో నిర్వహించిన మహా బతుకమ్మ ర్యాలీలో 700 మంది కళాకారులు, 700 మందికిపైగా మహిళలు పాల్గొనిపండుగకు మరింత వైభవాన్ని తీసుకొచ్చారు. ట్యాంక్‌బండ్పై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మఆటపాటలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.తెలంగాణ ప్రభుత్వంతెలంగాణ ఆడబిడ్డల సాంస్కృతిక వైభవం, సంప్రదాయాల పరిమళాన్ని చాటి చెప్పిన సద్దుల బతుకమ్మ వేడుకలుట్యాంక్‌బండ్పై పండుగ వాతావరణాన్ని నింపాయి. మహిళల కోలాటాలు, జానపద కళాకారుల ప్రదర్శనలు,బతుకమ్మ పాటలతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది.మహిళలతో కలిసి మంత్రి సీతక్క బతుకమ్మ ఆడుతూవేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో రాష్ట్రగవర్నర్ శివప్రతాప్ శుక్లా దంపతులు, మంత్రులు సీతక్క,జూపల్లి కృష్ణారావు, సినీనటులు విజయ్ దేవరకొండ, రష్మికమందన్న పాల్గొని మాట్లాడారు. సినీనటులు విజయ్
దేవరకొండ, రష్మిక మందన్న జంట ప్రత్యేక ఆకర్షణగానిలిచింది. ఈ సందర్భంగా గవర్నర్ శుక్లా మాట్లాడుతూ,ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ స్ఫూర్తితోజలవనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలనిపిలుపునిచ్చారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్నినో వంటివాతావరణ పరిణామాల నేపథ్యంలో నీటి విలువనుగుర్తించి, ప్రతి నీటి బొట్టును పొదుపు చేయాలని సూచించారు. నీటి సంక్షోభం ముంచుకొచ్చిన తర్వాత స్పందించడంకంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమ ని స్పష్టం చేశారు. బతుకమ్మ తెలంగాణ వారసత్వానికి,మహిళా శక్తికి, ప్రకృతి పట్ల ప్రజలకున్న ఆరాధనా భావానికిప్రతీకగా నిలుస్తుందన్నారు. తరతరాలుగా ఈ విశిష్ట సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్న మహిళల సృజనాత్మకత, అంకితభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈఏడాది రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదవడంభవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడికి హెచ్చరికగాభావించాలని గవర్నర్ సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, చెరువులను పరిరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించడం వంటిచర్యలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. వ్యవసాయ రంగంలో"నూ అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా స్థానికవాతావరణ పరిస్థితులకు అనుకూలమై న, తక్కువ నీటితోసాగయ్యే పంటలను వేయాలని రైతులకు సూచించారు.

## పండగ పూట ఛార్జీల బాదుడు..

(మొదటి పేజీ తరువాయి)ఛార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాధారణ సర్వీసులను తగ్గించి, వాటినే పండగ స్పెషల్ బస్సులుగా చూపిస్తూ అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు సాధారణ టికెట్ ధర రూ. 230 ఉండగా, ఇప్పుడు రూ. 400 వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే మహబూబ్‌నగర్ నుంచి ఎంజీబీఎస్‌కు రూ. 220 ఉన్న టికెట్‌ను రూ. 290కి పైగా పెంచారని తెలిపారు. ఇదేనా మీ ప్రజా పాలన? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అయితే, ఈ ఛార్జీల పెంపు కేవలం పండగ రద్దీ కోసం నడుపుతున్న 7,000 ప్రత్యేక బస్సులకు మాత్రమే వర్తిస్తుందని టీజీఎస్ఆర్టీసీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. సాధారణ సర్వీసుల్లో ఛార్జీలు యథాతథంగానే ఉన్నాయని తెలిపాయి. పండగ సమయంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చిన తర్వాత బస్సులు ఖాళీగా తిరిగి రావడం వల్ల అయ్యే నిర్వహణ ఖర్చులను భర్తీ చేసేందుకు ఈ 50 శాతం సర్ఛార్జి విధిస్తున్నట్లు అధికారులు వివరిస్తున్నారు.2003లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు (జీవో ఎంఎస్ నెం. 16) ప్రకారమే ఈ సర్ఛార్జిని వసూలు చేస్తున్నామని, ఇది కొత్త విధానం కాదని టీజీఎస్ఆర్టీసీ చెబుతోంది. అయినప్పటికీ, పండగ వేళ ఛార్జీల పెంపు సరైంది కాదని ప్రతిపక్షాలు విమర్శిస్తుండటంతో ఈ అంశంపై రాజకీయంగా చర్చ మొదలైంది.

## కోల్‌కతా తొక్కిసలాట ఘటన..

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషాద ఘటన కారణంగా రాష్ట్రంలో తన ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలను అమిత్ షా వాయిదా వేసుకున్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి వెంటరాగా, ఆయన నగరంలోని ఒక ప్రైవేట్ నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్. రవి, రాష్ట్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ శరద్‌వత్ ముఖర్జీ కూడా గాయపడిన వారిని పరామర్శించారు.ఈ ఘటనపై కోల్‌కతా పోలీసులు వేగంగా స్పందించారు. తొలుత 14 మందిని అదుపులోకి తీసుకోగా, విచారణ అనంతరం పూజా కమిటీ నిర్వాహకులు, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కమిటీ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు కూడా ఉన్నారు. పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి, హత్యకు సమానం కాని నరహత్య కింద అభియోగాలు నమోదు చేశారు.శనివారం సాయంత్రం ఆకస్మిక వర్షం కురవడంతో భక్తులు భయాందోళనలకు గురయ్యారు. అదే సమయంలో మండపంలో తప్పుడు ప్రకటనలు చేయడంతో గందరగోళం చెలరేగి తొక్కిసలాటకు దారితీసిందని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇరుకైన ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా సిబ్బంది కొరత, గుంపును అదుపు చేయడంలో వైఫల్యం వంటివి కూడా ఈ దుర్ఘటనకు ప్రధాన కారణాలుగా గుర్తించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపేందుకు కలకత్తా హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.మరోవైపు మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షల నష్టపరిహారంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు తలా రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించింది.

## బాలీవుడ్ హీరో టైగర్ ష్రాఫ్ పై కాల్పులు..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18:**బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ప్రయాణిస్తున్న కారుపై కాల్పుల ఘటన ముంబైలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఆదివారం సాయంత్రం జుహు ప్రాంతంలో జరిగిన ఈ దాడిలో ఆయన తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఈ ఘటనలో టైగర్ ష్రాఫ్‌కు ఎలాంటి గాయాలు కాలేదని, అయితే ఆయన డ్రైవర్ గాయపడ్డారని ముంబై పోలీసులు ధ్రువీకరించారు.వివరాల్లోకి వెళితే, ఆదివారం సాయంత్రం ఫుట్‌బాల్ ఆడి తన బీఎండబ్ల్యూ కారులో ఇంటికి తిరిగి వస్తుండగా ఈ దాడి జరిగింది. జుహు పోలీస్ స్టేషన్ పరిధిలోని పుష్పా పార్క్ సమీపంలోకి రాగానే, మోటార్‌సైకిల్‌పై వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ఆయన కారును లక్ష్యంగా చేసుకుని మూడు నుంచి ఐదు రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ ఘటనలో టైగర్ ష్రాఫ్ సురక్షితంగా ఉండగా, ఆయన కారు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం నానావతి ఆసుపత్రికి తరలించారు. ఈ దాడిలో సమీపంలో ఉన్న ఒక ఆటో డ్రైవర్‌కు కూడా గాయాలైనట్లు సమాచారం.ఘటన గురించి తెలియగానే ముంబై పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. డీసీపీ మోహిత్ గార్గ్ సహా ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షించారు. టైగర్ ష్రాఫ్ సురక్షితంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. పోలీసులు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని, నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దుండగులను పట్టుకోవడానికి దాదాపు 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.ఇదిలా ఉండగా, ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు విదేశాల్లో ఉంటున్న గ్యాంగ్‌స్టర్లు అనిల్ పండిట్, హర్మన్ సంధులు సోషల్ మీడియాలో ప్రకటించారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తరఫున ఈ పోస్ట్ పెట్టినట్లు తెలుస్తోంది. సల్మాన్ ఖాన్‌తో పనిచేసే వారిని లక్ష్యంగా చేసుకుంటామని గతంలోనే హెచ్చరించామని, అందులో భాగంగానే ఈ దాడి జరిగిందని వారు పేర్కొన్నట్లు సమాచారం. అయితే, ఈ సోషల్ మీడియా పోస్టును ముంబై పోలీసులు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు.

## ఫ్రాన్స్‌లో హింసాత్మక నిరసనలు..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18:**
ఫ్రాన్స్‌లో పెరుగుతున్న జీవన వ్యయానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. ఈ ఆందోళనల్లో భాగంగా 143 ఏళ్ల నాటి చారిత్రక లిమోజెస్ టౌన్ హాల్ భవనానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో భవనం చాలా వరకు ధ్వంసమైంది.
ఈ భవనానికి 1873లో నిర్మాణం ప్రారంభం కాగా, 1883లో అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ భవనం ఫ్రాన్స్‌లో చారిత్రక కట్టడంగా గుర్తింపు పొందింది. ముసుగులు ధరించిన కొందరు ఆందోళనకారులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. మంటల కారణంగా భవనం పైకప్పు పూర్తిగా కూలిపోయిందని, బయటి భాగంలో మూడింట రెండొంతులు నాశనమైందని వెల్లడించారు.
ఇది దేశ వారసత్వ సంపదకు జరిగిన ఘోర విపత్తు అని స్థానిక ప్రిఫెక్ట్ మారిస్ బరేట్ ఆవేదన వ్యక్తం చేశారు. దుండగులు ఉద్దేశపూర్వకంగానే ఈ దాడికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు.దేశంలో పెరుగుతున్న జీవన వ్యయం, పాఠశాలల్లో పరిస్థితులకు వ్యతిరేకంగా లక్షలాది మంది మొదట శాంతియుతంగా ప్రదర్శనలు చేపట్టారు. అయితే, పారిస్‌తో పాటు మార్సెల్, లియోన్, లిల్లే వంటి నగరాల్లోనూ ఈ నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు లూటీలకు, దహనకాండలకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో దేశవ్యాప్తంగా సుమారు 1200 మందిని అదుపులోకి తీసుకున్నామని, 150 మందికి పైగా పోలీసులు గాయపడ్డారని ఫ్రెంచ్ అధికారులు తెలిపారు. ఈ హింసను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తీవ్రంగా ఖండించారు. "మన గణతంత్రంలో హింసకు తావులేదు" అని ఆయన స్పష్టం చేశారు.
ఈ ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫ్రాన్స్‌లో నెలకొన్న అశాంతికి వలస విధానాలే కారణమని ఆయన ఆరోపించారు. "వైవిధ్యం, కరుణ పేరుతో పాశ్చాత్య ఉదారవాదులు మూడో ప్రపంచ దేశాలను ఫ్రాన్స్ వంటి దేశాల్లోకి దిగుమతి చేసుకున్నారు. కానీ, వారిని కలుపుకుపోవడం వంటి ప్రాథమిక ప్రశ్నలను విస్మరించారు" అని వ్యాఖ్యానించారు.
మరిన్ని చారిత్రక కట్టడాలు కాలిపోకముందే ఫ్రాన్స్ ఈ ఆందోళనలను ఆపాలని, అమెరికాలో కాంగ్రెస్ డెమోక్రాట్లు కోరుకుంటున్న భవిష్యత్తు ఇదేనని ఆయన హెచ్చరించారు.

## ముగిసిన నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

నామినేషన్ల పర్వం ముగియడంతో ఎన్నికల సంఘం తదుపరి ప్రక్రియపై దృష్టి సారించింది. షెడ్యూల్ ప్రకారం, రేపు (అక్టోబర్ 19) నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 21 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. ఉపసంహరణల గడువు ముగిసిన తర్వాత బరిలో నిలిచే తుది అభ్యర్థులపై స్పష్టత రానుంది. అక్టోబర్ 28న పోలింగ్ జరగనుండగా, అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

**విజయవాడ మేయర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వంగవీటి రాధా**

జనసేన నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ (వంగవీటి రాధా) విజయవాడ మేయర్ బరిలో నిలిచారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఆయన ఇవాళ తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి తన కార్యాలయం నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా వంగవీటి రాధా మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ, జనసేన, బీజేపీల పూర్తి ఆమోదంతోనే తాను పోటీ చేస్తున్నానని తెలిపారు. కూటమి మద్దతుతో తన విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, నగర ఎమ్మెల్యేల సహకారంతో విజయవాడను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.దివంగత కాపు నాయకుడు వంగవీటి మోహనరంగా కుమారుడైన రాధా, గతంలో కాంగ్రెస్, ప్రజారాజ్యం, వైఎస్సీపీ, టీడీపీ వంటి పార్టీలలో పనిచేసి ఇటీవలే జనసేన పార్టీలో చేరారు. రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విజయవాడ మేయర్ పోరు ఆసక్తికరంగా మారింది.

## ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎన్నికలతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ సందడి మరింత పెరగనుంది.

**23 వరకు నామినేషన్ల దాఖలు**

ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. అక్టోబర్ 24న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై అక్టోబర్ 25న అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నారు. అక్టోబర్ 26న అప్పీళ్ల పరిష్కారం అనంతరం, అక్టోబర్ 27న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియనుంది. అదే రోజు పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా వెల్లడించే అవకాశం ఉంది.

**నవంబర్ 3న పోలింగ్**

ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు నవంబర్ 3న పోలింగ్ నిర్వహించనున్నట్లు షెడ్యూల్‌లో పేర్కొన్నట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. అవసరమైన చోట రీపోలింగ్ నిర్వహించేందుకు నవంబర్ 4వ తేదీని కేటాయించినట్లు సమాచారం. నవంబర్ 5న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.

**గ్రామీణ రాజకీయాల్లో పెరగనున్న వేడి**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీల బలాబలాలను అంచనా వేసేందుకు కీలకంగా మారనున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారే అవకాశం ఉంది. అభ్యర్థుల ఎంపిక, స్థానిక నాయకుల ప్రభావం, సామాజిక సమీకరణాలు, గ్రామీణ సమస్యలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపనున్నాయి.

**అభ్యర్థులకు కీలకమైన రోజులు**

నామినేషన్ల దాఖలుకు తక్కువ వ్యవధి ఉండటంతో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు అవసరమైన పత్రాలు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఇతర ఎన్నికల సంబంధిత ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది.

## సీఈసీ ఎంపిక కు మద్దతిచ్చి తప్పు చేశాం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు.సమావేశం అనంతరం జగన్ మీడియాలో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంతటి అప్రజాస్వామిక వాతావరణాన్ని తానెప్పుడూ చూడలేదని అన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం కేంద్ర బలగాల పర్యవేక్షణలో, సీసీటీవీ కెమెరాల నిఘాలో జరిపేలా చూడాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. వైసీపీ అభ్యర్థులను నామినేషన్ కేంద్రాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, అదే సమయంలో టీడీపీ మద్దతుదారులను లోపలికి అనుమతించి దాడులు చేయిస్తున్నారని గవర్నర్‌కు వివరించినట్లు చెప్పారు. ఈ అరాచకాలకు పోలీసులు కూడా అధికారపక్షానికే మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని, మరో 19 చోట్ల కేవలం 36 శాతం నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో 8 ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చించివేశారని తెలిపారు. పులివెందులలో 36 వార్డులకు గాను కేవలం 19 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద వైసీపీ ఎంపీలు అవినాశ్ రెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి పట్ల వ్యవహరించిన తీరు, అభ్యర్థులపై పోలీసుల కాల్పులు, తప్పుడు కేసులు బనాయించడం వంటి అంశాలను కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.క్రియాశీలకంగా ఉన్న వైసీపీ కార్యకర్తలను భయపెట్టేందుకు బైండోవర్ కేసుల కుట్ర జరుగుతోందని జగన్ ఆరోపించారు. "ఓటమి భయంతోనే చంద్రబాబు ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారు. పోటీ చేయాలనుకునేవారికి అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. దీనిపై న్యాయపరమైన మార్గాలతో సహా అన్ని అవకాశాలను అన్వేషిస్తాం" అని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ధైర్యంగా పోరాడాలని, త్వరలోనే పరిస్థితులు మారతాయని ఆయన పిలుపునిచ్చారు.

**ఈసీల నియామకంపై తప్పుచేశాం: పశ్చాత్తాపం వ్యక్తం చేసిన జగన్**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర కమిషనర్ల నియామకం కోసం కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకొచ్చిన చట్టానికి అప్పట్లో మద్దతివ్వడం తాము చేసిన పెద్ద తప్పిదమని, అందుకు ఇప్పుడు చింతిస్తున్నామని జగన్ విచారం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పార్టీయే ఎన్నికల కమిషనర్లను నియమించే ప్రక్రియను నియంత్రించకూడదని, ఈ విధానంపై ఇప్పుడు పశ్చాత్తాపం చెందుతున్నామని ఆయన అన్నారు. అంతకుముందు ఎస్ఈసీ అనిల్ పునేతాను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.కేంద్రంలో అయినా, రాష్ట్రంలో అయినా ఎన్నికల కమిషనర్లను అధికార పార్టీ నామినేట్ చేయకూడదని జగన్ స్పష్టం చేశారు. "గతంలో కేంద్రంలో అధికార పార్టీయే ఎన్నికల కమిషనర్‌ను నామినేట్ చేసే విధానానికి వైసీపీ మద్దతు ఇచ్చింది. కానీ ఆ రోజు మేము చేసిన తప్పుకు ఇప్పుడు బాధపడుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు. "పరీక్ష రాసే విద్యార్థే తనకు ఇన్విజిలేటర్‌ను నియమించుకున్నట్లుగా ఈ విధానం ఉంది. ఎంత నిజాయతీపరుడైన అధికారి అయినా, నియామకం నిష్పక్షపాతంగా జరగనప్పుడు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని జగన్ అభిప్రాయపడ్డారు.
ప్రస్తుత నియామక పద్ధతిలో లోపాలున్నాయని జగన్ వివరించారు. ఈ విధానంలో ప్రధానమంత్రి, ఆయన నామినేట్ చేసిన మరో మంత్రికి రెండు ఓట్లు, ప్రతిపక్ష నేతకు ఒక ఓటు ఉంటుందని, దీంతో ప్రభుత్వానికి అనుకూలమైన వ్యక్తే కమిషనర్‌గా నియమితులవుతారని తెలిపారు. ఈ వ్యవస్థలో ఉన్న లోపాన్ని తాము తప్పు చేసిన తర్వాతే గ్రహించామని అన్నారు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను కాపాడటానికి పాత పద్ధతినే పునరుద్ధరించాలని, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ), ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతతో కూడిన కమిటీ ద్వారానే ఈసీలను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీలో సీజేఐ ఉండటం వల్ల నియామక ప్రక్రియ నిష్పక్షపాతంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.
రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నియామకంలో కూడా ఇదే తరహా సంస్కరణలు తీసుకురావాలని జగన్ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లేదా టీడీపీ ప్రభుత్వం ఎస్ఈసీని నియమించకూడదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అధికార టీడీపీ కూటమి అడ్డుకుంటోందని ఆరోపిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతాను కలిసి ఫిర్యాదు చేసిన అనంతరం జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ఎస్ఈసీని ముఖ్యమంత్రి చంద్రబాబే నియమించారని, ఆయన ఆదేశాల మేరకే ఎస్ఈసీ పనిచేస్తున్నారని జగన్ ఆరోపించారు

# నాలుగు కిలోల గంజాయి, నాటు తుపాకీ స్వాధీనం

= వేట సామగ్రి, బైక్, సెల్‌ఫోన్లు కూడా పట్టివేత.
= ఆరుగురిని అదుపులోకి తీసుకున్న అటవీ అధికారులు.





**చర్చ:- దమ్మపేట**

అడవి జంతువులను వేటాడేందుకు నాటు తుపాకీ, వేట సామగ్రిని వినియోగించడంతో పాటు గంజాయి విక్రయాలు, వినియోగానికి పాల్పడుతున్న ఆరుగురు వ్యక్తులను అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్న ఘటన దమ్మపేట మండలంలో చోటుచేసుకుంది. నిందితుల నుంచి సుమారు నాలుగు కిలోల గంజాయి, నాటు తుపాకీ, మందుగుండు సామగ్రి, వేట సామగ్రి, మోటార్‌సైకిల్, ఐదు సెల్‌ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

అటవీ జంతువుల వేటకు ఉపయోగించే మారణాయుధాలు, గంజాయి నిల్వలు ఉన్నాయన్న సమాచారంతో దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అటవీ సిబ్బంది కొడిశాలగూడెం గ్రామానికి చెందిన పెనుబల్లి కృష్ణ ఇంటిలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెండు బ్యాగుల్లో బ్రౌన్ కలర్ కవర్లలో చుట్టి ఉంచిన మూడు గంజాయి ప్యాకెట్లు, వేటకు ఉపయోగించే సామగ్రి, ఒక నాటు తుపాకీ లభించాయి. ఇంటి బయట నిలిపి ఉంచిన మోటార్‌సైకిల్ ట్యాంక్ కవర్‌లో మరో గంజాయి ప్యాకెట్‌ను గుర్తించారు. మొత్తం సుమారు నాలుగు కిలోల గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాల అనంతరం దమ్మపేట మండల ఎంపీడీవోకు అటవీ అధికారులు లిఖితపూర్వకంగా సమాచారం అందించి, ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను పంచులుగా నియమించారు. వారి సమక్షంలో నేర అంగీకార, స్వాధీన పంచనామా నిర్వహించారు.

**గంజాయి విక్రయిస్తున్నట్లు అంగీకారం**

అటవీ అధికారుల అదుపులో ఉన్న ఆరుగురిని విచారించగా, కూలీ పనుల ద్వారా వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో చింతూరు, డొంకరాయి, సీలేరు ప్రాంతాల నుంచి తక్కువ ధరకు గంజాయిని తీసుకొచ్చి స్థానికంగా అధిక ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. కొంతమేర గంజాయిని తాము కూడా సేవిస్తున్నట్లు విచారణలో వెల్లడించినట్లు తెలిపారు.

**అదుపులోకి తీసుకున్న వారిలో**

పెనుబల్లి నాగు (23), పెనుబల్లి రవి (21), తాటి సాయి కృష్ణ (23), పెనుబల్లి శ్రీను (28), తాటి నవీన్ (25), సప్పిడి సమ్మయ్య (29) ఉన్నారు. వీరంతా దమ్మపేట మండలం పరిసర గ్రామాలకు చెందిన వారిగా అధికారులు గుర్తించారు.

**నాటు తుపాకీ, వేట సామగ్రి స్వాధీనం**

నిందితుడు పెనుబల్లి శ్రీను వద్ద నుంచి నాటు తుపాకీతో పాటు మందుగుండు సామగ్రి, ఇనుప ముక్కలు, నల్ల పౌడర్, కత్తి, టార్చ్‌లైట్, సౌండ్ బాక్స్ తదితర వేట సామగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సేవించిన మత్తులో అడవుల్లోకి వెళ్లి జంతువులను వేటాడి వాటి మాంసాన్ని తింటున్నట్లు నిందితులు తెలిపినట్లు అటవీ అధికారులు వెల్లడించారు. ఇదే క్రమంలో చిల్లగుంపు గ్రామానికి చెందిన సున్నం మునేంద్రకు చెందినట్లు గుర్తించిన మోటార్‌సైకిల్ (ఎ+ 28 దీ 6782) ను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వద్ద నుంచి ఐదు సెల్‌ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

**స్వాధీనం చేసుకున్న సొత్తు**

గంజాయి -- సుమారు 4 కిలోలు (4 ప్యాకెట్లు)
నాటు తుపాకీ -- 1వేట సామగ్రి కిట్ -- 1మోటార్‌సైకిల్ -- 1 ( 28 దీ 6782)సెల్‌ఫోన్లు -- 5 స్వాధీనం చేసుకున్న సొత్తుతో పాటు నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు అటవీ అధికారులు తెలిపారు. ఘటనపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

# దుర్గామాతకు గటిక అజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు



**నెక్కొండ అక్టోబరు 18,** నెక్కొండ పట్టణంలోని హైస్కూల్ ఎదురుగా భద్రకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యుడు, మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులను అభినందించారు.కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు తోట సాంబయ్య, దాసరి శ్రీనివాస్,గోపగాని శ్రీనివాస్, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు చొప్పరి శ్రీకాంత్,కందిక వెంకన్న, చొప్పరి రాజు, జితేందర్‌రెడ్డి, మోడం రాజు, కాసాని సురేష్, అభి యాదవ్, భద్రకాళి యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శారదా పీఠం అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ సారయ్య

**పునర్నిర్మాణ పనుల పురోగతిని వివరించిన ప్రధానార్చకులు సంగమేశ్వర జోషి**



**వరంగల్, అక్టోబర్ 18):**

శ్రీ శృంగేరి వరంగల్ శారదా పీఠం పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల పురోగతిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య పరిశీలించారు. పీఠం ప్రాంగణంలో చేపడుతున్న పునర్నిర్మాణ పనులను సందర్శించి వాటి ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శారదా పీఠం ప్రధానార్చకులు సంగమేశ్వర జోషి ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల పురోగతిని ప్రజాప్రతినిధులకు వివరించారు. చేపడుతున్న పనుల వివరాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రధానార్చకులతో చర్చించారు.

# నారాయణపురంలో ఘనంగా దసరా, బతుకమ్మ వేడుకలు

= మహిళలతో కలిసి ఆటపాటల్లో పాల్గొన్న కాసాని పద్మ, కౌన్సిలర్ ఉదయ జ్యోతి.
= భవానీ పాదపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు.







**చర్చ :- అశ్వారావుపేట.**

అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు అశ్వారావుపేట బీఆర్‌ఎస్ నాయకురాలు కాసాని పద్మ, కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆటపాటల్లో పాల్గొని సందడి చేశారు. మహిళలతో ఆత్మీయంగా మమేకమై వారికి దసరా, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళల కోలాటాలు, జానపద గీతాలు, సంప్రదాయ ఆటపాటలతో నారాయణపురం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలోని వీధులు రంగురంగుల బతుకమ్మలతో కళకళలాడగా, మహిళల సందడితో పండుగ శోభ సంతరించుకుంది.అదేవిధంగా గ్రామంలో నిర్వహించిన భవానీ పాదపూజ కార్యక్రమంలో కాసాని పద్మ, కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సాగిన పూజా కార్యక్రమంలో అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఒకవైపు బతుకమ్మ సంబరాలు, మరోవైపు భవానీ పాదపూజ కార్యక్రమాలతో నారాయణపురంలో ఆధ్యాత్మిక, పండుగ వాతావరణం నెలకొంది. మహిళలతో కలిసి సంప్రదాయ వేడుకల్లో పాల్గొంటూ ప్రజలతో మమేకమైన కాసాని పద్మ, డాక్టర్ ఉదయ జ్యోతి ఉత్సవాలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు కార్యక్రమాల్లో కాసాని చంద్రమోహన్, సత్యవరపు సంపూర్ణ, గుడవర్తి వెంకటేశ్వరరావు, డాక్టర్ భూక్య ప్రసాద్, ఆరేపల్లి గోవిందం తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు జీడబ్ల్యూఎంసీ ప్రజావాణి రద్దు

**పరిపాలనాపరమైన కారణాలతో కార్యక్రమం వాయిదా**
**ప్రజలు సహకరించాలి: కమిషనర్ టి. వెంకన్న**

**వరంగల్, అక్టోబర్ 18 :**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ప్రధాన కార్యాలయంలో సోమవారం (అక్టోబర్ 19న) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలనాపరమైన కారణాలతో రద్దు చేసినట్లు జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఫిర్యాదులు అందజేసేందుకు కార్యాలయానికి రావద్దని సూచించారు. తదుపరి సోమవారం (అక్టోబర్ 26న) ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించ నున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

# సింగరేణి ,రుద్రంపూర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు కార్మిక వాడల్లో.





**నేటి చర్చ :** సింగరేణి వడల్లో సద్దుల బతుకమ్మ సంబరాలను కార్మికుల కుటుంబాలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నాయి, సృష్టిలో దొరికే ప్రతి పువ్వుని బతుకమ్మగా చేసి పసుపుతో గౌరమ్మను చేసి ఆడబిడ్డలు బతుకమ్మ పాటలకు చిన్న పెద్దలు కలిసి బతుకమ్మ ఆడుతూ సంబరాలు జరుపుకుంటున్నారు. ప్రపంచంలో ఏ దేవుడినైనా పూలతో పూజిస్తారు కానీ పూలనే బతుకమ్మ చేసి పూజించి ఆడే గొప్ప సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలో ఉండడం ప్రపంచంలోనే ప్రత్యేకము ప్రతి ఆడబిడ్డ బతుకమ్మను పేర్చి ఒక కూడలిలో ఊరంతా ఏకమై అందరూ సంబరంగా బతుకమ్మ ఆడుతూ సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నారు.

# తెలంగాణ బతుకు పోరాటానికి ప్రతీక బతుకమ్మ

**-మాజీ కార్పొరేటర్ శామంతుల ఉష శ్రీనివాస్**



**వరంగల్)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి, బతుకు పోరాటానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని మాజీ కార్పొరేటర్ శామంతుల ఉష శ్రీనివాస్ అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మహిళల జీవన విధానాన్ని, ఐక్యతను, ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే విశిష్టమైన పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు.తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, మహిళలు ఆటపాటలతో అంగరంగ వైభవంగా వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. సద్దుల బతుకమ్మతో ఉత్సవాలను ఘనంగా ముగించడం తెలంగాణ ప్రత్యేక సంప్రదాయమని అన్నారు. బతుకమ్మలోని రంగురంగుల పూలు ఒకేచోట ఒదిగినట్లుగా మహిళలంతా ప్రేమానురాగాలతో, ఐకమత్యంతో మెలగాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సాంస్కృతిక వైభవానికి నిలువుటద్దమని పేర్కొంటూ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# హైదరాబాద్‌లో తాగునీరు వృథా - పబ్‌కు గట్టిషాక్ ఇచ్చిన జలమండలి



**హైదరాబాద్ :** ఎల్‌నినో కారణంగా నీటి ఎద్దడి, తీవ్రమైన తాగునీటి కొరతను అధిగమించడం కోసం హైదరాబాద్ జలమండలి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటోంది. ఎల్?నినో ప్రభావంతో హైదరాబాద్? జలాశయాల్లో నీటి నిల్వలు క్రమంగా తగ్గుతున్నాయి. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని భాగ్యనగరంలో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.మంచినీటి వృథా చేస్తే కనెక్షన్లు కట్‌తాగునీటికి ఉపయోగించాల్సిన మంచినీటిని చాలా మంది ఇళ్ల ముందు రోడ్లు కడగడానికి, కార్లు, బైక్?లు వాష్ చేయడానికి వాడుతున్నారు. కమర్షియల్ పబ్‌లు, హోటళ్లలో ఇష్టానుసారంగా వృథా చేస్తున్నారు. జూబ్లీహిల్స్? రోడ్? నం.45లోని ఫోర్ ఫాదర్స్ పబ్‌కు జలమండలి రూ.20 వేల జరిమానా విధించింది. నీటి దుర్వినియోగానికి పాల్పడిన ఆ పబ్‌కు తాగునీటి కనెక్షన్?ను తొలగించారు. కమర్షియల్ వాటర్ ట్యాంకర్ల సరఫరా కూడా నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.ఈ నంబర్లకు ఫిర్యాదు చేయాహోటళ్లు, రెస్టారెంట్లు, పబ్‌లలో నీటిని వృథా చేస్తే కనెక్షన్లు కట్ చేస్తామని జలమండలి అధికారులు హెచ్చరించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి నీటి చుక్క పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటి వృథాపై ఫొటోలు, వీడియోల ద్వారా 99499 30003 వాట్సాప్ నంబర్, 155313 కు ఫిర్యాదు చేయాలని కోరారు.పండుగ వేళ అప్రమత్తతహైదరాబాద్ జలమండలి ఎండీ కె.అశోక్ రెడ్డి ఉన్నతాధికారులతో జూమ్ ద్వారా కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో తాగునీటి సరఫరా, సీవరేజ్ నిర్వహణ రాబోయే వేసవి కార్యాచరణపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. నీటి సరఫరా, సీవరేజ్ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నవంబర్ 1 నుంచి గ్రీన్ వాటర్ ట్యాంకర్ సేవలకు ఏర్పాట్లు చేయాలన్నారు.స్మాణ రంగం, ల్యాండ్ స్కేపింగ్‌కు శుద్ధి చేసిన మురుగునీరు వాడాలని సూచించారు. ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటి నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగాలన్నారు. మంజీరా, సింగూరు నీటి లభ్యతపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రత్యామ్నాయ నీటి సరఫరా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

# ఆట బొమ్మలతో పిల్లల ఆరోగ్యానికి ముప్పు! - తల్లిదండ్రులూ కాస్త గమనించండి



: కాలంతో సంబంధం లేకుండా కొంతమంది పిల్లలు తరచుగా అనారోగ్యానికి గురవుతారు. వారంతా ముక్కు కారడం, దురద, కళ్లు ఎర్రగా కావటం, జ్వరం వంటి లక్షణాలతో బాధపడుతుంటారు. దీంతో తల్లిదండ్రులు కంగారుపడి వైద్యుల వద్దకు వెళ్తారు. వారిచ్చే సిరప్‌లు వాడిన తర్వాత కొన్ని రోజులు బాగానే ఉంటారు. తర్వాత మళ్లీ మొదటికొస్తుంది. సరిగ్గా శుభ్రం చేయని బొమ్మలతో ఆడుకోవటం వల్లే పిల్లలు ఇలా తరచూ అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.టెడ్డీ బేర్ వంటి బొమ్మలఒకప్పుడు కేవలం చెక్క, ప్లాస్టిక్ బొమ్మలు మాత్రమే కనిపించేవి. ఇప్పుడు వివిధ రకాల మెటీరియల్స్‌తో చేసిన అనేక బొమ్మలు అందుబాటులో ఉన్నాయి. అయితే తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం కోసం ప్లాస్టిక్‌కు బదులుగా ఫ్లష్ ఫ్యాబ్రిక్‌తో చేసిన బొమ్మలను కొనుగోలు చేస్తున్నారు. పిల్లల కోసమని పెద్ద టెడ్డీ బేర్‌లు కొనేస్తున్నారు. వాటిని ఎలా శుభ్రం చేయాలి, అసలు ఏ మెటీరియల్‌తో తయారు చేస్తున్నారో కూడా తెలుసుకొనే ప్రయత్నం చేయడం లేదు. దీంతో కొన్ని రోజులకే వీటిపై దుమ్ము, ధూళి పేరుకొని పోతుంది. పిల్లలు వాటితో ఆడుకోవడం లేదా కొన్నిసార్లు వాటిని పక్కన పెట్టుకొని నిద్రపోవడం చేస్తుంటారు. ఇలాంటి సమయాల్లో అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉంది. అందుకే వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలి.ప్రతి బొమ్మకు భిన్నమైన విధానంమెత్తటి బొమ్మలు : వీటిని ఉతకడం చాలా కష్టం. అందుకే వాటిని వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయాలి. మరకలు ఉంటే ఆ మరకలు ఉన్నచోటనే ఉతకాలి. ఉతికిన తర్వాత పూర్తిగా ఆరిపోయేలా చూసుకోవాలి. లేకుంటే తేమ వల్ల సూక్ష్మజీవులు, కీటకాలు వృద్ధి చెందుతాయి. దీంతోపాటు వాటితో పేరుకుపోయే దుమ్ము, కాటన్ బొమ్మల నుంచి వచ్చే మైక్రోఫైబర్‌లు పిల్లలకు ప్రమాదకరం.సిలికాన్ వస్తువులు : ఈ తరహా బొమ్మలకు కొనుగోలు చేసిన ప్యాకెట్‌పైనే కొన్ని సూచనలను ఉంటాయి. కొన్నింటిని సబ్బుతో ఉతకొచ్చు. మరి కొన్నింటిని నీటిలో మరిగించి శుభ్రం చేయాలి.

ఫోమ్?, కార్డ్‌బోర్డ్ బొమ్మలు : వీటిని నీటితో వాష్? చెయ్యొద్దు. పొడి గుడ్డతో తుడవాలి. ఒకవేళ అవి తడిస్తే పూర్తిగా ఆరబెట్టండి.ప్లాస్టిక్ : గోరువెచ్చని సబ్బు నీటిలో కొద్దిసేపు నానబెట్టి శుభ్రం చేయండి. డిష్‌వాషింగ్ జెల్ ఉపయోగించడం ఉత్తమం. సబ్బు వాడితే అది బొమ్మలపై పేరుకుపోయే ప్రమాదం ఉంది. అందువల్ల అది పూర్తిగా ఆరిన తర్వాత మాత్రమే పిల్లలకు ఇవ్వాలి.

చెక్క బొమ్మలు : ఇవి చాలా రోజులపాటు మన్నికగా ఉంటాయి. వాటిని నీటిలో నానబెట్టవద్దు. అలా చేయడం వల్ల చెక్క ఉబ్బి, పైపూత ఊడిపోతుంది. తడి గుడ్డతో తుడిచి, ఆ తర్వాత పొడి గుడ్డతో శుభ్రపరచాలి. వీటిని ప్రతిరోజూ శుభ్రం చేయాలి.

ప్రమాదకరం వీరిపేదేళ్ల లోపు ప్లిలు చాలా సున్నితంగా ఉంటారు. వారి రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అందుకే వారు ఏ చిన్న ఆరోగ్య సమస్యను కూడా తట్టుకోలేరు. పిల్లలు తరచుగా ఆడుకునే బొమ్మల వల్ల అలర్జీలతో బాధపడతారు. పిల్లలు ఎక్కువ సమయం ఎక్కడ గడుపుతున్నారో వారు ఎక్కువగా ఏం పట్టుకుంటున్నారో గమనించడం ద్వారా అల

ప్రమాదకరం వీరిపేదేళ్ల లోపు ప్లిలు చాలా సున్నితంగా ఉంటారు. వారి రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అందుకే వారు ఏ చిన్న ఆరోగ్య సమస్యను కూడా తట్టుకోలేరు. పిల్లలు తరచుగా ఆడుకునే బొమ్మల వల్ల అలర్జీలతో బాధపడతారు. పిల్లలు ఎక్కువ సమయం ఎక్కడ గడుపుతున్నారో సూచిస్తున్నారు.ప్రతివారం క్లీన్? చేయటం ముఖ్యంతల్లిదండ్రుర్జీలను నివారించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.ప్రతివారం క్లీన్? చేయటం ముఖ్యంతల్లిదండ్రులు తరచుగా తమ పిల్లల కోసం మెత్తటి బొమ్మలను కొంటారు. ఈ బొమ్మలలోని ఫర్? దుమ్మును పట్టుకుంటుందని కిమ్స్? సీనియర్? పల్మనాలజిస్ట్? రమణ ప్రసాద్? పేర్కొన్నారు. వారు దానిని నోటిలో పెట్టుకుంటే, తుమ్ములు సహా ఇతర ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 'ఇది పిల్లలకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది. నిర్లక్ష్యం చేస్తే ఇది బ్రాంకైటిస్‌కు దారితీస్తుంది. ఏ బొమ్మనైనా వారానికి కనీసం ఒక్కసారైనా శుభ్రం చేయాలి. సిలికాన్ బొమ్మలను ఎంచుకోవడం మంచిది' అని సూచించారు.

# హ్యాట్సాఫ్ కలెక్టర్ అమ్మా.. చిన్నారుల భద్రతకు సలాం!

- సద్దుల బతుకమ్మ వేడుకల్లో చిన్నారులకు ప్రత్యేక రిస్ట్ బ్యాండ్లు
- పిల్లలు తప్పిపోకుండా తల్లిదండ్రుల ఫోన్ నంబర్లతో వినూత్న ఏర్పాటు
- ఉర్సుగుట్ట వద్ద రిస్ట్ బ్యాండ్లు అందజేసిన తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్
- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద చొరవపై మహిళల హర్షం



**వరంగల్, అక్టోబర్ 18**

పండుగ అంటే ఆనందం.. ఆ ఆనందంలో చిన్నారుల భద్రత కూడా అంతే ముఖ్యం. సద్దుల బతుకమ్మ వేడుకల్లో పిల్లలు తప్పిపోకుండా వరంగల్ జిల్లా యంత్రాంగం చేపట్టిన వినూత్న చర్య మహిళల ప్రశంసలు అందుకుంటోంది. చిన్నారుల చేతులకు తల్లిదండ్రుల మొబైల్ నంబర్లతో కూడిన ప్రత్యేక రిస్ట్ బ్యాండ్లు వేయించే ఏర్పాటుపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల భద్రతకు ప్రాధాన్యతనిచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను అభినందిస్తూ లి'హ్యాట్సాఫ్ కలెక్టర్ అమ్మా.. మీకు సెల్యూట్'లి అంటూ ప్రశంసిస్తున్నారు.

**పండుగ రద్దీలో పిల్లల భద్రతకు ప్రత్యేక చర్యలు**

సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా వరంగల్ నగరంలోని ప్రధాన ఉత్సవ కేంద్రాల్లో మహిళలు, చిన్నారుల భద్రతకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారుల సమన్వయంతో చిన్నారులకు తల్లిదండ్రుల మొబైల్ నంబర్లతో కూడిన రిస్ట్ బ్యాండ్లను అందజేస్తున్నారు. భారీ జనసందోహంలో చిన్నారులు తప్పిపోయినా వారిని త్వరగా గుర్తించి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చేందుకు ఈ చర్య ఉపయోగపడనుంది.

**ఉర్సుగుట్ట వద్ద రిస్ట్ బ్యాండ్ల పంపిణీ**

ఖిలా వరంగల్ మండలం ఉర్సుగుట్ట వద్ద నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్ చిన్నారులకు ప్రత్యేక రిస్ట్ బ్యాండ్లను అందజేశారు. పిల్లల చేతులకు బ్యాండ్లు వేయించి వాటిపై తల్లిదండ్రుల ఫోన్ నంబర్లు ఉండేలా చర్యలు తీసుకున్నారు. పండుగ రద్దీలో చిన్నారులు తప్పిపోయిన సందర్భంలో రిస్ట్ బ్యాండ్‌పై ఉన్న నంబర్ ద్వారా తల్లిదండ్రులను సంప్రదించే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు.

**చిన్న ఆలోచన.. పెద్ద భరోసా!**

చిన్నారుల భద్రత కోసం చేపట్టిన ఈ ఏర్పాటు తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తోంది. పండుగ వేడుకల్లో ఆటపాటల మధ్య పిల్లలు దారితప్పే అవకాశాలు ఉండటంతో ముందస్తు జాగ్రత్తగా రిస్ట్ బ్యాండ్లను అందజేయడం అభినందనీయమని మహిళలు పేర్కొంటున్నారు. చిన్నారుల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్య ఇతర ఉత్సవాల్లోనూ అమలు చేయదగినదని అభిప్రాయపడుతున్నారు.

**కలెక్టర్ మేడమ్‌కు మహిళల సెల్యూట్!**

సద్దుల బతుకమ్మ సంబరాల్లో చిన్నారుల భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు మహిళలు అభినందనలు తెలియజేస్తున్నారు. పండుగ నిర్వహణతోపాటు పిల్లల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న రెవెన్యూ, మున్సిపల్, పర్యాటక శాఖల అధికారుల సేవలను సైతం ప్రశంసిస్తున్నారు.బతుకమ్మ సంబరాలు ఆనందంగా సాగాలి.. ప్రతి చిన్నారి క్షేమంగా ఇంటికి చేరాలి అనే లక్ష్యంతో చేపట్టిన రిస్ట్ బ్యాండ్ల పంపిణీ కార్యక్రమం పండుగ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

- దాస్యం వినయ్ భాస్కర్, నన్నపునేని నరేందర్‌తో కలిసి ప్రత్యేక పూజలు
- తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి పూలంగి సేవలు నిర్వహించడం అదృష్టం: ఎంపీ వద్దిరాజు





**వరంగల్, అక్టోబర్ 18**

ఓరుగల్లు ఇలవేల్పు శ్రీ భద్రకాళి అమ్మవారిని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, వేద పండితులు మేళతాళాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దుర్గా మాత అలంకరణలో ఉన్న అమ్మవారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేద పండితులు ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

**అమ్మవారికి పూలంగి సేవలు చేయడం పూర్వజన్మ సుకృతం**

ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి చారిత్రక శ్రీ భద్రకాళి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి పూలంగి సేవలు నిర్వహించే భాగ్యం తమ కుటుంబానికి లభించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అమ్మవారికి, అమ్మవారి శేష వాహనాలకు వివిధ రకాల పుష్పాలు, గజమాలలతో ప్రత్యేక అలంకరణలు చేయించినట్లు వెల్లడించారు.రంగురంగుల పుష్పాలతో అమ్మవారిని, వాహనాలను సర్వాంగసుందరంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. భద్రకాళి అమ్మవారి సేవలో తమ కుటుంబం భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ పవిత్రమైన సేవ చేసే అవకాశాన్ని కల్పించిన అమ్మవారికి కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# దుర్గామాతను దర్శించుకున్న ఎంపీ ఈటల రాజేందర్

- చంద్రపురి కాలనీలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజిగిరి ఎంపీ
- ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్ష







**అరుంధతి నగర్, అక్టోబర్ 18**

దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2వ డివిజన్ చంద్రపురి కాలనీలోని అరుంధతి నగర్ (సీఆర్‌పీఎఫ్) సాయిబాబా ఆలయంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు పొందారు.అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతిసౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి, చంద్రపురి కాలనీ 2వ డివిజన్ అధ్యక్షుడు కర్లపూడి జోగారావు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేందర్ యాదవ్, సన్నీ, రఘురాం చారి, మల్లికార్జున గౌడ్, మహేష్ గౌడ్, శివ కేశవ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యాన్ని పళ్లెంలో పెట్టి వడ్డిస్తున్న హైవే రెస్టారెంట్లు!



**నిజామాబాద్, :** కొన్ని హోటళ్లు బయటినుంచి చూడగానే పరిశుభ్రమైన వాతావరణంతో ఉంటాయి. వాటిని చూడగానే వావ్? అనిపించి తినేందుకు క్యూ కడుతుంటారు. కానీ ఆ హోటళ్ల అసలు అందం అక్కడి వంట గదిలోకి వెళ్తేగానీ తెలియదు. ఎక్కడికక్కడ అపరిశుభ్రత దర్శనమిస్తుంది. బొద్దింకలు, ఈగలు, దోమలకు ఆ చోటు స్థావరంగా మారిపోతుంది. అయినా సరే ఇవేం పట్టింపు లేకుండా నిర్లక్ష్యంగా అక్కడే వండుతారు. కడుపునిండా తిందాం అని వెళ్లే వారికి అనారోగ్యాన్ని పళ్లెంలో వేసి వడ్డిస్తారు. రసాయనాలు, కుళ్లిపోయిన పదార్థాలతో వండి ఆహార ప్రియుల ఆరోగ్యంతో ఆటడుతున్నారు. ఈ మధ్యకాలంలో ఆహార తనిఖీలు ఎక్కువ కావటంతో ఈ తరహా హోటళ్ల బాగోతం అంతా బయటపడుతోంది.నిర్మల్ నుంచి హైదరాబాద్ వరకు ఉన్న జాతీయ రహదారి 44పై 350కి పైగా దాబాలు నడుపుతున్నారు. హైదరాబాద్-నల్గొండ-సూర్యాపేట మీదుగా విజయవాడకు వెళ్లే జాతీయ రహదారి 65పై కూడా పెద్ద సంఖ్యలో హోటళ్లు ఉన్నాయి. ఈ ప్రదేశాలలో చాలా వాటిలో పరిశుభ్రత కొరవడింది. ఖమ్మంలోని ఒక దాబాను అధికారులు తనిఖీ చేపట్టి రూ. 1 లక్ష జరిమానా విధించారు. కామారెడ్డిలోని ఒక హోటల్‌లో కుళ్లిన మేక, కోడి మాంసాన్ని అధికారులు కనుగొన్నారు. మెదక్ జిల్లా రామాయంపేటలోని ఒక దాబాలో ఈ నెల 7వ తేదీన కుళ్లిన మాంసంతో చేసిన వంటకాలు లభించడంతో చర్యలు తీసుకున్నారు.ఆహారప్రియులకు కంటికి ఇంపుగా అనిపించేందుకు హానికరమైన రసాయనాలను వాడుతున్నారు. బిర్యానికి మంచి కలర్? రావటానికి విషపూరితమైన సింథటిక్? రంగులను వాడుతున్నారు. ఇవి క్యాన్సర్?కు దారితీస్తాయి. చైనీస్ ఆహారం, సూప్‌లు, బిర్యానీలకు రుచిని పెంచటానికి కలిపే అజినోమోటో వల్ల నాడీ బలహీనత, తలనొప్పులు వస్తున్నాయి. నాసిరకం నూనెలను వాడటమే కాకుండా వాటిని మార్చకుండా పదేపదే మరిగిస్తున్నారు. మాంసాన్ని రోజుల తరబడి నిల్వ చేయడానికి హానికరమైన నిల్వ పదార్థాలను వాడుతున్నారు. కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్, పనీర్, ఉప్పును వంటల్లోకి అధికంగా వాడుతున్నారు.జిల్లాలకు విస్తరించని నిఘా వ్యవస్థనిజామాబాద్, హనుమకొండ, మహబూబ్‌నగర్‌లలో ఆహార పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని 8 నెలల క్రితం ప్రభుత్వం ప్రకటించింది. ఆహార తనిఖీ అధికారులను, సిబ్బందిని నియమించి హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలను ముమ్మరం చేస్తామని పేర్కొంది.

## మెరికల్లాంటి కొత్త నాయకత్వం తయారు చేస్తా: విజయసాయి రెడ్డి




**విశాఖపట్నం,:** నూతన పార్టీ ఏర్పాటుపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కీలక ప్రకటన చేశారు. విజయదశమి నాడు కొత్త పార్టీ వివరాలను వెల్లడిస్తానని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్టు పెట్టారు. తన పార్టీ పేరు, జెండా, అజెండా ఈ పవిత్ర దసరా పర్వదినాల్లో సిద్ధం అవుతున్నాయని స్పష్టం చేశారు. విజయదశమికి కొత్త పార్టీ ప్రకటిస్తానని పేర్కొన్నారు.తాను పార్టీ పెడుతున్నానని తెలిసి కొంతమంది తనపై విమర్శలు చేస్తున్నారని విజయసాయి రెడ్డి అన్నారు. వారు తనపై చేస్తున్న చౌకబారు ప్రచారాలకు ఎలాంటి విలువ ఉండదని చెప్పుకొచ్చారు. ఏపీలో రెండు కుటుంబ పార్టీలమీద తిరుగుబాటుగా, ప్రతి ఒక్క నియోజకవర్గంలోనూ మెరికల్లాంటి నాయకత్వం తయారు చేస్తానని తెలిపారు. మరోసారి చెబుతున్నా... బాల్‌ఠాక్రే పాత్ర అని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

# స్థానిక పోరులో వాళ్లే కింగ్ మేకర్లు
# అభ్యర్థుల భవితవ్యం తేల్చనున్న మహిళా ఓటర్లు

రాష్ట్రంలోని నగర, పురపాలక ఎన్నికల్లో మహిళా ఓటర్లే కీలకంగా మారనున్నారు. ఈ నెల 28న జరగనున్న 100 పట్టణ స్థానిక సంస్థల (మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, నగరపాలక సంస్థలు) ఎన్నికల్లో పురుషుల కంటే అతివల ఓటర్లు అత్యధికంగా ఉన్నారు. మొత్తం ఓటర్లలో పురుషుల కంటే మహిళలు 2.77 శాతం ఎక్కువగా ఉన్నారు.మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 1,03,44,061 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో పురుషులు 50,27,784 మంది ఉండగా, అతివలు 53,14,734 మంది ఉన్నారు. ఇతరులు 1,543 మంది ఉన్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లే కీలకంగా మారనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సమకూర్చిన జాబితాల ఆధారంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఎన్నికల



కమిషన్ ఇటీవల ఓటర్ల తుది జాబితాలను వార్డులు, డివిజన్ల వారీగా ప్రచురించింది. మొత్తం 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు గానూ ఏడు మున్సిపాలిటీల్లో ఓటర్ల సంఖ్య లక్ష దాటింది. నంద్యాల, ఆదోని, తెనాలి, గుంతకల్లు, మండపేట, ధర్మవరం, ప్రొద్దుటూరు పట్టణాల్లో లక్షకు పైగా ఓటర్లు ఉన్నారు. వీటిలో 1,99,238 మంది ఓటర్లతో నంద్యాల మున్సిపాలిటీ తొలి స్థానంలో ఉండగా, ఆదోని, తెనాలి తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక్కడ కూడా పురుషుల కంటే మహిళలదే పూర్తి ఆధిక్యం.ఏడు మున్సిపాలిటీల్లో లక్షకుపైగా ఓటర్లు: ఎన్నికలు నిర్వహిస్తున్న 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఏడు మున్సిపాలిటీల్లో లక్షకుపైగా ఓటర్లు ఉన్నారు. 1,99,238 మంది ఓటర్లతో నంద్యాల మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఆదోని (1.76 లక్షలు), తెనాలి (1.57 లక్షలు) ఉన్నాయి. వీటిలోనూ అతివలదే ఆధిక్యం. నంద్యాలలో మొత్తం 1,99,238 ఓట్లలో పురుషులు 96,672, మహిళలు 1,02,488, ఇతరులు 78 మంది ఉన్నారు. ఆదోనిలో 1,76,676 ఓట్లలో పురుషులు 86,694, మహిళలు 89,946, ఇతరులు 36 మంది ఉన్నారు. తెనాలిలో మొత్తం 1,57,089 ఓట్లలో పురుషులు 75,522, మహిళలు 81,536, ఇతరులు 31 మంది ఉన్నారు. గుంతకల్లు, మండపేట, ధర్మవరం, ప్రొద్దుటూరులోనూ లక్షకుపైగా ఓటర్లు ఉన్నారు.కార్పొరేషన్లలోనూ నారీమణులదే జోరు : రాష్ట్రంలోని 13 నగరపాలక సంస్థల్లో (కార్పొరేషన్లలో) ఎన్నికలు జరుగుతుండగా, తొలి ఆరు స్థానాల్లో ఉన్న బడా కార్పొరేషన్లలో మహిళలే అధికంగా ఉన్నారు. మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో అత్యధికంగా 18,37,901 మంది ఓటర్లు ఉండగా, రెండో స్థానంలో విజయవాడ, ఆ తర్వాతి స్థానాల్లో గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి ఉన్నాయి. ఈ ఆరు నగరాల్లో ఎక్కడ చూసినా పురుషుల ఓట్ల కంటే మహిళల ఓట్లే వేల సంఖ్యలో అధికంగా ఉండటం విశేషం.

## ఏపీలో మున్సిపల్ ఎన్నికలు.. ముగిసిన నామినేషన్ల గడువు

**అమరావతి:** చివరి రోజు భారీగా తరలివచ్చిన అభ్యర్థులు దర్శిలో సమయానికి చేరుకోలేక 25 మంది వైసీపీ అభ్యర్థుల వెనుదిరిగిన వైనం అక్టోబర్ 19న నామినేషన్ల పరిశీలన, 28న పోలింగ్ అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ ముగిసింది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు విధించిన గడువు ఆదివారం (అక్టోబర్ 18) మధ్యాహ్నం 3 గంటలతో ముగిసింది. చివరి రోజు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు అభ్యర్థులు, వారి మద్దతుదారులతో కిటకిటలాడాయి.ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయానికి కార్యాలయ ప్రాంగణాల్లో ఉన్న వారందరికీ అధికారులు టోకెన్లు జారీ చేసి, వారి నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ,



వైసీపీ, జనసేన, బీజేపీతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో పురపోరు రసవత్తరంగా మారనుంది.దర్శిలో వైసీపీకి ఎదురుదెబ్బ ప్రకాశం జిల్లా దర్శిలో వైసీపీకి ఊహించని పరిణామం ఎదురైంది. గడువు ముగియడంతో దాదాపు 25 మంది వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయ లేకపోయారు. సమయానికి కార్యాలయానికి చేరుకోలేకపోవడంతో వారు నిరాశగా వెనుదిరగాల్సి వచ్చింది. ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశమైంది .తదుపరి షె డ్యూల్ ఇదేనామినేషన్ల పర్వం ముగియడంతో ఎన్నికల సంఘం తదుపరి ప్రక్రియపై దృష్టి సారించింది. షెడ్యూల్ ప్రకారం, (అక్టోబర్ 19) నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 21 వరకు నామినేషన్ల ఉపస ంహరణకు గడువు విధించారు. ఉపస ంహరణల గడువు ముగిసిన తర్వాత బరిలో నిలిచే తుది అభ్యర్థులపై స్పష్టత రానుంది. అక్టోబర్ 28న పోలింగ్ జరగనుండగా, అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

## కర్మ ఎవరినీ వదిలిపెట్టదని జగన్ తెలుసుకోవాలి

**అమరావతి, అక్టోబర్ 18:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో వైసీపీ ఉద్దేశపూర్వకంగానే గొడవలు సృష్టిస్తోందని టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. ఈ మేరకు వైసీపీని తీవ్రంగా విమర్శించారు.'అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న వైసీపీని.. గత ఎన్నికల్లో ప్రజలు ఎందుకు ఓడించారు? మీరు అభివృద్ధి చేశామంటున్నారు.. ప్రజలు మీరు అరాచకాలు చేశారని భావించే.. పక్కన కూర్చోబెట్టారు. రాయచోటికి పంజాబ్ గ్యాంగ్‌ను, పుంగనూరుకు బెంగుళూరు



గ్యాంగ్‌లను తీసుకువచ్చింది మీరు కాదా..? పులివెందులలో మీ ఎంపీ అవినాష్ రెడ్డి 200 మందిని వేసుకొని పోలింగ్ కేంద్రానికి ఎందుకు వెళ్లారో చెప్పాలి. మేము తలచుకుంటే మీరు అసలు నామినేషన్లు వేయగలిగేవారా..? కేవలం ఐదు చోట్ల మీరే అల్లర్లు సృష్టించి రాష్ట్రం మొత్తం అరాచకాలు జరిగాయని ఎలా చెబుతారు? దశాబ్దాలుగా పుంగనూరు, పులివెందుల, రాయచోటిలో జరుగుతున్న అణచివేతల కారణంగానే అక్కడ ప్రజలు తిరగబడ్డారు. గంట ముందే తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రెస్ మీట్ పెట్టి రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను చంద్రబాబు అనుచరుడని తిట్టి.. మళ్లీ ఆయన దగ్గరికే వెళ్లి.. పక్కన కూర్చోని చెప్పడం చూస్తే సిగ్గుగా లేదా? 2021 స్థానిక ఎన్నికల్లో చేసిన దౌర్జన్యాలు, అరాచకాలకు వైసీపీ.. ఇప్పుడు ఫలితాలు అనుభవించబోతోంది. కర్మ ఎవరిని వదిలిపెట్టదని జగన్ తెలుసుకోవాలి' అని ఎమ్మెల్యే నరేంద్ర పేర్కొన్నారు.

## ఏపీలో ముగిసిన స్థానిక సంస్థల నామినేషన్ల ప్రక్రియ

**అమరావతి, అక్టోబర్18:** రాష్ట్రంలో స్థానిక సంస్థలు.. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపా లిటీలు, నగర పంచాయతీల్లో అభ్యర్థులు దాఖ లు చేసే నామినేషన్ల ప్రక్రియ గడువు ముగిసింది. ఆదివారం మధ్యాహ్నం 3.00 గంటలకు రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద ఉన్న అభ్యర్థుల నామినేషన్లను అధికారులు స్వీకరిం చారు. చివరి రోజు కావడం తో.. రాష్ట్రవ్యాప్తంగా భారీగా నామినే షన్లు దాఖలయ్యాయి.వీటిని సోమవారం అధికారులు పరిశీలించనున్నారు. నామినేషన్ ఉపసంహరణకు తుది గడువు అక్టోబర్ 21వ తేదీ. అక్టోబర్ 28వ తేదీన ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. 30వ తేదీన కౌంటింగ్




చేపడతారు. అదే రోజు ఫలితాలను ప్రకటిస్తారు.ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా బుధవారం (అక్టోబర్ 14)న విడుదల చేసిన సంగతి తెలిసిందే. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలకు ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. మరో వైపు ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్19వ తేదీ (సోమవారం) నోటిఫికేషన్ విడుదల కానుంది.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా దసరా ఉత్సవాలు - శ్రీ దుర్గాదేవిగా అమ్మవారు

**విజయవాడ:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఇవాళ మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. దేవి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.అన్నపూర్ణాదేవి అలంకారం విశిష్టత: అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఉపనిషత్తులు చెబుతున్నాయి. అన్నం సర్వజీవనాధారం, అన్నం లేనిదే జీవులకు మనుగడ లేదు. సకల జీవులకు అన్నం ప్రసాదించే దేవత అన్నపూర్ణాదేవి. తన ఎడమ చేతిలోని బంగారు పాత్రలో ఉన్న అమృతాన్నం, వజ్రాలు పొదిగిన గరిటతో తన భర్త అయిన ఈశ్వరునికి భిక్షగా అమ్మవారు అందించే



అంశం అద్భుతం. సర్వపుణ్య ప్రదాయకం. లోకంలో జీవుల ఆకలిని తీర్చడం కన్నా మిన్న ఏదీ లేదు. ఈ అలంకారంలోని దుర్గమ్మను దర్శించుకుంటే ఇతరులకు సైతం అన్నదానం చేసే సౌభాగ్యాన్ని పొందుతారనేది ప్రతీతి. దుర్గమ్మకు ద్వారకా తిరుమల సారె: ద్వారకా తిరుమల దేవస్థానం నుంచి ఆలయ ఈవో త్రినాథరావు, పాలకమండలి సభ్యులు దుర్గమ్మకు సారె సమర్పించారు. ఈ క్రమంలో వారికి దుర్గామల్లేశ్వరస్వామి దేవ స్థానం ప్రతినిధులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.మరోవైపు అన్నపూర్ణదేవి అలంకరణలోని దుర్గమ్మను దర్శకుడు బోయపాటి శ్రీను దర్శించుకున్నారు. జగన్మాత దర్శనం కోసం చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని, భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని బోయపాటి అన్నారు. దసరా అంటే బెజవాడ కనకదుర్గమ్మ తల్లి అని చెప్పుకునేలా భవిష్యత్?లోనూ ఈ వైభవం కొనసాగాలని ఆకాంక్షించారు. ఇంత చక్కగా ఏర్పాట్లు చేసిన ఆలయ యంత్రాంగాన్ని అభినందించారు. ఉత్సవాలకు తరలివస్తున్న భక్తులకు లైన్లలో వాటర్ బాటిళ్లు అందిస్తూ, పారిశుధ్య సేవలందిస్తున్న పీహెచ్ఎఫ్ఏ సేవలనూ ఆయన ప్రశంసించారు.

## ఐదేళ్ల బాలుడి కిడ్నాప్ - ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**తూర్పుగోదావరి జిలా:** ఐదేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన కేసులో ముగ్గురు నిందితులను అనపర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ బి.విద్య ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనపర్తి శివారులో గుడారాలు వేసుకుని జీవనం సాగిస్తున్న రాసూరు బ్రహ్మరాజు-పద్మ దంపతుల చిన్న కుమారుడు కృష్ణ (5) గత నెల 23న అనపర్తి ఐఎల్‌టీడీ సెంటర్ వద్ద అదృశ్యమయ్యాడు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బాలుడి తల్లిదండ్రులు అదే రోజు రాత్రి అనపర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు 5 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు.సాంకేతిక ఆధారాల సహాయంతో పరిశీలిస్తూ దాదాపు 15 రోజుల పాటు శ్రమించి బాలుడు పిఠాపురంలో ఉన్నట్లు గుర్తించారు. ద్వారపూడికి చెందిన ఇందుగమల్లి కుమారి, పిఠాపురం ఇందిరానగర్‌కు చెందిన మోర్తా నాగార్జున, కోరుకొండకు చెందిన పాత నేరస్థుడు, రౌడీషీటర్ ఏడిద విజయ్‌కుమార్ కలిసి ఈ కిడ్నాప్‌నకు పాల్పడినట్లు డీఎస్పీ విద్య చెప్పారు. బాలుడిని హైదరాబాద్ తరలించి విక్రయించడానికి సిద్ధమవుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు పిఠాపురం ఇందిరానగర్‌లోని నాగార్జున ఇంటిపై దాడి చేసి బాలుడిని




సురక్షితంగా రక్షించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసులను డీఎస్పీ విద్య అభినందించారు.'ఇబ్బందుల కారణంగా ద్వారపూడికి చెందిన కుమారి, పిఠాపురం వాసి నాగార్జున, విజయ్‌లతో కలిసి పిల్లలను కిడ్నాప్ చేశారు. హైదరాబాద్, ముంబై వంటి నగరాల్లో బిక్షాటన ముఠాలకు విక్రయించి డబ్బు సంపాదించాలని పథకం పన్నారు. పథకం ప్రకారమే అనపర్తి శివారు గుడారాల వద్ద ఒంటరిగా ఆడుకుంటున్న అయిదేళ్ల బాలుడు కృష్ణను కిడ్నాప్ చేసి పిఠాపురంలోని నాగార్జున ఇంట్లో, కొద్దిరోజులు విజయ్ ఇంట్లో మారుస్తూ దాచారు. బాలుడిని హైదరాబాద్ తరలించి విక్రయించడానికి సిద్ధమవుతున్నారన్న పక్కా సమాచారంతో మా టీం బాలుడిని సురక్షితంగా రక్షించింది

## 'గ్రూప్-1' అప్పీళ్లపై తీర్పు రిజర్వ్




**అమరావతి:** వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలను నిర్ధారిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీళ్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు న్యాయస్థానం ప్రకటించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేశ్, జస్టిస్ హరిహరనాథ శర్మ ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. గ్రూప్-1 జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని నిర్ధారించడంతో పాటు పరీక్షను రద్దు చేసి తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చిలో 13న తీర్పు ఇచ్చారు. దీన్ని సవాల్ చేస్తూ ఏపీపీఎస్సీ, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు, పొందనివారు వేర్వేరుగా ధర్మాసనం ముందు అప్పీళ్లు దాఖలు చేశారు. వాస్తవాలు తేల్చేందుకు హైకోర్టు సీఐడీ డీజీ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసింది. అక్రమాలు, ఫోర్జరీ ఆరోపణలపై దర్యాప్తు పూర్తి చేసి సిట్ తుది నివేదిక దాఖలు చేసింది.

# 'సీఈసీని ఎవరూ కాపాడలేరు- వెంటనే సార్‌ను నిలిపివేయాలి'- కాంగ్రెస్ డిమాండ్



**న్యూఢిల్లీ:** రాజకీయ పార్టీలకు డిజిటల్, ప్రింట్ రూపాల్లో చదవగలిగే (రీడబుల్), శోధించగలిగే (సర్చబుల్) రూపాల్లో ఓటర్ల జాబితాలను అందించాలని ఎన్నికల సంఘం నిర్ణయించడంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ఓట్ల దొంగలకు వ్యతిరేకంగా దేశమంతా రోడ్లపైకి వచ్చి పోరాడినదానికి ఫలితంగానే ఈ విజయం దక్కిందని కాంగ్రెస్ ఆదివారం వ్యాఖ్యానించింది. ఇదే సమయంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవి నుంచి తప్పుకోవాలని, ఇంకా వివాదాస్పద ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలన్న తమ డిమాండ్లను పార్టీ మరోసారి గట్టిగా వినిపించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ- ఎన్నికల సంఘాన్ని ఓటర్ల జాబితాలను సెర్చ్ చేయగలిగే రూపంలో అన్ని రాజకీయ పార్టీలకు అందించాలని నిరంతరం కోరుతున్నారని జైరాం రమేశ్ గుర్తుచేశారు. 2018లో మధ్యప్రదేశ్‌లో లక్షలాది బోగస్ ఓటర్లను కాంగ్రెస్ గుర్తించిన తర్వాత ఎన్నికల సంఘం సెర్చ్ చేయగలిగే ఓటర్ల జాబితాలను అందించడం పూర్తిగా నిలిపివేసిందని ఆయన ఆరోపించారు. అప్పటి నుంచి 8 ఏళ్ల పాటు తాము డిమాండ్లు చేస్తున్నా, వాటిని పట్టించుకోవడం లేదని, దీని వల్లనే ఓట్ చోరీకి అవకాశం ఏర్పడిందని విమర్శి ంచారు. 2026, అక్టోబర్ 15న ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసిందని జైరాం రమేశ్ తెలిపారు. రెండేళ్ల విరామం తర్వాత 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తిరిగి ప్రారంభమైన ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రక్రియ కోసం రాజకీయ పార్టీలకు సెర్చ్ చేయగలిగే రూపంలో ఓటర్ల జాబితాలను అందించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు తెలియజేస్తున్న నేపథ్యంలోనే ఈసీ నుంచి ఈ ప్రకటన వచ్చిందని వ్యాఖ్యానించారు. ప్రతిసారీ ఓట్ల చోరీ ఆరోపణలు బయటపడినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఏదో ఒక కొత్త విధానాలను అనుసరిస్తోందని జైరాం రమేశ్ విమర్శించారు. చదవగలిగే ఓటర్ల జాబితాలను నిలిపివేయడం, నకిలీ ఓటర్లను చేర్చడం, సర్ ప్రక్రియ వంటివి ఈ కోవలోకే వస్తాయని స్పష్టం చేశారు. ఈసారి మాత్రం అలా కుదరదని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సూచనల మేరకు నడుచుకుంటూ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీశారని జైరాం రమేశ్ ఈ సందర్భంగా ఆరోపించారు. ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ తన పదవి నుంచి తప్పుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. సీఈసీ రాజీనామాతోనే సమస్య పరిష్కారం కాదని, ఎన్నికల సంఘం వ్యవస్థను, దాని ఐటీ వ్యవస్థను కూడా సమూలంగా పునర్వ్యవస్థీకరించాలనేదే కాంగ్రెస్ డిమాండ్ అని వెల్లడించారు. సర్ ప్రక్రియ వల్ల సుమారు 13 కోట్ల మందికిపైగా భారతీయుల ఓటు హక్కు ప్రమాదంలో పడిందని రమేశ్ పేర్కొన్నారు. అందుకే ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేయాల్సిందిగా కోరారు.

# డ్రగ్స్ అమ్మడాన్ని ప్రశ్నించిన పర్వీందర్.. ఫేస్‌బుక్ లైవ్ స్ట్రీమింగ్‌లోనే కాల్చివేత



**చండీఘడ్:** డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న పర్వీందర్ సింగ్‌అలియాస్ జోటాను కాల్చి చంపారు. మెడికల్ షాపుల్లో డ్రగ్స్ ను అక్రమంగా అమ్ముతున్నట్లు ఓ వీడియో తీస్తున్న సమయంలోనే ఈ ఘటన జరిగింది. మానస పట్టణంలోని ఓ కెమిస్ట్ షాపు వద్ద ఆ షాపు ఓనర్ అతన్ని కాల్చేశాడు. అయితే ఈ ఘటన మొత్తం ఫేస్‌బుక్‌లో లైవ్ స్ట్రీమింగ్ అయ్యింది. పర్వీందర్‌తో ఉన్న మరో నలుగురికి బుల్లెట్ గాయాలు అయ్యాయని పోలీసులు చెప్పారు. కొన్ని రకాల డ్రగ్స్‌ను అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ కెమిస్ట్ షాపు ఓనర్‌తో జోటా ఘర్షణ పడ్డారు. ఆ సమయంలో జరుగుతున్న వాగ్వాదాన్ని అతను రికార్డు చేశాడు. అయితే ఆ సమయంలోనే ఆ షాపు ఓనర్ అతన్ని షూట్ చేశాడు. జోటా ఫేస్‌బుక్ పేజీలో 5.48 నిమిషాల లైవ్ వీడియోను స్ట్రీమింగ్ చేశారు. కెమిస్ట్ షాపు ఓనర్ పిస్తోల్‌ను బయటకు తీశాడని లైవ్‌లో చెబుతున్న సమయంలోనే అతన్ని షూట్ చేశాడు. మానస పట్టణంలోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. కానీ జోటా మాత్రం మృతిచెందినట్లు డాక్టర్లు చెప్పారు. పర్వీందర్‌కు మూడు బుల్లెట్ గాయాలు అయినట్లు ఆస్పత్రి డాక్టర్ గుర్మెయిల్ సింగ్ తెలిపారు. రెండు కడుపులో, ఒకటి తొడలో దిగినట్లు చెప్పారు.

# ఇరాన్ నూతన రక్షణ మంత్రిగా మెహ్రాదాద్ అఖ్లాఘీ.. పార్లమెంట్ ఆమోదం




**ఇరాన్ :** మాజీ రక్షణ మంత్రి అజీజ్ నసీర్‌జాదే అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన దాదాపు 8 నెలల తర్వాత, ఆ దేశ పార్లమెంట్ (ఇస్లామిక్ కన్సల్టేటివ్ అసెంబ్లీ) నూతన రక్షణ మంత్రిగా మెహ్రాదాద్ అఖ్లాఘీ )అభ్యర్థిత్వానికి అధికారికంగా ఆమోదం తెలిపింది. (ఆదివారం) జరిగిన పార్లమెంట్ సమావేశంలో రక్షణ, సాయుధ దళాల లాజిస్టిక్స్ మంత్రిగా ఆయనకు ఎంపీలు విశ్వాస ఓటు ప్రకటించారు. భారీ మెజార్టీతో గెలుపుమొత్తం పోలైన 277 ఓట్లలో మెహ్రాదాద్ అఖ్లాఘీకి అనుకూలంగా 237 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయన ఇరాన్ నూతన రక్షణ మంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన మొదటి విడత దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఇతర సీనియర్ మిలిటరీ కమాండర్లతో పాటు అప్పటి రక్షణ మంత్రి అజీజ్ నసీర్‌జాదే మరణించారు. ఆ ఘటన తర్వాత సుదీర్ఘ కాలం ఖాళీగా ఉన్న ఈ అత్యంత కీలకమైన పదవికి ఇప్పుడు అఖ్లాఘీ ఎంపికయ్యారు. అఖ్లాఘీకి ఎలాంటి ప్రత్యక్ష సైనిక హోదా లేకపోయినప్పటికీ, ఆయన ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖలో 42 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారు. 2013 నుంచి ఇరాన్ ఆయుధాల తయారీ సంస్థ అయిన 'ఇరానియన్ డిఫెన్స్ ఇండస్ట్రీస్ ఆర్గనైజేషన్' అధిపతిగా వ్యవహరిస్తున్నారు. న్యూక్లియర్, బాలిస్టిక్ మిస్సైల్ తయారీ కార్యకలాపాల్లో భాగస్వామ్యం ఉందనే ఆరోపణలతో 2007లోనే ఐక్యరాజ్యసమితి (ఖచీ) అఖ్లాఘీపై ఆంక్షలు విధించింది. సవాళ్లకు అనుగుణంగా సిద్ధంగా ఉండటం ఎంతో అవసరం' అని స్పష్టం చేశారు.

# 'మా తీర్పు కాగితాలకే పరిమితం కావాలా' రుతుక్రమ ఆరోగ్యంపై రాష్ట్రాల నిర్లక్ష్యం- సుప్రీం కోర్టు సీరియస్



**న్యూఢిల్లీ:** రుతుక్రమ ఆరోగ్యాన్ని (బహిష్టు పరిశుభ్రత) ప్రాథమిక హక్కులో భాగంగా గుర్తిస్తూ ఇచ్చిన తీర్పు అమలుపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు స్పందించకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం కోరినప్పటికీ ఇప్పటివరకు అవసరమైన వివరాలు అందించకపోవడంపై ప్రశ్నించింది. తదుపరి విచారణ నాటికి కూడా స్పందించకపోతే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించింది. జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం అక్టోబర్ 13న ఈ అంశంపై విచారించింది. బహిష్టు ఆరోగ్యానికి సంబంధించిన ప్రాథమిక హక్కు తీర్పు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కల్పిస్తుందని ధర్మాసనం గుర్తుచేసింది. రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్యం కూడా ఈ హక్కులో భాగమని సుప్రీం కోర్టు ఇప్పటికే ప్రకటించిందని తెలిపింది. సెప్టెంబర్ 1న ఇచ్చిన ఆదేశాల్లో తీర్పులో ప్రస్తావించిన లోపాల్ని పరిశీలించి, వాటిపై తీసుకున్న చర్యల వివరాల్ని తదుపరి విచారణకు సమర్పించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించినట్లు బెంచ్ గుర్తుచేసింది. అయినా కేంద్రం కోరిన సమా చారం ఇవ్వకపోవడంపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు తీర్పులో చెప్పిన అంశాలు కేవలం కాగితాలపైనే ఉంటే, ఈ ప్రాథమిక హక్కును కేంద్రం, రాష్ట్రాలు ఎలా అమలు చేస్తాయని ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి- ఈ అంశాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణిస్తోందని, తీర్పు అమలు తీరుపై వివరా లు ఇవ్వాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్ని కోరినట్లు తెలిపారు. అయితే ఇప్పటి వరకు స్పందన రాలేదని ఆమె కోర్టుకు వివరించారు. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం- కేంద్రం కోరినా రాష్ట్రాలు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ తీర్పు ప్రాముఖ్యతను గుర్తించాయని భావిస్తున్నట్లు తెలిపిన ధర్మాసనం- ఆయా రాష్ట్రాలు తీసుకున్న చర్యలకు లిఖితపూర్వక వివరాలు సేకరించాలని కేంద్రాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ సమయంలోనూ కొన్ని రాష్ట్రాలైనా స్పందించలేదని కేంద్రం చెబితే, సంబంధిత రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించింది. చివరిసారిగా అవకాశం ఇస్తూ కేసు విచారణను డిసెంబర్ 14 కు వాయిదా వేసింది. 'మేం తీర్పులో చెప్పిన విషయాలు కేవలం కాగితాలకే పరిమితమైతే, కేంద్రం, రాష్ట్రాలు ఈ ప్రాథమిక హక్కును చిన్నారి బాలికలకు ఎలా అందిస్తాయి? సుదూర ప్రాంతాల్లో రుతుస్రావ పరిశుభ్రత సదుపాయాలు లేక చదువుకు దూరమవుతున్న వేలాది మంది బాలికల సంక్షేమం కోసం ఈ తీర్పు ఇచ్చామని గుర్తించాలి.' అని సుప్రీంకోర్టు తెలిపింది.

# 'చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు'- హూతీల దాడులపై ట్రంప్ ఫైర్



**అమెరికా:** సౌదీ అరేబియాపై యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారులు వరుస దాడులకు పాల్పడుతుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. హూతీలు చాలా దారుణంగా వ్యవహరిస్తున్నారని, వారి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. హూతీలపై అమెరికా ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ, వారు చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అమెరికా మధ్యంతర ఎన్నికల నేపథ్యంలోనే హూతీల దాడులు పెరిగాయా అని విలేకరులు ప్రశ్నించగా, ఎన్నికలపై ఈ పరిణామాల ప్రభావం ఎలా ఉంటుందో తనకు తెలియదని చెప్పారు. ఆ అంశాన్ని తాను పరిగణనలోకి తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యంపై ట్రంప్ మరోసారి తన వైఖరిని పునరుద్ఘాటించారు. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదని, ఆ దేశం అణుబాంబును తయారు చేసుకోకుండా చూస్తామని వ్యాఖ్యానించారు. అదే సమయంలో హూతీల దాడులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సౌదీకి అండగా అమెరికాసౌదీ అరేబియాలోని కీలక విమానాశ్రయాలపై ఇటీవల దాడులు జరగడం ప్రాంతీయ భద్రతపై ఆందోళనలను పెంచింది. ముఖ్యంగా రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకున్న దాడి తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో హూతీలకు వ్యతిరేకంగా సౌదీ అరేబియా చేపట్టే సైనిక చర్యల్లో అమెరికా తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా శనివారం వైట్?హౌస్?లో మీడియాతో మాట్లాడిన ట్రంప్, రియాద్? విమానాశ్రయంపై జరిగిన తాజా దాడి గురించి తమకు సమాచారం అందిందని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు పరిస్థితులను సమీక్షిస్తామని చెప్పారు. అయితే అమెరికా ఎలాంటి చర్యలు చేపడుతుందనే విషయంపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. దీంతో అమెరికా నేరుగా సైనిక చర్యలకు దిగుతుందా లేక సౌదీకి ఇతర మార్గాల్లో సహకరిస్తుందా? అనేది వేచి చూడాలి. రెండు క్షిపణులను అడ్డుకున్న సౌదీ దళాలుమరోవైపు, ఖమీస్ ముషైత్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని హూతీలు ప్రయోగించిన రెండు బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు మంగళవారం వెల్లడించాయి. ఈ విషయాన్ని సంకీర్ణ దళాల అధికార ప్రతినిధి తుర్కీ అల్ మాలికీ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రకటించారు. హూతీ మిలీషియా ప్రయోగించిన రెండు బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకుని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అంతకుముందు ఖమీస్ ముషైత్ గవర్నరేట్ పరిధిలోముప్పు పొంచి ఉందని సౌదీ పౌర రక్షణ విభాగం ప్రజలను అప్రమత్తం చేసింది. సురక్షితం కాదని ఆరోపిస్తూ, అంతర్జాతీయ విమానయాన సంస్థలు, ప్రయాణికులు ఆ దేశ విమానాశ్రయాలకు విమానాలను నడపవద్దని హూతీలు హెచ్చరించారు. అయితే, మక్కా, మదీనా పవిత్ర నగరాలకు సంబంధించిన విమానాశ్రయాలు, గగనతలానికి మినహాయింపు ఇచ్చినట్లు వారి ప్రకటనలో పేర్కొన్నారు.

# గుజరాత్ మాజీ మంత్రి హత్య కేసు.. సుప్రీంకోర్టు కీలక నిర్ణయం




**గుజరాత్ :** గుజరాత్ మాజీ హోంమంత్రి హరేన్ పాండ్యా హత్య కేసు దోషి మోహమ్మద్ అస్గర్ అలీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో ఇప్పటికే జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న అస్గర్ అలీ.. ముందస్తు విడుదల కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. అలీ క్షమాభిక్ష అభ్యర్థనను గుజరాత్ ప్రభుత్వం ఇప్పటికే తిరస్కరించడంతో.. ఈ అంశంపై తదుపరి విచారణ అక్కర్లేదని స్పష్టం చేసింది. అయితే.. ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టులో సవాలు చేసుకునే స్వేచ్ఛ దోషికి ఉందని పేర్కొంటూ.. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ముందస్తు విడుదలపై 6 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని గత జులైలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది గుజరాత్ హైకోర్టు. అయితే ప్రభుత్వం ఆ అభ్యర్థనను తిరస్కరించింది.

# పేపర్ లీక్స్‌కు పరిష్కారం అదే.. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకనీ




**న్యూఢిల్లీ:** ప్రశ్న పత్రాల లీకేజీ ఉదంతాలపై ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నందన్ నీలేకని తాజాగా స్పందించారు. చివరి నిమిషంలో పేపర్ సెట్టింగ్, కంప్యూట ర్ ఆధారిత టెస్టింగ్ సెంటర్స్‌తో పరీక్షను నిర్వహించవచ్చని అన్నారు. ప్రశ్న పత్రంపై ఆధారపడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. పరీక్ష విధానంలో మార్పులతో ఈ సమస్యకు పరిష్కారించవచ్చని సూచించారు. పరీక్షల నిర్వహణకు ఏదోక ప్రశ్నపత్రంపై ఆధాపడే బదులు భారీ సంఖ్యలో వివిధ రకాల ప్రశ్నలు ఉండే ఓ క్వశ్చన్ బ్యాంక్‌ను సిద్ధం చేయాలని ఆయన సూచించారు. వాటి నుంచి చివరి నిమిషంలో ప్రశ్నపత్రం సిద్ధం చేసి విద్యార్థులకు అందించాలని అన్నారు. దీంతో, ప్రశ్నపత్రాన్ని ముందుగానే సిద్ధం చేయాల్సిన అవసరం తప్పిపోతుందని చెప్పారు. 'ప్రశ్న పత్రం ఉందంటే దాన్ని విక్రయించి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించే వారు ఉంటారు' అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సమస్య పరిష్కారానికి కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానం వైపు మళ్లాలని సూచించారు. ఇందుకోసం పరీక్షా కేంద్రాల నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరించాలని ఆయన సూచించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 1.5 లక్షల కేంద్రాల్లో విద్యార్థులు పరీక్ష రాసే సదుపాయం ఉందని అన్నారు. కూడా కేంద్రం దృష్టి పెట్టింది.

# భారత్ అభ్యంతరంతో దిగొచ్చిన జేడీ వాన్స్- హద్దులు దాటానని అంగీకరించిన అమెరికా ఉపాధ్యక్షుడు



**అమెరికా:** హెచ్-1బీ వీసాదారులను 'ఇండెంచర్డ్ సర్వెంట్స్' (ఒప్పంద బానిసలు)గా అభివర్ణించడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిగొచ్చారు. తన వ్యాఖ్యల్లో సరైన పదజాలం ఉపయోగించలేకపోయానని అంగీ కరించారు. హెచ్-1బీ వీసాదారులను విమర్శించడం తన ఉద్దేశం కాదని, వారిని ఆధారంగా చేసుకుని అధికారం చెలాయిస్తున్న అమెరికా కంపెనీలు, వీసా విధానాన్ని లక్ష్యంగా చేసుకుని మాట్లాడానని స్పష్టం చేశారు. సీబీఎస్ నిర్వహించిన టౌన్‌హాల్ కార్యక్రమంలో మాట్లాడిన జేడీ వాన్స్, తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. 'నా ప్రసంగంలో పదజాలం సరిగ్గా లేకపోతే అందుకు నేనే బాధ్యత వహిస్తా. కొందరు హెచ్?-1బీ వీసాదారుల గురించి చేసిన వ్యాఖ్యలను మొత్తం వీసాదారులందరికీ వర్తింపజేయకూడదు. అమెరికాలో ఉద్యోగం చేసేందుకు హెచ్-1బీ వీసాపై వచ్చే వ్యక్తులకు, ఆ వీసా వారి అక్కడి జీవితానికి కీలక ఆధారంగా మారుతుంది. యజమానితో విభేదించినా, తమ హక్కుల కోసం మాట్లాడినా ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఉద్యోగం పోతే అమెరికాలో ఉండే అవకాశం కూడా కోల్పోయి స్వదేశానికి తిరిగి వెళ్లాల్సి రావచ్చు. ఈ పరిస్థితి ఉద్యోగులపై యజమానులకు అధికారం కల్పిస్తోంది. హెచ్-1బీ వీసాదారులను 'ఒప్పంద బానిసలు'గా మార్చే పరిస్థితులకు కారణమవుతున్న కంపెనీలు, వీసా వ్యవస్థపైనే నా విమర్శలు' అని జేడీ వాన్స్? తెలిపారు. అసలు వివాదం ఏమిటి? ఈ నెల ప్రారంభంలో వీసా మోసాలపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో వాన్స్ హెచ్-1బీ వీసాదారులను 'ఇండెంచర్డ్ సర్వెంట్స్'గా పేర్కొన్నారు. విదేశీ ఔట్‌సోర్సింగ్ సంస్థలు అమెరికా ఉద్యోగుల వేతనాలను తగ్గించి, వారి స్థానాల్లో విదేశీ ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ఆరోపించారు. అమెరికాలో ఒకే విధమైన ఉద్యోగం చేస్తున్న అమెరికా పౌరుడితో పోలిస్తే హెచ్-1బీ వీసాపై పనిచేసే వ్యక్తికి ఏడాదికి 20 వేల డాలర్లు తక్కువ వేతనం లభిస్తోందని వాన్స్ అన్నారు. విదేశీ ఔట్‌సోర్సింగ్ సంస్థల ద్వారా నియమితులైన వారికి ఇదే తేడా 48 వేల డాలర్ల వరకు ఉంటోందని పేర్కొన్నారు. విదేశీ ఉద్యోగులను తక్కువ వేతనాలకు నియమించుకుని, అమెరికా ఉద్యోగులను తొలగించడం ద్వారా కంపెనీలు భారీగా లాభాలు పొందుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ విధానం వల్ల అమెరికా కార్మికులు నష్టపోతున్నారని వ్యాఖ్యానించారు.

# కీసర మాజీ సీఐ గుట్టు లాగుతున్న ఏసీబీ – అక్రమాస్తుల విలువ రూ.20 కోట్లకు పైగానే!



**హైదరాబాద్** స్టేషన్ బెయిల్ ఇప్పించేందుకు రూ. 5 లక్షల లంచం తీసుకుంటుండగా ఏసీబీకి పట్టుబడిన మాజీ కీసర ఇన్‌స్పెక్టర్ అరకపల్లి ఆంజనేయులు, భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు తేలింది. ఇళ్లు, భూమి, బంగారం మొత్తం విలువ రూ. 2.28 కోట్లు. మార్కెట్ విలువ ప్రకారం దీని విలువ రూ. 20 కోట్లకు పైగా ఉడవచ్చని సమాచారం.ఎల్బీనగర్ పరిసరాల్లోనే 540 చదరపు గజాల భూమి ఉంది. ఇవన్నీ అక్రమ ఆదాయంతో కొనుగోలు చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించి, అతనిపై అక్రమాస్తుల కేసు నమోదు చేశారు. ఆంజనేయులు, అతని బంధువులు, బినామీలు నివసిస్తున్న నాలుగు ప్రాంతాల్లో శనివారం అధికారులు తనిఖీలు నిర్వహించగా, భారీ మొత్తంలో ఆస్తులు లభ్యమయ్యాయి. సెప్టెంబర్ 17న ఏసీబీ అధికారులు ఆంజనేయులును అరెస్టు చేసి జైలుకు పంపారు. సరిగ్గా నెల రోజుల తర్వాత ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేయడం గమనార్హం. ఈ విషయమై ఏసీబీ ఒక ప్రకటన విడుదల చేసింది.భారీగా వ్యవసాయ భూములు గుర్తింపుహైదరాబాద్‌లోని లింగోజిగూడ, సరూర్‌నగర్‌లో రూ. 30 లక్షల విలువైన 150 చదరపు గజాల విస్తీర్ణంలో రెండు ప్లాట్లు, మన్సూరాబాద్‌లో రూ. 40 లక్షల విలువైన 240 చ. గజాల పాత ఇల్లు ఉంది. నల్గొండ జిల్లాలోని పేరూరులో రూ. 50 లక్షల విలువైన ఇల్లు, మిర్యాలగూడ, హాలియాలలో రూ.80 లక్షల విలువైన రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు.హాలియా, మిర్యాలగూడలో మరికొన్ని వ్యవసాయ భూములను ఏసీబీ ప్రాథమికంగా గుర్తించింది. వాటి పై దర్యాప్తు చేస్తోంది. ఇది కాకుండా ఆంజనేయులు నివాసాల్లో తనిఖీలు నిర్వహించగా రూ. 7 లక్షల నగదు, 60 తులాల బంగారం, రూ. 6.5 లక్షల విలువైన కారు, రూ. 10 లక్షల విలనిర్వహించగా రూ. 7 లక్షల నగదు, 60 ుచైన వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు లభ్యమయ్యాయి. కొన్ని ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల సమయంలో స్వాధీనం చేసుకున్న మరికొన్ని ఆస్తులపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.నిందితుడి నుంచి రూ.10 లక్షల డిమాండ్ఆగస్టు 31న, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక లారీలో అక్రమంగా తరలిస్తున్న 650 బస్తాల రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సయ్యద్ ఇర్షాద్‌ను అరెస్టు చేసి కీసర పోలీసులకు అప్పగించగా, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఆ సమయంలో కీసర ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఆంజనేయులు, నిందితుడిని అరెస్టు చేయకుండా నోటీసు జారీ చేయడానికి రూ. 10 లక్షల లంచం డిమాండ్ చేశారు. చివరకు రూ. 5 లక్షలకు ఒప్పందం కుదిరింది. ఆంజనేయులు ఆదేశాల మేరకు బాధితుడి నుంచి లంచం తీసుకుంటుండగా ఎస్?ఐ జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆంజనేయులు ఆదేశాల మేరకే ఎస్ఐ లంచం తీసుకుంటున్నట్లు చెప్పడంతో వీరిద్దరినీ అరెస్టు చేశారు.

# రికార్డ్ మోతలు.. బతుకమ్మ పాటలు

**హైదరాబాద్ :**అందరి పండుగ బతుకమ్మ. ఆ తల్లిని కొలిచే పాటల్లో జానపదం పల్లవిస్తుంది. ప్రజల కష్టసుఖాలు ప్రస్తావన లేకుండా బతుకమ్మ పాట ఉండదు. తరతరాలుగా వస్తున్న ఇలాంటి పాటలకు తోడుగా ఏటా కొంగొత్తబతుకమ్మ పాటలు సృష్టిస్తున్నారు సృజనశీలురు. బతుకమ్మ సందర్భంగా అద్భుతమైన పాటలు అల్లి, అత్యద్భుతంగా చిత్రించి యూట్యూబ్ వేదికగా విడుదల చేస్తున్నారు. ఈ ఏడాది ఇదే ఒరవడి కొనసాగింది.కొత్త కొత్త బతుకమ్మ పాటలతో తెలంగాణ నేల ఉప్పొంగుతున్నది. మన సద్దుల పాటలు యూట్యూబ్‌లో రికార్డ్ వ్యూస్ కొల్లగొడుతున్నాయి. ఆ పాటలకు చప్పట్లు కలుపుతూ అవని మురిసేలా మన ఆడపిల్లలుబతుకమ్మ ఆడుకుంటున్నారు. పల్లె, పట్నంలో మార్మోగుతున్న ఆ పాటల్లో కొన్ని ఇవి..బతుకమ్మ పండుగంటేనే ప్రకృతిని కొలిచి మొక్కడం. ఊరు ఊరంతా సందడి, గునుగు, తంగేడు పూలన్నీ ఇంటికి చేరే ఆ తీరు... ఒక్క తెలంగాణలోనే సాధ్యం. ‘ఆ కోలలీకోలలే గౌరమ్మ దేవసారీ కోలలే’ అంటూ కమల్ ఎస్లావత్ రాసిన పాట సంచలనమైంది. మధుప్రియ గాత్రంలో మధురంగా సాగిపోయింది. పండుగొస్తే కొత్తదుస్తుల సందడి, గల్లిగల్లీలో బతుకమ్మ ఆట పాటలు ఇలా తీరొక్క పూల బతుకమ్మను గొప్పగా కొలుచుకుంటామని ఈ పాట చాటి చెబుతున్నది. ఇక ఈ ఏడాది మధుప్రియ పాడిన మరో బతుకమ్మ పాట ‘పాటలేమని పాడమే బతుకమ్మ, ఆటలెట్లనాడు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర, బతుకమ్మ పండుగకు ఆయన ఇచ్చిన అధికారిక గుర్తింపును గుర్తు చేస్తూ కాంగ్రెస్ పాలనలో సంభవించిన కరువును మన కండ్లకు కట్టి పాడింది. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ వైభవాన్ని చాటిందీ పాట. కాంగ్రెస్ పాలనలో మన రాష్ట్రం, మన పండుగ ఎలా ఆగమైపోతున్నయో కండ్లకు కట్టింది. ఈ పాట ఇప్పటికే 165కే వ్యూస్‌కు చేరడం విశేషం.



# హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం.. చిన్నారులకు తీవ్ర గాయాలు




**హైదరాబాద్, అక్టోబరు 18 :**
హైదరాబాద్ వనస్థలిపురంలోని ఆటోనగర్‌లో రోడ్డు ప్రమాదం జరిగింది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ హైకోర్టు కాలనీ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. హయత్‌నగర్ రంగనాయకుల గుట్టకు చెందిన వంశీ, వాణి దంపతులు ఇద్దరు పిల్లలతో బైకుపై ఎల్బీనగర్ వైపు ప్రయాణిస్తుండగా ఓ కారు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి ఇద్దరు చిన్నారులు గాల్లోకి ఎగిరి రోడ్డుపై పడ్డారు.ఈ ఘటనలో చిన్నారులు మాన్విశ్ (2), యుగ్విశ్ (ఏడాదిన్నర)కు తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారుల తలకు గాయాలు, చెవుల నుంచి రక్తస్రావం అయినట్లు తెలుస్తోంది. బీటెక్ విద్యార్థి నితిన్ కారు నడుపుతున్నట్లు సమాచారం. కారులో నితిన్‌తో పాటు మరో ఇద్దరు స్నేహితులు ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందగానే ఘటనాస్థలికి వనస్థలిపురం పోలీసులు చేరుకున్నారు. ఈ ప్రమాదంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చిన్నారుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై అధికారిక వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇంద్రకీలాద్రి అమ్మవారికి స్వర్ణ కమలాలను సమర్పించిన మార్గదర్శి చిట్‌ఫండ్స్

**హైదరాబాద్ :** : దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో అత్యంత పవిత్రమైన, మహిమాన్వితమైన దుర్గాష్టమి పర్వదినాన విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. శక్తి క్షేత్రంలో జగన్మాత పూజ కోసం మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ స్వర్ణ కమలాలను కానుకగా సమర్పించింది. ఉదయం ఇంద్రకీలాద్రికి వచ్చిన మార్గదర్శి చిట్‌ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్, రామోజీ ఫిల్మ్‌సిటీ మేనేజింగ్ డైరెక్టర్ విజయేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గమ్మ దివ్య మంగళ స్వరూపాన్ని కనులారా వీక్షించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.బంగారు కమలాల సమర్పణఅనంతరం అమ్మవారి అలంకరణ కోసం తెచ్చిన రెండు స్వర్ణ పుష్పాలను కనకదుర్గమ్మ మూలవిరాట్ సన్నిధిలో ఉంచారు. ఆ తర్వాత ఆశీర్వచన మండపంలో ఆలయ ఈవో శీనా నాయక్‌కు రసీదు సహా పసిడి పుష్పాలను అందజేశారు. అమ్మవారి అలంకరణకు అదనపు శోభను చేకూర్చేలా నిష్ణాతులైన స్వర్ణకారులు అత్యంత నైపుణ్యంతో 22 క్యారెట్ల మేలిమి బంగారంతో ఈ పుష్పాలను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ రెండు స్వర్ణ కమలాల బరువు 280.25 గ్రాములుగా ఉంది. నవరాత్రి పర్వదినాన ఆ జగన్మాతకు ఈ స్వర్ణ కమలాలు కానుకగా సమర్పించి మొక్కు చెల్లించుకున్నట్లు మార్గదర్శి చిట్ ఫండ్స్ ఎండీ శైలజాకిరణ్ తెలిపారు.”అమ్మవారి అలంకరణకు మరింత శోభ చేకూర్చేలా 22 క్యారెట్ల బంగారంతో రెండు స్వర్ణ కమలాలను నిష్ణాతులైన స్వర్ణకారులతో ప్రత్యేకంగా చేయించాం. వీటి మొత్తం బరువు 280.25 గ్రాములు. నవరాత్రి పర్వదినాన జగన్మాతకు ఈ స్వర్ణ కమలాలను సమర్పించి మా మొక్కు చెల్లించుకున్నాం.” – సీహెచ్ శైలజా కిరణ్, మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఎండీఅమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలిప్రముఖ ఆర్థిక సంస్థ మార్గదర్శి చిట్‌ఫండ్స్ విజయవాడ కనకదుర్గమ్మకు అత్యంత భక్తి ప్రపత్తులతో దివ్యమైన పసిడి పుష్పాలను కానుకగా సమర్పించిందని ఆలయ ఈవో శీనా నాయక్ తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆ సంస్థపై ఉండాలని ఈవో ఆకాంక్షించారు.నవరాత్రి పర్వదినాన జగన్మాతకు ఈ స్వర్ణ కమలాలను సమర్పించి మా మొక్కు చెల్లించుకున్నాం.” – సీహెచ్ శైలజా కిరణ్, మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఎండీఅమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలిప్రముఖ ఆర్థిక సంస్థ మార్గదర్శి చిట్‌ఫండ్స్ విజయవాడ కనకదుర్గమ్మకు అత్యంత భక్తి ప్రపత్తులతో దివ్యమైన పసిడి పుష్పాలను కానుకగా ాంక్షించారు.శ్రీ దుర్గాదేవిగా దుర్గమ్మ దర్శనంఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు ఎనిమిదో రోజు వైభవంగా సాగుతున్నాయి. నేడుగ్రాములు. నవరాత్రి పర్వదినాన జగన్మాతకు ఈ స్వర్ణ కమలాలను సమర్పించి మా మొక్కు చెల్లించుకున్నాం.” – సీహెచ్ శైలజా కిరణ్, మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఎండీఅమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలిప్రముఖ ఆర్థిక సంస్థ మార్గదర్శి చిట్‌ఫండ్స్ విజయవాడ కనకదుర్గమ్మకు అత్యంత భక్తి ప్రపత్తులతో దివ్యమైన పసిడి పుష్పాలను కానుకగా శ్రీ దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకుంటున్నారు.



# లాభాలు దేవుడెరుగు, నష్టాలే ఎక్కువయ్యాయ్! – ఆర్నెల్లలో హైదరాబాద్ మెట్రోకు రూ.405 కోట్ల నష్టం

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు నష్టాల పరంపర కొనసాగుతోంది. ఎల్ అండ్ టీ నుంచి మొదటి దశ మెట్రో ప్రాజెక్టును తన ఆధీనంలోకి తీసుకొని లాభాల బాట పట్టించాలని సర్కారు భావించినా, ఈ స్వాధీన ప్రక్రియలో కొన్ని నెలలుగా ప్రతిష్టంభన కొనసాగుతూనే ఉంది. దీంతో లాభాల సంగతి అటుంచితే నష్టాలు మరింత పెరిగాయి. సెప్టెంబర్ 30తో ముగిసిన ప్రస్తుత ఆర్థిక ఏడాది అర్ధ వార్షిక ఫలితాల్లో ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రూ.405.86 కోట్ల నష్టాన్ని మూటగట్టుకున్నట్లు చూపించారు. అయితే గత ఆర్థిక సంవత్సరంలోని ఇదే ఆరు నెలల కాలానికి సంబంధించి రూ.380.46 కోట్లు మాత్రమే నష్టం వాటిల్లడం గమనార్హం.ఖర్చు ఎక్కువ – లాభాలు తక్కువప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలల కాలంలో మెట్రో ఆపరేషన్స్, ఇతరత్రా ద్వారా సమకూరిన ఆదాయం రూ.524.78 కోట్లుగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో వచ్చిన రూ.497.54 కోట్లతో పోలిస్తే కొంత మేర పెరిగింది. ఈ ఆరు నెలల కాలంలో మెట్రో నిర్వహణ వ్యయాలు, ఉద్యోగుల జీతభత్యాలు, నిర్మాణ, పరిపాలనా ఖర్చులు, రుణాలపై వడ్డీ చెల్లింపులు, తరుగు, తదితర మొత్తం ఖర్చులు రూ.930.64 కోట్లు కాగా, గత సంవత్సరం ఇదే కాలంలో ఈ మొత్తం వ్యయం రూ.878 కోట్లుగా నమోదైంది.సగటున రోజుకు రూ.2.85 కోట్లు వడ్డీలుమెట్రో ప్రాజెక్టు నష్టాలకు ప్రధాన కారణం రుణాలపై చెల్లిస్తున్న భారీ వడ్డీల భారమే. ఈ ఆరు నెలల కాలంలోనే కేవలం వడ్డీ ఖర్చులే రూ.522.61 కోట్లుగా ఉన్నాయి. వాస్తవానికి వస్తున్న ఆదాయం వడ్డీ చెల్లింపులకే సరిపోతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఫలితాల ఆధారంగా ఈ అప్పులపై రోజుకు సుమారు రూ.2.85 కోట్ల వడ్డీల భారం పడింది. ఇక మెట్రో ఆపరేషన్ ఖర్చులకు ఈ ఆరు నెలల్లో రూ. 222.88 కోట్లు కావాల్సి వచ్చింది. తక్కువ వడ్డీకి రుణాలిచ్చే బ్యాంకుల కోసం అన్వేషణమెట్రోరైలు మొదటి దశ ప్రాజెక్టు కోసం తీసుకున్న రుణాలపై సగటున 7 నుంచి 8 శాతం వడ్డీని ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో చెల్లిస్తోంది. మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే క్రమంలో ఈ లోన్లను రీ షెడ్యూల్ చేస్తుంది. వడ్డీ రేటును సగానికి సగం తగ్గించుకోగలిగితేనే మెట్రోను లాభాల బాట పట్టించొచ్చని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకోసం రీ షెడ్యూల్ చేసే ఇందుకోసం రీ షెడ్యూల్ చేసే రుణాలపై 3.5 నుంచి 4 శాతం వడ్డీ రేటుతోనే అందించే బ్యాంకుల కోసం వెతకాలని ప్రభుత్వం ఎస్‌బీఐ క్యాప్స్ సంస్థకు బాధ్యత అప్పగించింది.



# మాజీ డీజీపీ భార్య తనూజ హత్య కేసులో కీలక పురోగతి.. పోలీసుల అదుపులో నలుగురు నిందితులు




**హైదరాబాద్, అక్టోబరు 18 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనూజ హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులో నలుగురు నేపాలీ ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. ఇంట్లో పనిచేసే నేపాలీ పనిమనిషి కల్పనతో పాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్‌లోని తన ఇంట్లో నేపాలీ పనిమనిషి చేతిలో ఈ ఏడాది మే 8 తేదీన జూబ్లీహిల్స్ ప్రశాంత్‌నగర్‌లో తనూజ హత్యకు గురైన విషయం తెలిసిందే. గత ఆరు నెలలుగా నేపాలీ గ్యాంగ్ కోసం తెలంగాణ స్పెషల్ టీం పోలీసులు వెతుకుతున్నారు. మరో ముగ్గురు దుండగుల కోసం నేపాల్‌లో స్పెషల్ టీం పోలీసులు గాలిస్తున్నారు. తనుజా హత్య అనంతరం బంగారు ఆభరణాలతో నేపాలీ పనిమనిషి కల్పన గ్యాంగ్ ఉడాయించిందని పోలీసులు తెలిపారు.

# పత్తి ధర పైపైకి..కేసముద్రంలో క్వింటాకు గరిష్ఠంగా రూ.9,111

**కేసముద్రం(మహబుబాబాద్):**
పత్తి సీజన్ ఆరంభంలోనే ధరలు ఎగబాకుతున్నాయి. కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో సోమవారం పత్తి గరిష్ఠంగా క్వింటాకు రూ.9111 ధర నమోదు కావ డం విశేషం. ఈ మార్కెట్‌కు 30 మంది రైతులు 75 బస్తాల్లో పత్తి తీసుకురాగా ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈ–నామ్) విధానంలోని ‘ఈ–వేలం’లో పత్తి క్వింటాకు గరిష్ఠంగా రూ.9111, కనిష్ఠంగా రూ.5611, సగటున రూ.9011 ధరల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. మార్కెట్‌కు గత వారం రోజులుగా పత్తి రాబడు లు స్వల్పంగా పెరుగుతున్నాయి.ఈనెల ఆరంభం నుంచి నిన్నటి వరకు పత్తి సగటు ధర రూ.8200 నుంచి రూ.8700 మధ్యనే ఉండ గా.. తాజాగా రూ.9011 నమోదు కావడం గమనార్హం. గతేడాది ఇదే సమయంలో పత్తి రూ.7400 నుంచి రూ.7600 మధ్యనే ఉండగా ఆ సమయంలో భారత పత్తి సంస్థ(సీసీఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధర(ఎంఎస్పీ) రూ.8110తో రైతుల పత్తిని కొనుగోలు చేశారు.ఉండడంతో సీసీఐ కొనుగోళ్లు ఈసారి ఉండే అవకాశం కనిపించడంలేదు.



# ఒక్క ఉద్యోగం లేదు, కోట్లాది రూపాయలు వసూలు

**హైదరాబాద్ :**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రభుత్వ ఆధ్వర్యంలోని టోమ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) నిరుద్యోగ యువతను దోచుకునే ఓ పెద్ద రాకెట్‌గా మారిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. జర్మనీలో ఉద్యోగాల పేరు చెప్పి 70 మందికి పైగా యువకుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, వారిని నట్టేట ముంచారని సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.హరీశ్ రావు ఆరోపణల ప్రకారం, సుమారు 15 జిల్లాల నుంచి 70–75 మంది నిరుద్యోగ యువకుల నుంచి టోమ్‌కామ్ ఒక్కొక్కరి దగ్గర రూ.4.10 లక్షల చొప్పున వసూలు చేసింది. పరీక్షలు, ఇన్సూరెన్స్, వీసా ఖర్చులతో కలిపి ఇది ఒక్కో అభ్యర్థికి దాదాపు రూ.4.5 లక్షలకు చేరిందని ఆయన వివరించారు. పేద రైతు కుటుంబాలకు చెందిన వారు తమ ఇంట్లోని మహిళల బంగారాన్ని తాకట్టు పెట్టి, అప్పులు చేసి ఈ డబ్బు కట్టారని, రెండేళ్లు గడిచినా ఉద్యోగాలు రాకపోవడంతో ఇంకా వడ్డీలు చెల్లిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండేళ్లు దాటినా, బాధితుల్లో ఒక్కరిని కూడా ఒక్క జర్మన్ కంపెనీ కూడా ఇంటర్వ్యూ చేయలేదని హరీశ్ రావు తెలిపారు. జర్మన్ భాషలో బీ1 పరీక్ష పాసైన వారిని, ఇప్పుడు బీ2 పాస్ కావాలని చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వీరిలో తొమ్మిది మంది జర్మనీకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారంటూ టోమ్‌కామ్ ప్రచారం చేసుకున్నా, ఒక్కరు కూడా వెళ్లలేదని స్పష్టం చేశారు. ఈ అభ్యర్థులతో కుదుర్చుకున్న ఒప్పందంలో ఏదైనా వివాదం తలెత్తితే 1,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్నో కోర్టులో తేల్చుకోవాలని నిబంధన పెట్టడం దారుణమని అన్నారు. టోమ్‌కామ్ ద్వారా ఇప్పటివరకు ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో చెప్పాలని ఆర్టీఐ ద్వారా అడిగినా, గడువు ముగిసినా సమాధానం ఇవ్వడం లేదని విమర్శించారు.బాధితులు రెండేళ్లుగా ఎదురుచూస్తుంటే, ఈ ఏడాది జూన్‌లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కొత్త టోమ్‌కామ్ బ్యాచ్‌ను ప్రారంభించి ఉద్యోగ హామీలు ఇవ్వడం బాధితులను అవమానించడమేనని హరీశ్ రావు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఏమయ్యాయని ఆయన ప్రశ్నిం చారు.ఈ మోసానికి పాల్పడిన టోమ్‌కామ్, ఫెయిర్‌స్ట్రీట్ ఇండియా సంస్థల నుంచి వసూలు చేసిన ప్రతి రూపాయిని బాధితులకు తిరిగి చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. వారు కోల్పోయిన రెండేళ్ల కాలానికి, వడ్డీ భారం, మానసిక వేదనకు నష్టపరిహారం అందించాలన్నారు. చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం అందగా ఉంటుందని హరీశ్ రావు తన పోస్టులో స్పష్టం చేశారు.



## సద్దుల బతుకమ్మ ఎప్పుడు? ఈ సంబరాల విశేషాలు మీకు తెలుసా?

వేద జ్యోతిష్యశాస్త్రంలో గురు, శుక్ర గ్రహాల సంచారానికి, వాటి బలానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. పెళ్లి, శంకుస్థాపన, గృహప్రవేశం, ఉపనయనం వంటి ఏ నూతన శుభకార్యానికైనా ముహూర్తం నిర్ణయించేటప్పుడు ఈ రెండు గ్రహాల స్థితిని తప్పనిసరిగా పరిశీలిస్తారు. అయితే, 2026 అక్టోబరు 19 నుంచి అక్టోబరు 29 వరకు శుక్ర మౌఢ్యమి ఏర్పడబోతోంది. అదే సమయంలో హిందువులకు అత్యంత పవిత్రమైన దేవీ శరన్న వరాత్రులు, మహానవమి, దసరా పండుగలూ రావడంతో చాలామందిలో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అసలు మౌఢ్యమి అంటే ఏమిటి? ఈ టైమ్?లో పండుగలు చేసుకోవచ్చా? శుభకార్యాల విషయంలో పాటించాల్సిన శాస్త్ర నియమాలు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

### మౌఢ్యమి అంటే ఏమిటి?

ఖగోళ శాస్త్రం ప్రకారం, ఏ గ్రహమైనా సూర్యుడికి ఒక నిర్దిష్ట కోణీయ దూరంలోకి(దగ్గరగా) వచ్చినప్పుడు, సూర్యుడి తీవ్రమైన కాంతి కారణంగా ఆ గ్రహం ఆకాశంలో కంటికి కనిపించకుండా పోతుంది. ఈ ఖగోళ స్థితిని వేద జ్యోతిష్య సంప్రదాయంలో 'గ్రహ అస్తంగత్వం లేదా మౌఢ్యమి(మూఢమి)' అంటారు. జ్యోతిష్యశాస్త్ర నియమాల ప్రకారం, అస్తంగతమైన గ్రహం తన సహజ సిద్ధమైన శుభ బలాన్ని కోల్పోతుంది. ఈ క్రమంలోనే అక్టోబరు 19, 2026 నుంచి 29 వరకు శుక్ర మౌఢ్యమి రాబోతుంది. నవగ్రహాలలో గురు, శుక్ర గ్రహాలను అత్యంత పవిత్రమైన శుభగ్రహాలుగా భావిస్తారు. కాబట్టి, వీరు మౌఢ్యస్థితిలో ఉన్నకాలంలో గ్రహబలం శూన్యమవుతుంది. అందుకే ఈ 11 రోజుల పాటు పెళ్లి, గృహప్రవేశం, గృహశంకుస్థాపన, ఉపనయనం, దేవతా ప్రతిష్ఠ వంటి ముహూర్త బలం అవసరమయ్యే ఎలాంటి నూతన శుభకార్యాలను నిర్వహించకూడదనే నియమం ఉందని చెబుతున్నారు జ్యోతిష్య పండితులు డా. శంకరమంచి శివ సిద్ధాంతి.

### మౌఢ్యకాలంలో మహానవమి, విజయదశమి పూజలు చేయొచ్చా?

అక్టోబరు 19, 2026 నుంచి 29 వరకు ఉన్న మౌఢ్యకాలంలో మహానవమి, విజయదశమి పూజలు చేసుకోవడానికి ఎలాంటి



ఇబ్బందిలేదంటున్నారు పంచాంగ కర్త డా. శంకరమంచి శివ సిద్ధాంతి. పండుగల ఆచరణకు, నూతన శుభకార్యాల ముహూర్త నిర్ణయానికి మధ్య వ్యత్యాసం ఉందంటున్నారు. మహానవమి, దసరా వంటివి కేవలం తిథి ప్రాధాన్యత, సంప్రదాయం, ధార్మిక ఆచారాల ఆధారంగా జరుపుకొనే ధార్మిక పర్వదినాలు. అందువల్ల ఈ కాలంలో దేవీ నవరాత్రి పూజలు, దుర్గాదేవి ఆరాధన, చండీ పారాయణం, శమీ పూజ, ఆయుధ పూజ వంటివి మీ ఆచారాలు, ఆయా సంప్రదాయాల ప్రకారం యథావిధిగా నిర్వహించుకోవచ్చు.
శుక్ర మౌఢ్యమి ఉందనే కారణంతో ఈ పండుగలను చేయకూడదనే అపోహ పూర్తిగా తప్పు అంటున్నారు జ్యోతిష్యులు. పండుగ నాడు దేవతారాధన చేయడం, వ్రతాలు చేయడం వంటివి భక్తికి సంబంధించిన అంశం; అదే రోజున మ్యారేజ్ లేదా గృహప్రవేశం వంటి నూతన శుభకార్యానికి ముహూర్తం నిర్ణయించడం అనేది గ్రహబలానికి సంబంధించిన ఇంకో అంశం. ఈ రెండింటినీ ఒకేలా చూడకూడదంటున్నారు. పండుగ పూజలు నిర్ణీత తిథి, సంప్రదాయం ప్రకారం సాగిపోతాయి. అదే, ముహూర్తాధారిత శుభకార్యాలకు మాత్రం సంబంధిత శాస్త్ర నియమాలను పరిశీలించాల్సి ఉంటుందంటున్నారు. 'శుక్ర మహాదశ' ఎవరికి త్వరగా వస్తుంది? - ఈ టైమ్?లో ధనలాభం కలగాలంటే ఏం చేయాలి? శుభకార్యాలకు ముహూర్తం ఎందుకు చూడాలి? గృహప్రవేశం, గృహశంకుస్థాపన, మ్యారేజ్, ఉపనయనం వంటి శుభకార్యాలకు తిథి, వారం, నక్షత్రం, లగ్నం, గురు-శుక్రుల స్థితి తదితర అంశాలను పరిశీలించి ముహూర్తం నిర్ణయిస్తారని చెబుతున్నారు జ్యోతిష్యులు శంకరమంచి శివ సిద్ధాంతి. అందువల్ల సంప్రదాయ నియమాల ప్రకారం సాధారణంగా మౌఢ్యకాలంలో ఈ కార్యక్రమాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇదే నియమం అన్ని ధార్మిక కార్యక్రమాలకూ వర్తిస్తుందని చెప్పలేం అంటున్నారు. నిత్యపూజలు, స్తోత్ర పారాయణం, అభిషేకాలు, జపాలు, దోషశాంతులు, ప్రాయశ్చిత్త కర్మలు వంటి కార్యక్రమాలు శాస్త్రవిధి ప్రకారం చేసుకోవచ్చని చెబుతున్నారు. కొన్ని కార్యక్రమాలు నియతకాలంలో చేయాల్సి రావచ్చు. అలాంటి సందర్భాల్లో వాటికి సంబంధించిన ప్రత్యేక నియమాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలంటున్నారు. అక్టోబరు 29తో ఈ శు

## కులదేవత, ఇష్టదేవత మధ్య తేడాలేంటి?



హిందూ మతంలో ఎంతో ంది దేవుళ్లు, దేవతల ప్రస్తావన ఉంది. అందులో కులదేవత, ఇష్టదేవత అంటే ఎవరు? గ్రామ దేవత, క్షేత్రపాలకుడి మధ్య తేడాలేంటి? కుటుంబాలు, కొన్ని సమూహాలు ఒక దేవుడిని పూజిస్తే, గ్రామం మొత్తం మరో దేవతను, ఇంకా ఆలయాల్లో అనేక దైవాలను పూజిస్తుంటారు. ఈ దైవాలందరూ ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా, సంప్రదాయ పరంగా పూజలు అందుకుంటుంటారు. కులదేవత (లేదా కులదేవి)ఒక వంశం లేదా కులానికి అధిష్టాన దైవం. హిందూ సంస్కృతిలో, ప్రతి కుటుంబంలోనూ కులదేవతకు అత్యంత గౌరవనీయమైన స్థానం ఉంటుంది. 'కులదేవత' అనే పదం 'కులం' (వంశం), 'దేవత' (దైవం) అనే పదాల కలయికతో ఏర్పడింది. ఈ దైవిక రక్షకుడు వంశ పారంపర్యానికి రక్షకుడిగా ఉంటాడు. కులదేవతను ఆరాధించడం అంటే పూర్వీకులను గౌరవించడం, కుటుంబంపై ఉన్న దైవిక రక్షణను గౌరవించడం అని అర్థం. ప్రతి గోత్రం లేదా వంశానికి ఒక ప్రత్యేక దైవం ఉంటారు. వీరు హనుమంతుడు, భైరవుడు లేదా దుర్గాదేవి రూపాలు కావచ్చు. వివాహాలు లేదా ముఖ్యమైన జీవిత ఘట్టాలకు ముందు జరిపే పూజలు, కార్యక్రమాలు, వంశాభివృద్ధి కోసం ఈ దైవం ఆశీస్సులు కోరడంతోనే ప్రారంభమవుతాయి. వివాహాలు, నామకరణం, గృహప్రవేశం వంటి ముఖ్యమైన కార్యక్రమాలకు ముందు కులదేవతలను పూజించాలి. కార్యక్రమాన్ని దైవిక ఆశీస్సులతో ప్రారంభించాలి. పండుగల్లాంటి ప్రత్యేక రోజుల్లో దీపం వెలిగించాలి. వినాయక విగ్రహం పెట్టాలనుకుంటున్నారా? - 'ఇలాంటిదైతే' ధనలాభం ఉంటుందంటున్న జ్యోతిషులు! ఇష్టదేవత - వ్యక్తిగత అనుబంధంఇష్టదేవత అంటే వ్యక్తిగత దైవం అని అర్థం. దైవంతో ఆత్మకు ఉండే ప్రత్యేక అనుబంధం. కృష్ణుడు, దుర్గ, గణేశుడు లేదా శివుడు వంటి దైవ రూపాలతో ఆకర్షణ లేదా అనుబంధం పెంచుకోవడమే ఇష్టదేవతగా చెప్పుకోవచ్చు. ఒక వ్యక్తి ఎవరితోనైతే గాఢమైన ఆధ్యాత్మిక సంభాషణను ఏర్పరచుకుంటారో ఆ దైవం. వ్యక్తి చైతన్యం విస్తరించే కొద్దీ ఇష్టదేవత మారవచ్చు, కాబట్టి ఈ అనుబంధం చాలా వ్యక్తిగతమైనది, ఆత్మ ఉద్ధరణకు దోహదపడేది. ఇష్ట దేవతలందరికీ నిర్దిష్టమైన మంత్రాలు ఉంటాయి. వాటిని జపించడం ద్వారా బంధం మరింత బలపడుతుంది. మీరు మీ కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లే వారితో మాట్లాడండి, మీ ఆశలను, కలలను పంచుకోవడం ద్వారా ప్రసన్నం చేసుకోవచ్చు. గ్రామ దేవత-గ్రామ సంరక్షకుడుగ్రామ దేవత ఒక గ్రామానికి లేదా నివాస ప్రాంతానికి మతపరమైన సంరక్షకుడు. కులదేవతలా కాకుండా, గ్రామ దేవత ఏ ఒక్క కుటుంబానికీ ప్రత్యేకం కాదు. ఒక నిర్దిష్ట గ్రామం లేదా ప్రాంతానికి చెందిన వారి సంప్రదాయం ఈ భావనలో అంతర్గతంగా ఉంటుంది. గ్రామాలు ఎంత చిన్నవైనా సంరక్షక దేవతను ఏర్పాటు చేసుకుంటారు. ప్రతి గ్రామంలో ముత్యాలమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ, గంగమ్మ, మైసమ్మ ఉంటారు. లింగమంతుల స్వామి, భైరవుడు, కాటమయ్య ఇలా పూజలందుకుంటుంటారు. గ్రామాల్లో ప్రబలే అంటువ్యాధులను దూరంగా ఉంచుతారని, వర్షాలు కురిపిస్తారని, తాము నివసించే ప్రాంతం, గ్రామాలకు రక్షణ కల్పిస్తారని నమ్ముతారు. పండుగలు, జాతరల ద్వారా సామూహికంగా మొక్కులు చెల్లించుకుంటారు. జంతు బలి, కొబ్బరికాయలు, పువ్వులు, పసుపును సమర్పిస్తారు. క్షేత్రపాలకుడు-పవిత్ర భౌగోళిక ప్రాంత సంరక్షకుడుక్షేత్రపాలకుడు అనే పదానికి అక్షరాలా 'ప్రాంత సంరక్షకుడు' అని అర్థం. ఇది సంస్కృత పదాలైన 'క్షేత్ర' (అంటే ప్రాంతం లేదా క్షేత్రం) 'పాల్' (సంరక్షకుడు) నుంచి వచ్చింది. పవిత్ర ప్రాంతాన్ని, ఆలయం సరిహద్దులను ప్రతికూల శక్తుల నుంచి సురక్షితంగా కాపాడడం ఈయన విధి. ప్రాచీన దేవాలయాల్లో క్షేత్రపాలకుని మందిరాలు ప్రత్యేకంగా ఉంటాయి. దైవత్వం మొదట రక్షిస్తుంది, ఆ తర్వాతే ప్రవేశానికి అనుమతిస్తుందని చెప్తుంటారు. అగరుబత్తీలు వెలిగించడం, ఆవనూనె సమర్పించడంతో పాటు ఆలయం లోపలికి వెళ్లే ముందు మందిర ప్రవేశద్వారం వద్ద ఉండే ద్వార పాలకులు, క్షేత్రపాలకులకు నమస్కరించాలి. ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ.

భాద్రపద బహుళ అమావాస్య నుంచి ఆశ్వయుజ శుద్ధ అష్టమి వరకు తొమ్మిది రోజుల పాటు జరిగిన బతుకమ్మ సంబరాలు దుర్గాష్టమి రోజు జరిగే సద్దుల బతుకమ్మ పండుగతో ముగుస్తాయి. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మకు ఆ పేరెలా వచ్చింది? సద్దుల బతుకమ్మ పండుగ గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం.

### సద్దుల బతుకమ్మ పండుగ ఎప్పుడు?

తెలంగాణలో బతుకమ్మ సంబరాలు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై కొనసాగుతు న్నాయి. మహాలయ అమావాస్య నుంచి దుర్గాష్టమి వరకు కొనసాగే ఈ బతుకమ్మ సంబరాలు అక్టోబర్ 18, ఆదివారం దుర్గాష్టమి రోజు జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలతో ముగుస్తాయి. ఈ సద్దుల బతుకమ్మ రోజు అమ్మవారికి 'సద్దులు' అంటే 5 రకాల నైవేద్యాలు సమర్పిస్తారు కాబట్టి ఈ పండుగకు సద్దుల బతుకమ్మ పండుగ అని పేరు వచ్చింది.



### 9 రోజులు 9 వాయనాలు

ఎంగిలిపూల బతుకమ్మ రోజు నుంచి ప్రతి రోజు రకరకాల పూలను ఒక్కోరోజు ఒక్కో పేరుతో బతుకమ్మను పేర్చుతూ నైవేద్యాలు సమర్పిస్తూ ఆటపాటలతో అమ్మవారిని ఆరాధిస్తున్నారు. ఇలా 8 రోజులు బతుకమ్మను తయారు చేయడం, 8 రకాల నైవేద్యాలు పంచడం, వాయినాలు ఇచ్చి పుచ్చుకోవడం జరుగుతుంది. అనంతరం 9వ రోజు అంటే చివరి రోజు సద్దుల బతుకమ్మ అని పిలుచుకుంటారు. మొదటి 8 రోజుల బతుకమ్మ వేడుకల కంటే ఈ చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగ ఎంతో విశేషంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా చాలా పెద్ద పెద్ద ఆకృతిలో బతుకమ్మలు పేరుస్తారు. అలాగే పసుపుతో తయారు చేసిన గౌరీదేవిని బతుకమ్మ వద్ద ఉంచుతారు.

### ఎంతో ప్రత్యేకం ఈ పర్వదినం!

9 రోజుల పాటు జరుపుకునే ఈ బతుకమ్మ పండుగలో చివరి రోజు ఎంతో ప్రత్యేకం. 9 రోజులుగా పూజాపునస్కారాలతో అలసిన అమ్మవారికి భక్తులు ఘనమైన పాకాలు అంటే వంటకాలు నివేదన చేస్తారు. ఈ రోజున సద్దుల పేరుతో పులగమన్నం, పులిహోర, చిత్రాన్నం, నువ్వుల సద్ది, కొబ్బరి సద్ది, పెరుగన్నం ఇలా రకరకాల సద్దులు చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. అందుకే చివరి రోజు వేడుకను సద్దుల బతుకమ్మ అని పిలుస్తారని పెద్దలు చెబుతారు. దీనినే పెద్ద బతుకమ్మ అని కూడా సంభోదిస్తారు.

### పెద్ద పెద్ద బతుకమ్మలు

మిగిలిన రోజులకంటే అతి పెద్ద బతుకమ్మలను పేర్చుతారు. బతుకమ్మ పండుగ ప్రధానంగా మహిళల పండుగే అయినప్పటికీ, మగవాళ్లు కూడా బతుకమ్మలను పేర్చడంలో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా మగవారంతా పచ్చిక బయళ్ల లోనికి పోయి తంగేడు, గునుగు మొదలగు పూలను భారీగా ఏరుకుని వస్తారు. మగవారంతా పచ్చిక బయళ్ల లోనికి పోయి ఆ తరువాత ఇంటిల్లపాదీ కూర్చు పూలతో బతుకమ్మను తయారు చేస్తారు.

### ఆడపడచుల రాకతో కళలాడే పుట్టిళ్లు

బతుకమ్మ సంబరాల కోసం వివాహమైన ఆడపిల్లలు అత్తవారింటి నుంచి తమ పుట్టింటికి వెళ్తారు. 9 రోజులపాటు ఆడపడుచులు అత్తవారింటి నుంచి పుట్టింటికి వచ్చి బతుకమ్మలు పేర్చుతూ ఆడుతూ పాడుతూ కన్నవారితో, తోటబుట్టిన వారితో ఆనందాలను పంచుకుంటూ బతుకమ్మ పండుగ సంబరాల్లో పాలుపంచుకుంటారు. ఈ సందర్భంగా ఆడపడచుల రాకతో గ్రామాలు సందడిగా సరికొత్త శోభను సంతరించుకుంటాయి.

### బతుకమ్మ నిమజ్జనాలు

ఆడపడుచులు తాము తయారు చేసిన బతుకమ్మలను తమ సమీపంలో ఉన్న నదీజలాల్లో కానీ, నీటికుంటల్లో కానీ నిమజ్జనం చేస్తారు. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ.

### తెలంగాణ సంస్కృతికి ప్రతీక!

సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతుంది. ఇక్కడి ప్రజల జీవన విధానానికి, ఉన్నంతలో కలిసి పంచుకునే ఐక్యతకు బతుకమ్మ పండుగ ప్రత్యక్ష నిదర్శనం. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, తరతరాలుగా వస్తున్న సంప్రదాయపు విలువలకు ప్రతీకగా నిలిచే ఈ పూల పండుగను మనం కూడా ఘనంగా జరుపుకుందాం. మన భావి తరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను భద్రంగా అందిద్దాం.
ఓం శ్రీ గౌరీ దేవ్యై నమః!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## పిల్లలతో దూరం పెరుగుతోందా? - ఇలా సమయం కేటాయిస్తే ప్రాబ్లమ్



ప్రస్తుత రోజుల్లో తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఉదయం లేవడం పిల్లలను రెడీ చేసి స్కూల్?కు పంపించడం, తాము రెడీ అయ్యి ఆఫీసులకు వెళ్లడం.. డైలీ ఇదే ప్రాసెస్. దీంతో పిల్లలతో గడిపే సమయమే ఉండదు. అయితే ఇలాగే ఉంటే పిల్లలకు, పేరెంట్స్‌కి మధ్య దూరం పెరిగిపోతుందంటున్నారు నిపుణులు. ఎందుకంటే పిల్లలు తమకు స్కూల్లో లేదంటే బయట ఎదురైన అనుభవాలు, బాధలను ఎవరితో చెప్పుకోవాలో తెలియక క్రమక్రమంగా లోలోపలే క్రుంగిపోతుంటారని, ఫలితంగా మానసిక సమస్యలు తలెత్తుతాయంటున్నారు. ఇదంతా జరగకుండా ఉండాలంటే ప్రతిరోజూ ఓ నియమం పెట్టుకున్నట్లుగా పిల్లల కోసం కొంచెం సమయం కేటాయించాలని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పిల్లలు హ్యాపీగా ఫీల్? అవడమే కాకుండా, వారి మనసులో మాటలు తెలుసుకుని సమస్యలను సాల్వ్? కూడా చేయొచ్చని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన వివరాలు ఇప్పుడు చూద్దాం. ఇవి చేస్తే మంచిది:
ఉదయం లేచిన వెంటనే ఇల్లు ఊడ్చటం, గిన్నెలు కడగటం, వంట చేయటం, బట్టలు ఉతకటం వంటి పనులల్లోకి వెళ్లకుండా పిల్లలతో పేరెంట్స్? ఓ 5 నిమిషాలు సమయం గడపాలని సూచిస్తున్నారు నిపుణులు. ఈ క్రమంలో పిల్లలు, తల్లిదండ్రులు ఒకరికొకరు గుడ్‌మార్నింగ్ చెప్పుకోవడం, పిల్లలకు ఓ ముద్దూ,ఓ హగ్గూ ఇవ్వడం వంటి వాటిని రోజువారీ అలవాట్లుగా మార్చుకోవాలంటున్నారు. ఫలితంగా పిల్లలు హ్యాపీగా ఫీల్ అవుతారని చెబుతున్నారు. ఇంటి పనులు, వంట పనులు, ఇల్లు శుభ్రం చేయడం వంటి పనుల్లో మీతో పాటు పిల్లలును కూడా భాగం చేయాలని సలహా ఇస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఇద్దరూ కలిసి మరింత ఎక్కువ సమయం గడపచ్చని.. పిల్లలు కూడా పనులు నేర్చుకుంటారని చెబుతున్నారు. వ్యాయామం చేసేటప్పుడు, వాకింగ్/ జాగింగ్‌కి బయటికి వెళ్లేటప్పుడు పిల్లలను కూడా మీ వెంట తీసుకెళ్లాలని చెబుతున్నారు. తద్వారా వారి శరీరానికీ వ్యాయామం అందుతుందని.. ఒకరికొకరు మరింత దగ్గరవ్వచ్చని వివరిస్తు న్నారు. పేరెంట్స్-పిల్లల మధ్య అనుబంధాన్ని పెంచడంలో ఆటలూ కీలక పాత్ర పోషిస్తా యంటున్నారు నిపుణులు. అందుకే "పిల్లలతో ఆటలా.." అనుకోకుండా వీలు చిక్కినప్పుడల్లా వారితో సరదాగా ఆడుకోవడం/వారిని ఆడిం చడం చేయమం టున్నారు. ఆటలంటే ఫిజికల్ యాక్టివిటీకి సంబంధించినవి మాత్రమే కాదని చెస్, లూడో, క్యారమ్స్ వంటి గేమ్స్ కూడా కలిసి ఆడుకోవచ్చని సూచిస్తున్నారు.
ప్రస్తుతం చాలా మంది గార్డెనింగ్?ను తమ రొటీన్?లో భాగం చేసుకున్నారు. అయితే "పిల్లలకెందుకు ఈ పనులు?" అనుకోకుండా వారిని గార్డెనింగ్?లో భాగం చేయమంటున్నారు. అంటే మొక్కలకు నీళ్లు పెట్టడం, పూల తెచ్చడం వంటి చెబితే వారికి మంచి అలవాట్లు అలవడడంతో పాటు ఇద్దరూ కలిసి కాసేపు సమయం గడిపినట్లూ ఉంటుందంటున్నారు.
పిల్లలు స్కూల్? నుంచి రాగానే ట్యూషన్లకు వెళ్లడం, పెద్దలు ఆఫీసుల నుంచి రాగానే పనులు మొదలెట్టడం సహజమే. అయితే వీటితో పాటు తల్లిదండ్రులు, పిల్లలు ఒక దగ్గర కూర్చుని కొద్దిసేపు టైమ్ స్పెండ్ చేసేలా ప్లాన్ చేయాలంటున్నారు. పిల్లలు నిద్రకు ఉపక్రమించే సమయంలో చాలా మంది తల్లిదండ్రులు ఫోన్?తో కాలక్షేపం చేస్తుంటారు. కానీ ఇది సరైంది కాదంటున్నారు. ఫోన్‌ను పక్కకు పెట్టి పిల్లలకు స్లీపింగ్?లో హెల్ప్ చేయాలని, వాళ్లు మంచి నిద్రపోయేలా బెడ్ టైమ్ స్టోరీస్ చెప్పాలని సూచిస్తున్నారు.

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం,
అక్టోబర్ 19, 2026



# పండుగ వేళ తీపి కబురు

- గుండ్లపల్లి--పొత్తూరు డబుల్ రోడ్డుకు మోక్షం
- రూ.11 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- దసరా తర్వాత పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టర్ సుముఖత
- ఫలించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కృషి



**గన్నేరువరం** మండల ప్రజలకు బతుకమ్మ--దసరా పండుగల వేళ రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గుండ్లపల్లి--పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు ఎట్టకేలకు మార్గం సుగమమైంది. అసంపూర్తిగా నిలిచిపోయిన రహదారి పనులను తిరిగి చేపట్టేందుకు ప్రభుత్వం రూ.11 కోట్లు మంజూరు చేయగా, దసరా తర్వాత పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టర్ సుముఖత వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులతో నిలిచిన పనులు గత ప్రభుత్వ హయాంలో బిల్లులు పెండింగ్‌లో పడటంతో కాంట్రాక్టర్ రోడ్డు పనులను అర్థాంతరంగా నిలిపివేశారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి నిర్మాణం పూర్తికాకపోవడంతో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలపై వివిధ రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు, అఖిలపక్ష నాయకులు ఆందోళనలు నిర్వహించారు. నిరాహార దీక్షలు చేపట్టడంతో పాటు నిరసనల సందర్భంగా పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట కూడా చోటుచేసుకుంది. శాసనసభలో ఎమ్మెల్యే గళం రోజురోజుకూ జటిలంగా మారుతున్న ఈ రహదారి సమస్యను మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాసనసభ సమావేశాల్లో ప్రస్తావించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు మిగిలిన పనులను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పట్టుబట్టారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగాల్సి వస్తుందని హెచ్చరించి, రహదారి నిర్మాణం పట్ల తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. రూ.11 కోట్ల నిధుల మంజూరు

ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సప్లిమెంటరీ నోట్ విడుదల చేసి నిధుల మంజూరుకు మార్గం సుగమం చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం రూ.11 కోట్లు మంజూరు చేయడంతో రహదారి నిర్మాణ పనులను తిరిగి చేపట్టేందుకు అవకాశం ఏర్పడింది. దసరా తర్వాత పనులు ప్రారంభం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం, దసరా తర్వాత పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టర్ ముందుకు రావడంతో గుండ్లపల్లి--పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణంపై ప్రజల్లో ఆశలు చిగురించాయి. రహదారి పూర్తయితే ఈ ప్రాంత ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వాహన దారుల ఇబ్బందులు తగ్గనున్నాయి.

ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు శాసనసభలో సమస్యను ప్రస్తావించి, నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రయత్నాలు ఫలించడంతో గన్నేరువరం మండల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# జపాన్‌లో సాయంత్రం సమయంలో ఆహార పదార్థాలపై రాయితీ ఎందుకో తెలుసా

జపాన్ పర్యటనకు వెళ్లే పర్యాటకులు ఆహారం కోసం చేసే ఖర్చును భారీగా తగ్గించుకోవచ్చని ఓ ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సర్ వెల్లడించారు. అక్కడి సూపర్‌మార్కెట్లు, కన్వీనియన్స్ స్టోర్లలో సాయంత్రం వేళ తాజా ఆహార పదార్థాలపై భారీ రాయితీలు లభిస్తాయని తెలిపారు. సరైన సమయంలో కొనుగోలు చేస్తే కొన్ని పదార్థాలను 80 శాతం వరకు తక్కువ ధరకు పొందవచ్చని వివరించారు. జపాన్‌లో తాజా కూరగాయలు, చేపలతో తయారుచేసే ఆహారానికి ప్రాధాన్యం ఉండగా, ఈ పద్ధతి పర్యాటకులకు బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి 20 నిమిషాలకు తగ్గే ధరలు..స్వాతి, ప్రదీప్ అనే ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సర్ల జంట జపాన్‌లోని ఓ సూపర్‌మార్కెట్‌ను సాయంత్రం వేళ సందర్శించి తమ అనుభవాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. మూడు రోజుల పాటు సరిపడే తాజా ఆహార పదార్థాల కోసం కేవలం రూ.1,400 మాత్రమే ఖర్చు చేసినట్లు వారు వెల్లడించారు. సాయంత్రం సమయంలో కొన్ని ఉత్పత్తుల ధరలు ప్రతి 20 నిమిషాలకు తగ్గుతాయని స్వాతి వివరించారు. దుకాణం మూసే సమయం దగ్గరపడే కొద్దీ మరింత రాయితీ లభిస్తుందనే ఆశతో వినియోగదారులు అక్కడ బారులు తీరుతారని తెలిపారు. 80 శాతం వరకు డిస్కౌంట్..సుషీ, కూరగాయలతో కూడిన బెంటో భోజన పెట్టెలు, కేకులు వంటి వివిధ ఆహార పదార్థాలపై ఈ రాయితీలు ఉంటాయి.



అదే రోజు తయారుచేసిన తాజా పదార్థాల ప్యాకెట్లపై ప్రత్యేక రాయితీ స్టిక్కర్లు అతికిస్తారు. సాధారణంగా మొదట 20 శాతం తగ్గింపుతో ప్రారంభమయ్యే రాయితీలు, ఆ తర్వాత 30 శాతం, 50 శాతానికి చేరి, దుకాణం మూసే సమయానికి కొన్ని ఉత్పత్తులపై 80 శాతం వరకు పెరుగుతాయి. మిగిలిపోయిన ఆహారాన్ని పారవేయడానికి అయ్యే ఖర్చు కంటే తక్కువ ధరకు విక్రయించడం సూపర్‌మార్కెట్లకు ప్రయోజనకరంగా ఉండడంతో ఈ విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలుస్తోంది. స్టిక్కర్లను గమనించాలి..జపాన్‌కు వెళ్లే పర్యాటకులు ఈ రాయితీలను గుర్తించేందుకు ప్యాకెట్లపై ఉండే స్టిక్కర్లను జాగ్రత్తగా పరిశీలించాలని స్వాతి సూచించారు. ముఖ్యంగా జపనీస్ భాషలో స్టిక్కర్‌లను గమనించాలని తెలిపారు. వాటి అర్థం సగం ధర అని, అలాంటి గుర్తులు కనిపిస్తే రాయితీ విభాగంలో ఉన్నట్లేనని వివరించారు. కొంతసేపు వేచి చూస్తే మరింత తగ్గింపు లభిస్తుందేమోనని స్థానికుల మాదిరిగానే వినియోగదారులు కూడా స్టిక్కర్లను పరిశీలిస్తూ కొనుగోళ్లు చేయవచ్చని ఆమె పేర్కొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి

- ఆడపడుచులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే




**గన్నేరువరం** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గా నిలిచే బతుకమ్మ వేడుకల్లో మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం పాల్గొని సందడి చేశారు. వివిధ గ్రామాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు హాజరై మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గన్నేరువరం మండల పరిధిలోని గుండ్లపల్లి ఎక్స్‌రోడ్డులో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని మహిళలతో ముచ్చటించారు. అనంతరం జంగపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న దుర్గాదేవి వేడుకలకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత గన్నేరువరం మండల కేంద్రంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. లమానకొండూరు మండలంలోనూ... మానకొం దూరు మండల కేంద్రంలో నిర్వహించిన బతుక మ్మ వేడుకలకు కూడా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం సంతోషకరమన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం వెల్ది సహా పలు గ్రామాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్లేగు వ్యాధిలో అసలు ఎన్ని రకాలు ఉన్నాయి ఈ వ్యాధి ఎలా వస్తుంది

అప్పట్లో.. అంటే.. 14వ శతాబ్దంలో ఐరోపాలో కోట్లాది మంది ప్రాణాలను బలిగొన్న ప్లేగు వ్యాధి ఇప్పటికీ పూర్తిగా అంతరించిపోలేదు. అయితే, ప్రస్తుతం ఈ వ్యాధిని యాంటీబయాటిక్ మందులతో సమర్థవంతంగా నయం చేసే అవకాశం ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం, 1990వ దశకం నుంచి ప్లేగు బారిన పడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్రికా దేశాలకు చెందినవారే. ముఖ్యంగా కాంగో, మడగాస్కర్‌లో కేసులు అధికంగా నమోదయ్యాయి. అమెరికాలోనూ ఏటా సగటున ఏడుగురికి ఈ వ్యాధి సోకుతున్నట్లు అంచనా. అక్కడ గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ కేసులు కనిపిస్తున్నాయి. సైబీరియా ఘటనతో మళ్లీ తెరపైకి.. ఇటీవల సైబీరియాలోని ప్లేగు పరిశోధనా సంస్థలో పనిచేసే ఓ ఉద్యోగిని న్యుమోనియాతో మరణించడం రష్యాలో ఆందోళనకు దారితీసింది. ఆమెకు న్యుమోనిక్ ప్లేగు సోకి మరణించినట్లు కొన్ని వార్తలు వచ్చినప్పటికీ, రష్యా అధికారులు నిర్వహించిన పరీక్షల్లో ప్లేగుకు సంబంధించిన ఆధారాలు లభించలేదని ప్రకటించారు. అయినప్పటికీ ముందుజాగ్రత్త చర్యగా పరిశోధనా సంస్థను తాత్కాలికంగా నిర్బంధించారు. సైబీరియా ప్రాంతంలో వేల సంవత్సరాలుగా ప్లేగు వ్యాధి ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. ఎలుకలు, ఇతర చిన్న క్షీరదాల్లో ఈ బ్యాక్టీరియా సహజంగా వ్యాప్తి చెందుతుంది. వ్యాధి సోకిన జంతువులపై ఉండే ఈగలు మనుషులను కుట్టడం ద్వారా సంక్రమణ జరుగుతుంది. ఈ బ్యాక్టీరియానే కారణం..యెర్సీనియా పెస్టిస్ అనే బ్యాక్టీరియా వల్ల ప్లేగు వ్యాధి వస్తుంది. ఇందులో ప్రధానంగా మూడు రకాలున్నాయి. అత్యంత సాధారణమైన బ్యూబోనిక్ ప్లేగు కారణంగా చంకలు, మెడ, తొడల మధ్య ఉండే శోషరస గ్రంథులు వాపునకు గురై తీవ్ర నొప్పి కలుగుతుంది. అకస్మాత్తుగా అధిక జ్వరం, చలి, తలనొప్పి, పొత్తికడుపు, చేతులు, కాళ్లలో నొప్పులు కూడా కనిపిస్తాయి. న్యుమోనిక్ ప్లేగు ఊపిరితిత్తులకు సోకుతుంది. సెప్టిసీమిక్ ప్లేగు రక్తప్రవాహంలోకి బ్యాక్టీరియా చేరడం వల్ల వస్తుంది. ఈ రెండు రకాల వ్యాధులకు సకాలంలో చికిత్స అందకపోతే ప్రాణాపాయం కలుగుతుంది. బ్యూబోనిక్ ప్లేగుకు చికిత్స చేయకపోతే అది ఇతర తీవ్రమైన రూపాల్లోకి మారే ప్రమాదం ఉంది. ఎలా వ్యాపిస్తుంది..వ్యాధి సోకిన జంతువుల ఈగలు కుట్టడం మాత్రమే కాకుండా, వాటి శరీర ద్రవాలతో ప్రత్యక్షంగా సంబంధం ఏర్పడినా ప్లేగు సంక్రమిస్తుంది. అందువల్ల అనారోగ్యంతో ఉన్న లేదా చనిపోయిన జంతువులను తాకేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. న్యుమోనిక్ ప్లేగు సోకిన వ్యక్తి దగ్గినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా ఇతరులకు వ్యాధి వ్యాపించే అవకాశం ఉన్నప్పటికీ, సాధారణంగా దగ్గరి ముఖాముఖి సంబంధం అవసరం. వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి యాంటీబయాటిక్స్ వాడితే నయం చేయవచ్చు. ఆలస్యం చేస్తే ప్రాణాంతకంగా మారుతుంది. అధిక ప్రమాదం ఉన్న ప్రయోగశాల, ఆరోగ్య సంరక్షణ సిబ్బందికి మాత్రమే ప్లేగు టీకాను ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేస్తోంది. న్యుమోనిక్ ప్లేగును నివారించడంలో టీకా ప్రభావంపై బలమైన ఆధారాలు లేవు. అమెరికాలో ప్రస్తుతం ప్లేగు టీకా అందుబాటులో లేదు.



# పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గించడంలో గుర్రపు స్వారీ ఎంతో మేలు అధ్యయనంలో వెల్లడి

అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షట్జ్ మెడికల్ క్యాంపస్ పరిశోధకులు నిర్వహించిన తాజా అధ్యయనంలో ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. ఆటిజంతోపాటు ఇతర మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లల్లో గుర్రపు స్వారీ, గుర్రాలకు సంబంధించిన ప్రత్యేక కార్యకలాపాలు హైపర్‌యాక్టివిటీని తగ్గించడంలో, భావోద్వేగాలను నియంత్రించడంలో, సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడంలో సహాయపడతాయని పరిశోధకులు గుర్తించారు. కొంతమంది ఆటిజం పిల్లల్లో అధిక చురుకుదనం, చిరాకు, భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం వంటి అంశాలు సవాలుగా మారుతుంటాయి. సాధారణ చికిత్సలు అందరికీ ఒకే విధంగా పనిచేయకపోవడంతో, ప్రత్యామ్నాయ సహాయక విధానాలపై పరిశోధకులు దృష్టి సారిస్తున్నారు. అమెరికా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ మద్దతుతో నిర్వహించిన ఈ అధ్యయనం పీడియాట్రిక్స్ వైద్య జర్నల్‌లో ప్రచురితమైంది. గుర్రపు స్వారీ చేసిన పిల్లలకు ప్రయోజనం..యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షట్జ్ మెడికల్ క్యాంపస్ పరిశోధకులు చేపట్టిన ఈ పరిశోధనలో, చికిత్సలో భాగంగా గుర్రపు స్వారీ చేసిన ఆటిజం పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ గణనీయంగా మెరుగుపడినట్లు వెల్లడైంది. అలాగే గుర్రపు స్వారీ చేయకపోయినా, గుర్రాలతో నేరుగా సంబంధం లేకపోయినా, గుర్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్న పిల్లల్లోనూ కొన్ని సానుకూల మార్పులు కనిపించాయి. ఆటిజంతోపాటు మరో మానసిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పిల్లలను పరిశోధకులు అధ్యయనం చేశారు. ఇందుకోసం పిల్లలను మూడు బృందాలుగా విభజించారు. మొదటి బృందంలోని పిల్లలకు చికిత్సలో భాగంగా గుర్రపు స్వారీ చేయించారు. రెండో బృందంలోని పిల్లలను గుర్రాల శిక్షణ కేంద్రానికి తీసుకెళ్లి, గుర్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొనేలా చేశారు. అయితే వీరికి గుర్రపు స్వారీ చేయించలేదు. గుర్రాలతో నేరుగా మమేకమయ్యే అవకాశమూ కల్పించలేదు. మూడో బృందంలోని పిల్లలను నిరీక్షణ జాబితాలో ఉంచి, అధ్యయన కాలంలో ఈ రెండు విధానాల్లోనూ పాల్గొననివ్వలేదు. గుర్రపు స్వారీ చేసిన పిల్లల్లో హైపర్‌యాక్టివిటీ తగ్గుదల మిగతా రెండు బృందాలతో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా కనిపించింది. అయితే ప్రయోజనాలు గుర్రపు స్వారీ చేసిన పిల్లలకే పరిమితం కాలేదు. గుర్రాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్న రెండు బృందాల పిల్లల్లోనూ, నిరీక్షణ జాబితాలో ఉన్న పిల్లలతో పోలిస్తే చిరాకు తగ్గడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, సామాజికంగా మెలగడం వంటి అంశాల్లో మెరుగుదల కనిపించింది. గుర్రపు స్వారీతోపాటు, గుర్రాలకు సంబంధించిన క్రమబద్ధమైన కార్యకలాపాలు కూడా పిల్లలకు ప్రయోజనం కలిగిస్తాయని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి. పిల్లలు, గుర్రాల మధ్య పరస్పర చర్యలు వారి ప్రవర్తన, భావోద్వేగ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం కల్పిస్తాయని పరిశోధకులు భావిస్తున్నారు. సాధారణ వైద్య చికిత్సా వాతావరణానికి భిన్నంగా ఉండే ఈ అనుభవం పిల్లలపై సానుకూల ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు. యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్‌షట్జ్‌లో మనోరోగ శాస్త్ర విభాగం ప్రొఫెసర్‌గా, చిల్డ్రన్స్ హాస్పిటల్ కొలరాడోలో లైసెన్స్ పొందిన క్లినికల్ సైకాలజిస్ట్‌గా పనిచేస్తున్న రాబిన్ గాబ్రియెల్స్ మాట్లాడుతూ, గుర్రాలు పిల్లలను సహజంగా అంగీకరిస్తాయని, వారి శరీర భాషకు స్పందిస్తాయని వివరించారు. గుర్రాలతో మమేకమయ్యే సమయంలో పిల్లలు తమ శరీర భాషపై శ్రద్ధ పెట్టడం, మరో జీవి స్పందనలను అర్థం చేసుకోవడం, సంభాషణ నైపుణ్యాలను పెంపొందించుకోవడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం వంటి అంశాలను అభ్యసిస్తారు. గుర్రపు స్వారీ చేయాలంటే గుర్రంపై దృష్టి పెట్టడం, సూచనలను పాటించడం, శరీర కదలికలను సమన్వయం చేసుకోవడం అవసరం. ఇవి ఏకాగ్రత, శారీరక నియంత్రణ, ప్రవర్తనా నియంత్రణకు సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు తోడ్పడతాయి. అయితే ఈ ప్రయోజనాలకు కారణమవుతున్న నిర్దిష్ట అంశాలేమిటో తెలుసుకోవడానికి మరింత పరిశోధన అవసరమని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు.



# శాకాంబరీదేవిగా వేయిస్తంభాల రుద్రేశ్వరీదేవి దర్శనం

**హనుమకొండ చౌరస్తా :** చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో శ్రీ రుద్రేశ్వరీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి . 8వ రోజు రుద్రేశ్వరీదేవిని దుర్గాదేవిగా అలంకరించారు. కోన శ్రీకర్ దంపతులు అందించిన వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని శాకాంబరీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. యాగశాలలో శ్రీలక్ష్మీ దుర్గ సరస్వతియుక్త 18 అధ్యాయాలతో మహా చండీయాగం నిర్వహించారు. అనంతరం సద్దుల బతుకమ్మ పల్లకిలో ప్రతిష్ఠించిన రుద్రేశ్వరిదేవిని అశ్వవాహనంపై పల్లకిసేవ నిర్వహించారు. నిత్యాన్నదానంలో భాగంగా మహా ప్రసాద వితరణ, వేలాదిమంది భక్తులు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం స్వీకరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పులి రజినీకాంత్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చొల్లేటి కృష్ణమాచారి, గంగపుత్ర సంఘం నాయకుడు గరిగ అశోక్, ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు పల్లం రమేష్, మాడిశెట్టి వరుణ్ పాల్గొని సేవలందించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి . 8వ రోజు రుద్రేశ్వరీదేవిని దుర్గాదేవిగా అలంకరించారు. శ్రీ రుద్రేశ్వ రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి . 8వ రోజు రుద్రేశ్వరీదేవిని దుర్గాదేవిగా అలంకరించారు.



కోన శ్రీకర్ దంప తులు అందించిన వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని శాకాంబరీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. రజినీకాంత్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చొల్లేటి కృష్ణమాచారి, గంగపుత్ర సంఘం నాయకుడు గరిగ అశోక్, ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు పల్లం రమేష్, మాడిశెట్టి వరుణ్ పాల్గొని సేవలందించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పులి రజినీకాంత్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చొల్లేటి కృష్ణమాచారి, గంగపుత్ర సంఘం నాయకుడు గరిగ అశోక్, ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు పల్లం రమేష్, మాడిశెట్టి వరుణ్ పాల్గొని సేవలందించారు. అధ్యాయాలతో మహా చండీయాగం నిర్వహించారు. అనంతరం సద్దుల బతుకమ్మ పల్లకిలో ప్రతిష్ఠించిన రుద్రేశ్వరిదేవిని అశ్వవాహనంపై పల్లకిసేవ నిర్వహించారు. నిత్యాన్నదానంలో భాగంగా మహా ప్రసాద వితరణ, వేలాదిమంది భక్తులు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం స్వీకరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కోన శ్రీకర్ దంప తులు అందించిన వివిధ రకాల కూరగాయల తో అమ్మవారిని శాకాంబరీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. యాగశాలలో శ్రీలక్ష్మీ దుర్గ సరస్వతియుక్త 18 అధ్యాయాలతో మహా చండీయాగం నిర్వహించారు. అనంతరం సద్దుల బతుకమ్మ పల్లకిలో ప్రతిష్ఠించిన రుద్రే శ్వరిదేవిని అశ్వవాహనంపై పల్లకిసేవ నిర్వహించారు. భక్తులకు దర్శనం కల్పించారు. రజినీకాంత్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చొల్లేటి కృష్ణమాచారి, గంగపుత్ర సంఘం నాయకుడు గరిగ అశోక్, ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు పల్లం రమేష్, మాడిశెట్టి వరుణ్ పాల్గొని సేవలందించారు. నిత్యాన్నదానంలో భాగంగా మహా ప్రసాద వితరణ, వేలాది మంది భక్తులు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం స్వీకరించారు. ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, గంగు మణికంఠ శర్మ, భరత్‌శర్మ వైదిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆలయ ఈవో డి.అనిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# సరస్ మేళా.. ఆత్మవిశ్వాసానికి, ఆర్థిక స్వావలంబనకు వేదిక

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

- గ్రామీణ మహిళా ఉత్పత్తుల సమాహారానికి చిరునామా
- సంప్రదాయ కళలు, చేనేత, హస్తకళలకు చేయూత
- మేళాను సద్వినియోగం చేసుకోండి కళలు, కళాకారులను ప్రోత్సహించండి



**విజయవాడ, అక్టోబర్ 18, 2026 :** జాతీయస్థాయి సరస్ మేళాను ప్రజలు సద్వినియోగం చేసుకొని గ్రామీణ మహిళల ఉత్పత్తులను ప్రోత్సహించి, కొనుగోలు చేయడం ద్వారా వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడాలని, సంప్రదాయ కళలు, చేనేత, హస్తకళలకు చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటనలో కోరారు.
ఈ నెల 31వ తేదీ వరకు విజయవాడ పున్నమి ఘాట్‌లో జరిగే సరస్ మేళా గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళల ప్రతిభకు చిరునామాగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న దాదాపు 600 స్టాళ్లలో ఒక్కో స్టాల్ ఒక్కో నైపుణ్యానికి, ప్రతిభకు ప్రతిరూపమని వివరించారు. 50 లైవ్ ఫుడ్‌కోర్ట్స్ ఆహార ప్రియులకు మధురానుభూతులను పంచుతున్నాయన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ.. ఆంధ్రప్రదేశ్ సెర్ప్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మేళా గ్రామీణ మహిళల నైపుణ్యాలకు, సృజనాత్మకతకు, పారిశ్రామిక సామర్థ్యాలకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు వారి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను ప్రజలకు పరిచయం చేయడానికి, విస్తృత మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఈ మేళా చక్కని వేదికగా నిలుస్తోందని తెలిపారు. ప్రజలు, సందర్శకులు పెద్ద సంఖ్యలో మేళాను సందర్శించి గ్రామీణ మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా వారి జీవనోపాధుల బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. 1999లో ప్రారంభమై అంచెలంచెలుగా ఎదిగి: 1999లో ప్రారంభమైన ఈ కార్యక్రమం క్రమంగా విస్తరించి, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గ్రామీణ ఉత్పత్తిదారులు, చేతివృత్తుల కళాకారులు, హస్తకళాకారులు, మహిళా పారిశ్రామికవేత్తలను ఒకే వేదికపెకి తీసుకువచ్చే ప్రతిష్ఠాత్మక మేళాగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. సరస్ మేళాలో 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి దాదాపు 1,500 మంది మహిళా పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతో ప్రత్యేకతలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలు, సంప్రదాయ దుస్తులు, హస్తకళా వస్తువులు, గృహాలంకరణ ఉత్పత్తులు, చేతితో తయారుచేసిన వస్తువులు, ఆహార పదార్థాలు, గ్రామీణ ఉత్పత్తులు సందర్శకులను ఆకర్షిస్తున్నాయన్నారు. ఒక్కో ప్రాంతానికి చెందిన కళలు, సంప్రదాయాలు, ఉత్పత్తుల వైవిధ్యాన్ని తెలుసుకునే అవకాశంతో పాటు, వాటిని తయారుచేసే మహిళల శ్రమ, నైపుణ్యం, సృజనాత్మకతను గుర్తించే వేదికగా ఈ మేళా నిలుస్తోందని.. మహిళా స్వయం సహాయక సంఘాలు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడానికి, కొత్త మార్కెట్లను చేరుకోవడానికి, వ్యాపార నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఇది దోహదపడుతోందన్నారు. గ్రామీణ మహిళల శ్రమను ప్రోత్సహించండి: విజయవాడలో నిర్వహిస్తున్న జాతీయ సరస్ ఆజీవిక మేళాలో తెలుగు హస్తకళల ప్రతిరూపాలు, ఒడిశా కళాఖండాలు, అస్సాం వెదురు బుట్టలు, సంప్రదాయ ఆభరణాలు, జనపనారతో తయారు చేసిన బ్యాగులు, ఇత్తడి కళాఖండాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయన్నారు. ప్రజలు, కుటుంబాలు, యువత, కొనుగోలుదారులు సందర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. గ్రామీణ మహిళలు ఎంతో శ్రమించి తయారు చేసిన చేనేత వస్త్రాలు, చేతివృత్తుల ఉత్పత్తులు, సంప్రదాయ హస్తకళా వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా వారి నైపుణ్యాలను ప్రోత్సహించడంతో పాటు కుటుంబాల ఆదాయ వృద్ధికి ప్రత్యక్షంగా తోడ్పడవచ్చని పేర్కొన్నారు. స్థానిక, గ్రామీణ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సంప్రదాయ కళలు, చేతివృత్తులను పరిరక్షించడంతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలకు మరిన్ని అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో మేళాను విజయవంతం చేసి, గ్రామీణ మహిళల ఆత్మవిశ్వాసానికి, స్వావలంబనకు బలమైన మద్దతు అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# వేగంగా ప్రాచుర్యం పొందుతున్న ప్లయోమెట్రిక్స్ వ్యాయామం అంటే ఏమిటి ఏం చేయాలి



శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలనుకునేవారిలో ప్లయోమెట్రిక్స్, హై ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ (హెచ్ఐఐటీ) వ్యాయామాలు బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. ఈ రెండు పద్ధతుల్లోనూ అధిక శ్రమ అవసరమవుతుంది. అయితే, ఇవి ఒకే రకమైన వ్యాయామాలు కావు. ప్లయోమెట్రిక్స్‌లో కండరాలు తక్కువ సమయంలో ఎక్కువ శక్తిని ఉత్పత్తి చేసేలా వేగవంతమైన, పేలుడు స్వభావం కలిగిన కదలికలు చేస్తారు. హెచ్ఐఐటీలో మాత్రం కొద్దిసేపు అధిక తీవ్రతతో వ్యాయామం చేసి, ఆ తర్వాత విశ్రాంతి లేదా తక్కువ తీవ్రతతో కూడిన కదలికలు చేస్తారు. వ్యక్తి వయసు, శారీరక సామర్థ్యం, వ్యాయామ అనుభవాన్ని బట్టి ఈ రెండింటిని ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏం చేయాలి..ప్లయోమెట్రిక్స్‌లో బాక్స్ జంప్స్, స్క్వాట్ జంప్స్, ముందుకు దూకడం, గెంతులు, జంపింగ్ లంజెస్, ఔషధ బంతిని వేగంగా విసరడం వంటి వ్యాయామాలు ఉంటాయి. ఇవి కండరాల శక్తి, వేగం, దూకే సామర్థ్యం, దిశను వేగంగా మార్చుకునే నైపుణ్యాన్ని మెరుగుపరచడంలో ఉపయోగపడతాయి. ముఖ్యంగా క్రీడాకారులకు ఈ వ్యాయామాలు ప్రయోజనకరంగా ఉంటాయి. మరో వైపు, హెచ్ఐఐటీ అనేది ఒక నిర్దిష్ట వ్యాయామం కాదు.. వ్యాయామాన్ని చేసే విధానం. ఉదాహరణకు, 30 సెకన్ల పాటు వేగంగా సైక్లింగ్ చేసి, మరో 30 సెకన్లు నెమ్మదిగా సైక్లింగ్ చేయడం హెచ్ఐఐటీకి ఉదాహరణ. ఇందులో పరుగు, సైక్లింగ్, రోయింగ్, శరీర బరువుతో చేసే వ్యాయామాలను చేర్చవచ్చు. ప్లయోమెట్రిక్స్ వ్యాయామాలను కూడా హెచ్ఐఐటీ విధానంలో చేయవచ్చు. హెచ్ఐఐటీ ప్రయోజనం ఎంత.. కేలరీలను ఖర్చు చేసే విషయంలో హెచ్ఐఐటీ సాధారణంగా ఎక్కువ ప్రయోజనం అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, కేవలం కేలరీలను తగ్గించుకోవడమే లక్ష్యంగా ఈ వ్యాయామాలను ఎంచుకోకూడదని సూచిస్తున్నారు. శరీర బలం, గుండె ఆరోగ్యం, కదలికల నాణ్యత, వేగం, శక్తి, మొత్తం శారీరక సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొంటున్నారు. ముఖ్యంగా వ్యాయామం కొత్తగా ప్రారంభించేవారు, వృద్ధులు ముందుగా సరైన పద్ధతిలో కదలికలు చేయడం నేర్చుకోవాలి. స్క్వాట్స్, లంజెస్, చేతులతో చేసే తోసే వ్యాయామాలు, లాగే వ్యాయామాలు, సాధారణ శరీర బరువు వ్యాయామాలు, నడక వంటి వాటితో శారీరక సామర్థ్యానికి పునాది వేసుకోవాలి. తగిన బలం, సమన్వయం, కదలికలపై నియంత్రణ లేకుండా అధిక ప్రభావం కలిగించే జంపింగ్ వ్యాయామాలు చేస్తే కండరాలు, కీళ్లు, ఇతర కణజాలాలపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంటుంది. ప్రారంభకులకు హెచ్ఐఐటీని వారి సామర్థ్యానికి అనుగుణంగా మార్చుకోవడం సాధ్యమవుతుంది. ఈ రెండు పద్ధతుల్లోనూ అధిక శ్రమ అవసరమవుతుంది. అయితే, ఇవి ఒకే రకమైన వ్యాయామాలు కావు. ప్లయోమెట్రిక్స్‌లో కండరాలు తక్కువ సమయంలో ఎక్కువ శక్తిని ఉత్పత్తి చేసేలా వేగవంతమైన, వ్యాయామాన్ని చేసే విధానం. ఉదాహరణకు, 30 సెకన్ల పాటు వేగంగా సైక్లింగ్ చేసి, మరో 30 సెకన్లు నెమ్మదిగా సైక్లింగ్ చేయడం హెచ్ఐఐటీకి ఉదాహరణ. ఇందులో పరుగు, సైక్లింగ్, రోయింగ్, శరీర బరువుతో చేసే వ్యాయామాలను చేర్చవచ్చు. ప్లయోమెట్రిక్స్ వ్యాయామాలను కూడా హెచ్ఐ ఐటీ విధానంలో చేయవచ్చు. హెచ్ఐఐటీ ప్రయోజనం ఎంత.. కేలరీలను ఖర్చు చేసే విషయంలో హెచ్ఐఐటీ సాధారణంగా ఎక్కువ ప్రయోజనం అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, కేవలం కేలరీలను తగ్గించుకోవడమే లక్ష్యంగా ఈ వ్యాయామాలను ఎంచుకోకూడదని సూచిస్తున్నారు. శరీర బలం, గుండె ఆరోగ్యం, కదలికల నాణ్యత, వేగం, శక్తి, మొత్తం శారీరక సామర్థ్యాన్ని మెరుగు పరచుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొంటున్నారు. ముఖ్యంగా వ్యాయామం కొత్తగా ప్రారంభించేవారు, పేలుడు స్వభావం కలిగిన కదలికలు చేస్తారు. హెచ్ఐఐటీలో మాత్రం కొద్దిసేపు అధిక తీవ్రతతో వ్యాయామం చేసి, ఆ తర్వాత విశ్రాంతి లేదా తక్కువ తీవ్రతతో కూడిన కదలికలు చేస్తారు. వ్యక్తి వయసు, శారీరక సామర్థ్యం, వ్యాయామ అనుభవాన్ని బట్టి ఈ రెండింటిని ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏం చేయాలి..ప్లయోమెట్రిక్స్‌లో బాక్స్ జంప్స్, స్క్వాట్ జంప్స్, ముందుకు దూకడం, గెంతులు, జంపింగ్ లంజెస్, ఔషధ బంతిని వేగంగా విసరడం వంటి వ్యాయామా లు ఉంటాయి. ఇవి కండరాల శక్తి, వేగం, దూకే సామర్థ్యం, దిశను వేగంగా మార్చుకునే నైపుణ్యాన్ని మెరుగుపరచడంలో ఉపయోగపడతాయి. ముఖ్యంగా క్రీడాకారులకు ఈ వ్యాయామాలు ప్రయోజనకరంగా ఉంటాయి. వేగంగా నడవడం, సైక్లింగ్, నియంత్రిత శరీర బరువు వ్యాయామాలతో తక్కువ ప్రభావం కలిగిన విధానంలో ప్రారంభి ంచవచ్చు. ప్లయోమెట్రిక్స్‌ను మాత్రం ముందు గా బలం, సమన్వయం, సరైన కదలికలపై పట్టు సాధించిన తర్వాత క్రమంగా చేర్చుకోవాలి. శిక్షణ పొందిన క్రీడాకారులు హెచ్ఐఐటీతో పాటు జంప్స్, గెంతులు వంటి ప్లయోమెట్రిక్ వ్యాయామాలు చేయవచ్చు. అయితే, అలసట పెరిగినప్పుడు దూకిన తర్వాత నేలపై సరిగ్గా దిగలేకపోవడం వల్ల గాయాల ప్రమాదం ఉంటుంది. అందువల్ల వేగం, వ్యాయామ తీవ్రత, పునరావృతాల సంఖ్యను ఒక్కసారిగా పెంచకూడదు. చెబుతున్నారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియలో శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు




**ఏలూరు, అక్టోబర్,18 :** స్థానిక ఎన్నికల ప్రక్రియలో శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సాధారణ పరిశీలకులు మరియు రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీస్, బాయిలర్స్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసుల కార్యదర్శి మిరియాల వెంకట శేషగిరిబాబు అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ లతో కలిసి ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో ఆదివారం వివిధ శాఖల జిల్లా అధికారులతో శేషగిరిబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు శేషగిరిబాబు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఆయా ప్రాంతాలలో అదనపు బలగాలతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో వీడియో చిత్రీకరణతోపాటు, సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. జిలాల్లోని నగరపాలక సంస్థ, పురపాలక సంఘాలలో 130 వార్డులలో ఈనెల 28వ తేదీన పోలింగ్, 30వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి ఎన్నికల సిబ్బందికి మొదటివిడత శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ఈనెల 23 నుండి 25వ తేదీలోగా రెండవ విడత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజల నుండి ఫిర్యాదులు నమోదు పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, ఏలూరు నగరపాలక సంస్థ, నూజివీడు, జంగారెడ్డిగూడెం పురపాలక సంఘాలలో 376 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసారని, వీటిలో 297 సాధారణం కాగా, 46 సమస్యాత్మకం, 33 అతి సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లతో అదనపు భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ డిఆర్ఓ ఎం. ముక్కంటి, జిల్లా పరిషత్ సీఈఓ ఎం. కృష్ణమోహన్, జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు, ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, ఎస్డీసీ దేవకీదేవి, రవాణా శాఖా ఉప కమీషనర్ కరీం ,ఆర్టీఓ శేఖర్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ .భానుప్రతాప్, డిఎస్పీ శ్రావణ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ జెడ్.రమేష్, స్వర్ణగ్రామ,వార్డ్ నోడల్ అధికారి జి.వెంకటనాయుడు, ఎల్డిఎమ్ సత్యనారాయణ, మెప్మా పిడి రాజబాబు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి విశ్వమోహన్ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం షబ్నమ్, గృహ నిర్మాణ శాఖ అధికారి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పోలీసుల చేతికి చిక్కిన 'డిజిటల్ అరెస్ట్' మోసగాళ్లు ఇద్దరు నిందితుల అరెస్టు




**హైదరాబాద్ :** 'డిజిటల్ అరెస్ట్' మోసానికి పాల్పడిన ఇద్దరు నిందితులను హైదరాబాద్ నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ నిందితులు 'మ్యూల్' బ్యాంక్ ఖాతాలను ఏర్పాటు చేయడంలో, మోసపూరిత పద్ధతుల్లో పొందిన నగదును డ్రా చేయడంలో మరియు ఆ డబ్బును వివిధ బ్యాంక్ ఖాతాల్లోకి మళ్లించడం ద్వారా లావాదేవీల జాడను కప్పిపుచ్చడంలో కీలక పాత్ర పోషించారు. అంతేకాకుండా, సైబర్ నేరగాళ్లతో కలిసి ఖుణు (డిజిటల్ కరెన్సీ) లావాదేవీలను నిర్వహించడంలో సహకరించి, అందుకు ప్రతిఫలంగా కమిషన్లు పొందారు. కేసు నమోదు: క్రైమ్ నంబర్ 568/2025; ఐటీ చట్టంలోని సెక్షన్లు 66, 66 మరియు బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్లు 111 318, 319, 336, 338, 340 కింద కేసులు నమోదు చేయబడ్డాయి. అరెస్టు చేసిన నిందితుల వివరాలు:
మహ్మద్ అష్ఫాక్ హుస్సేన్, తండ్రి: ముస్తాక్ హుస్సేన్, వయస్సు: 27 ఏళ్లు, వృత్తి: వ్యాపారం, నివాసం: అమీర్‌పేట, హైదరాబాద్.
అహ్మద్ నజీబ్ ఉద్దీన్, తండ్రి: మహ్మద్ అహ్మద్ ఉద్దీన్, వయస్సు: 27 ఏళ్లు, వృత్తి: వ్యాపారం, నివాసం: అమీర్‌పేట, హైదరాబాద్. సచిన్, నివాసం: బెంగళూరు (పరారీలో ఉన్నాడు). కేసు వివరాలు: 03.03.2025న, 63 ఏళ్ల రిటైర్డ్ ఉద్యోగికి గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వచ్చాయి. వారు తమను తాము ఢిల్లీ పోలీసులు, సీబీఐమరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులమని పరిచయం చేసుకున్నారు. బాధితుడు రూ. 6.8 కోట్ల (?68 మిలియన్లు) మనీ లాండరింగ్ కేసులో నిందితుడిగా ఉన్నాడని నమ్మించి, అతడిని అరెస్టు చేస్తామని బెదిరించారు. తమ మాటలను నిజమని నమ్మించేందుకు, వారు నకిలీ అధికారిక పత్రాలను పంపారు. అంతేకాకుండా, బాధితుడి ఆధార్ వివరాలు మరియు వేలిముద్రలను ఈ నేరంలో దుర్వినియోగం చేశారని అబద్ధపు ఆరోపణలు చేశారు. నిందితులు బాధితుడి వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను సేకరించి, 'వెరిఫికేషన్' (ధృవీకరణ) పేరుతో అతడిని మరియు అతని కుమార్తెను డబ్బు బదిలీ చేసేలా ప్రేరేపించారు. ఆ డబ్బు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికారు. అంతేకాకుండా, వారిని అరెస్టు చేస్తామని బెదిరించి, జాతీయ భద్రత దృష్ట్యా ఈ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా రహస్యంగా ఉంచాలని ఆదేశించారు. వారి మాటలను నమ్మిన బాధితుడు మరియు అతని కుమార్తె మొత్తం 29,17,668/- నగదును బదిలీ చేశారు. డబ్బు తిరిగి రాకపోవడంతో, తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడింది. నిందితుల అరెస్టు: దర్యాప్తులో సేకరించిన సాంకేతిక ఆధారాల మేరకు, 17-10-2026న ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. నారాయణ రెడ్డి మరియు ఆయన బృందం ఇద్దరు నిందితులను---మొహమ్మద్ అష్ఫాక్ హుస్సేన్ మరియు అహ్మద్ నజీబ్ ఉద్దీన్ హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో అదుపులోకి తీసుకున్నారు. వారిని తదుపరి విచారణ నిమిత్తం హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నూ-1 మరియు నూ-2లు, బెంగళూరుకు చెందిన సచిన్ (నూ-3) అనే వ్యక్తితో వాట్సాప్ ద్వారా పరిచయం ఏర్పరుచుకున్నట్లు తేలింది. 'డిజిటల్ అరెస్టు' మోసాల ద్వారా బాధితుల నుంచి సేకరించిన డబ్బును, దర్యాప్తు సంస్థలకు దొరకకుండా ఉండేందుకు, ఒక పథకాన్ని రూపొందించాడు. దీని ప్రకారం, బాధితుల నుంచి వచ్చిన డబ్బును వివిధ బ్యాంక్ ఖాతాల ద్వారా మళ్లించి, 'క్యాష్ డిపాజిట్ మెషీన్ల' ద్వారా నగదును జమ చేసేవారు. ఈ ప్రణాళికలో భాగంగా,నిందితుడు నుంచి బ్యాంక్ ఖాతా వివరాలను సేకరించి కి పంపాడు. ఆ తర్వాత, మోసపూరితంగా పొందిన డబ్బును అందించిన బ్యాంక్ ఖాతాలోకి బదిలీ చేశాడు. సూచనల మేరకు, మరియు ఆ డబ్బును చెక్కుల ద్వారా డ్రా చేసి, ద్వారా వేర్వేరు బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. ఆ తర్వాత, ఆ నగదుతో క్రిప్టోకరెన్సీని కొనుగోలు చేసి, దానిని ఆన్‌లైన్‌లో విక్రయించి తిరిగి భారతీయ రూపాయలుగా మార్చుకున్నాడు. ఈ లావాదేవీలకు సహకరించినందుకు, మరియులకు నుంచి కమీషన్లు అందాయి. అరెస్టు సమయంలో, నిందితులైన మరియువద్ద ఉన్న రెండు ఆపిల్ ఐఫోన్‌లను సైబర్ క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మోసపూరిత కార్యకలాపాలకు సంబంధించి భారతదేశవ్యాప్తంగా సుమారు 16 కేసులు నమోదైనట్లు విచారణలో వెల్లడైంది. అరెస్టు చేసిన నిందితులను హైదరాబాద్‌లోని సంబంధిత కోర్టులో హాజరుపరిచారు. పరారీలో ఉన్న నిందితులను గుర్తించి పట్టుకోవడానికి, ఆర్థిక లావాదేవీలను పరిశీలించడానికి మరియు ఈ మోసంతో సంబంధం ఉన్న ఇతర వ్యక్తుల ప్రమేయాన్ని గుర్తించడానికి తదుపరి విచారణ కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ హైదరాబాద్ సిటీ, సీసీఎస్ డీడీ విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎస్. చైతన్య కుమార్, ఐపీఎస్ గారి మార్గదర్శకత్వంలో, హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఆర్. జి. శివ మారుతి గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది. ఈ బృందంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఎస్.ఐ.లు మోన్‌మోహన్ గౌడ్, జి. శివకుమార్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్-వెస్టిండీస్ 5వ టీ20 రద్దు, సిరీస్ డ్రా!



బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో భారత్-వెస్టిండీస్ మధ్య జరగాల్సిన ఐదో టీ20 మ్యాచ్ అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. భారీ వర్షం కారణంగా మ్యాచ్‌కు పలుమార్లు అంతరాయం ఏర్పడింది. చివరకు వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు.మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ వేగంగా పరుగులు సాధించింది. వర్షం కారణంగా ఆట నిలిచే సమయానికి భారత జట్టు 7.4 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. ఆ తర్వాత వెస్టిండీస్ బ్యాటింగ్‌కు దిగాల్సి ఉన్నప్పటికీ వర్షం కారణంగా ఆ అవకాశం రాలేదు.మ్యాచ్ ప్రారంభమైన సమయంలో భారత బ్యాటర్లు దూకుడుగా ఆడారు. తొలి ఓవర్లలోనే భారత్ వేగంగా పరుగులు సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 2.5 ఓవర్లలోనే 50 పరుగుల మార్క్ చేరుకుంది. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున నమోదైన అత్యంత వేగవంతమైన జట్టు అర్ధశతకాల జాబితాలో ఇది కూడా చోటు సంపాదించింది. భారత బ్యాటింగ్‌లో మరో ఆసక్తికరమైన రికార్డు కూడా నమోదైంది. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి ఓవర్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్ల జాబితాలో అభిషేక్ శర్మ (ూాఎష్ట్రఅంష్ట్రవని ాష్ట్రుతీము) 15 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. 2026లో అతడి సిక్సర్ల సంఖ్య 70కి చేరింది. దీంతో ఒక క్యాలెండర్ ఇయర్‌లో టీ20ల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాటర్‌గా తన రికార్డును మరింత బలపరిచాడు.అయితే భారత ఇన్నింగ్స్‌కు వర్షం బ్రేక్ వేసింది. ఆట తిరిగి ప్రారంభమయ్యే పరిస్థితి కనిపించకపోవడంతో అంపైర్లు మ్యాచ్ నిర్వహణపై తుది నిర్ణయం తీసుకున్నారు. ఓవర్ల కోతకు సమయం కూడా ముందే నిర్ణయించారు. రాత్రి 7:45 గంటల ూ నుంచి ఓవర్లు తగ్గుతాయని అంపైర్లు ధృవీకరించారు. ఐదు ఓవర్ల మ్యాచ్ నిర్వహించేందుకు చివరి కటాఫ్ సమయం రాత్రి 9:41 గంటలు ూగా ఉంది.అయినా బెంగళరులో వర్షం తగ్గలేదు. గ్రౌండ్ పరిస్థితులు ఆటకు అనుకూలంగా మారకపోవడంతో చివరకు మ్యాచ్‌ను రద్దు చేశారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ఇరు జట్ల కెప్టెన్లు చేతులు కలుపుకున్నారు.దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ 2-2తో డ్రాగా ముగిసింది. సిరీస్‌లో భారత్ రెండు మ్యాచ్‌లు గెలవగా, వెస్టిండీస్ కూడా రెండు విజయాలు సాధించింది. నిర్ణయాత్మక ఐదో మ్యాచ్‌పై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నప్పటికీ, చివరకు బెంగళూరులో వర్షమే చివరి మాట చెప్పింది.

# ఆ నలుగురు సీనియర్ ఆటగాళ్లకు బీసీసీఐ షాక్..




న్యూజిలాండ్ పర్యటన కోసం బీసీసీఐ వన్డే, టెస్టు జట్లను ప్రకటించింది. టీ20 జట్టును అంతకుముందే వెల్లడించింది. ఈ ఎంపికల్లో కొందరు సీనియర్ ఆటగాళ్లకు వన్డే జట్టులో చోటు దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మహమ్మద్ షమీ, రవీంద్ర జడేజా, యుజ్వేంద్ర చాహల్, భువనేశ్వర్ కుమార్ విషయంలో అభిమానులు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. వచ్చే ఏడాది జరగనున్న 2027 వన్డే ప్రపంచకప్‌కు భారత జట్టును సిద్ధం చేసే క్రమంలో ఈ ఎంపికలు కీలకంగా మారవచ్చు. అయితే జట్టులో చోటు దక్కలేదని ఆటగాళ్ల కెరీర్ ముగిసిపోయిందని ఇప్పుడే చెప్పలేం. వారి ఫిట్‌నెస్, ప్రదర్శన, భవిష్యత్తులో జరిగే ఎంపికలపై అవకాశాలు ఆధారపడి ఉంటాయి.భారత జట్టు తరఫున కీలక మ్యాచ్‌ల్లో అద్భుతంగా బౌలింగ్ చేసిన మహమ్మద్ షమీకి న్యూజిలాండ్ పర్యటన కోసం ప్రకటించిన వన్డే, టెస్టు జట్లలో చోటు దక్కలేదు. 2023 వన్డే ప్రపంచకప్‌లో షమీ అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిం చాడు. ఆ టోర్నీలో కేవలం ఏడు మ్యాచ్‌ల్లోనే 24 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచాడు. తాజా ఎంపికలకు ముందు రంజీ ట్రోఫీ తొలి రౌండ్‌లో ఐదు వికెట్లు తీసినట్లు వచ్చిన నివేదికలు కూడా అతడి ఫామ్‌పై చర్చకు కారణమయ్యాయి. అయినప్పటికీ న్యూజిలాండ్ పర్యటనకు అతడిని ఎంపిక చేయలేదు. వయసు, ఫిట్‌నెస్, బౌలింగ్ సామర్థ్యం, భవిష్యత్తు ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని సెలెక్టర్లు నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. అయితే షమీ 2027 ప్రపంచకప్ ప్రణాళికల్లో లేడని బీసీసీఐ అధికారికంగా ప్రకటించలేదు.టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో అవకాశం దక్కలేదు. దీంతో అతడి వన్డే భవిష్యత్తుపై చర్చ మొదలైంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. మూడు విభాగాల్లోనూ జట్టుకు ఉపయోగపడే ఆటగాడిగా జడేజాకు గుర్తింపు ఉంది. అయినా తాజా వన్డే ఎంపికల్లో అక్షర్ పటేల్, నమన ధీర్ వంటి ఆటగాళ్లకు చోటు కల్పించారు. అయితే జడేజాను పూర్తిగా పక్కన పెట్టారని భావించడం సరికాదు. బీసీసీఐ ప్రకటించిన టెస్టు జట్టులో అతడికి స్థానం లభించింది. అంటే ప్రస్తుతం వన్డే ప్రణాళికల్లో అతడికి అవకాశం ఇవ్వకపోయినా, టెస్టు ఫార్మాట్‌లో మాత్రం జట్టు ప్రణాళికల్లో కొనసాగుతున్నాడు. 2027 ప్రపంచకప్‌కు ముందు జరిగే మ్యాచ్‌ల్లో ఆటగాళ్ల ప్రదర్శనను బట్టి పరిస్థితులు మారే అవకాశం ఉంది.

భారత స్పిన్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ కూడా న్యూజిలాండ్ పర్యటన కోసం ప్రకటించిన జట్లలో చోటు దక్కించుకోలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో చాహల్ తన లెగ్ స్పిన్‌తో ఎన్నోసార్లు ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. మధ్య ఓవర్లలో వికెట్లు తీసే సామర్థ్యం అతడి ప్రత్యేకత. అయితే ఇప్పుడు జట్టులో స్పిన్ బౌలింగ్‌కు పోటీ పెరిగింది. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, ఇతర స్పిన్నర్లు సెలెక్టర్ల పరిశీలనలో ఉన్నారు. చాహల్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌కు వీడ్కోలు పలికినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో అతడి అంతర్జాతీయ భవిష్యత్తుపై మరింత చర్చ జరుగుతోంది. అయినా ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌కు దూరమవడం అంటే వన్డేలు, టీ20లకు కూడా వీడ్కోలు పలికినట్లుకాదు. చాహల్ మళ్లీ జట్టులోకి రావాలంటే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తన ఫామ్‌ను నిరూపించుకోవాల్సి ఉంటుంది.టీ20ల్లో అవకాశం రావడం సానుకూల పరిణామమే అయినా, వన్డేల్లో చోటు దక్కాలంటే ఆ ఫార్మాట్‌కు అవసరమైన ప్రదర్శనతో సెలెక్టర్లను ఆకట్టుకోవాలి.

## కోహ్లీ కంటే ఖతర్నాక్ ప్లేయర్స్.. కట్‌చేస్తే.. బ్యాడ్‌లక్‌తో టీమిండియాకు దూరమైన ముగ్గురు..!




కుడిచేతి వాటం బ్యాటర్ విరాట్ కోహ్లీ (ఎఱతీఞ ఖశీప్రశ్రీఱ) భారత క్రికెట్ చరిత్రలో గొప్ప ఆటగాళ్లలో ఒకడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో పాటు నిలకడైన ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అందుకే ఎంతో మంది యువ క్రికెటర్లకు విరాట్ కోహ్లీలా ఉన్నత స్థాయికి చేరుకోవాలనే కల ఉంటుంది. అయితే ఒకప్పుడు ముగ్గురు భారత ఆటగాళ్లను విరాట్ కోహ్లీ కంటే కూడా ఎక్కువ ప్రతిభావంతులుగా భావించేవారు. కానీ అంతర్జాతీయ క్రికెట్‌లో తమ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో నిరూపించుకోలేకపోవడంతో జట్టులో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోలేకపోయారు. ఇంతకీ ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరో తెలుసుకుందాం.మనీష్ పాండే..2009లో ఐపీఎల్‌లో సెంచరీ చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచిన మనీష్ పాండే .. కెరీర్ ఆరంభంలోనే తన బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. 2016లో సిడ్నీలో ఆస్ట్రేలియాతో గిన వన్డేలో అజేయంగా 104 పరుగులు చేసి భారత్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. ఆ ఇన్నింగ్స్‌తో తన ప్రతిభను మరోసారి చాటుకున్నాడు. అయితే నిలకడ లేకపోవడం, స్ట్రైక్ రేట్ వంటి అంశాలు అతడి కెరీర్‌పై ప్రభావం చూపాయి. దీంతో జట్టులో తన స్థానాన్ని శాశ్వతం సుకోలేకపోయాడు. తరచూ జట్టులోకి రావడం, బయటకు వెళ్లడం జరుగుతూ వచ్చింది.బెంగాల్‌కు చెందిన బ్యాటర్ మనోజ్ తివారీ (ఖీఅశీయ ాఅఖుతీఎ)ను ఒకప్పుడు కెవిన్ పీటర్సన్ వంటి స్టార్ ఆటగాళ్లతో పోల్చేవారు. దేశవాళీ క్రికెట్‌లో తన జట్టు తరఫున ఎన్నో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. దీంతో అతడిని విరాట్ కోహ్లీ కంటే కూడా ప్రమాదకరమైన బ్యాటర్‌గా కొందరు భావించేవారు. అయితే గాయాలు, జట్టులో చోటు కోసం తీవ్ర పోటీ కారణంగా మనోజ్ తివారీ అంతర్జాతీయ క్రికెట్‌లో ఆశించిన స్థాయికి చేరుకోలేకపోయాడు. అతడిపై ఉన్న అంచనాలకు తగ్గట్టుగా సుదీర్ఘ కెరీర్‌ను కొనసాగించలేకపోయాడు.సౌరభ్ తివారీ..ఈ జాబితాలో చివరి పేరు జార్ఖండ్‌కు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ సౌరభ్ తివారీ (ఘుబతీఘఎష్ట్ర ాఅఖుతీఎ). పొడవాటి జుట్టు, బలమైన శరీరాకృతి, భారీ సిక్సర్లు కొట్టే సామర్థ్యంతో అతడిని 'ఎంఎస్ ధోనీ క్లోన్', 'జూనియర్ ధోనీ' అని పిలిచేవారు. 2008లో విరాట్ కోహ్లీ నాయకత్వంలోని భారత అండర్-19 జట్టులో సౌరభ్ తివారీ భాగంగా ఉన్నాడు.

# సింగిల్ ఛార్జ్‌పై 440 కి.మీ. మైలేజ్.. అదిరిపోయే ఎలక్ట్రిక్ కారు విడుదల!




స్కోడా భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ కార్ల కంపెనీలలో ఒకటి. వారి కార్లు చాలా ప్రజాదరణ పొందాయి. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ కార్లకు భారీ డిమాండ్ ఉంది. దీనిని అనుసరించి, ప్రముఖ కార్ల కంపెనీలు పూర్తిగా ఎలక్ట్రిక్ కార్ల తయారీ రంగంలోకి ప్రవేశించాయిస్కోడా కొత్త ఎలక్ట్రిక్ కారు:

ఈ పరిస్థితుల్లో స్కోడా తన కొత్త ఎలక్ట్రిక్ కారు అయిన ఎపిక్ స్పోర్ట్‌లైన్‌ను యూరోపియన్ మార్కెట్‌లో విడుదల చేసింది. ఇది ఒక కాంపాక్ట్ ూఖఎ. దీని టాప్ వేరియంట్ అయిన 55 ుఔజ, 208 హార్స్‌పవర్‌తో విడుదల చేసింది. ఈ కారును టూ-వీల్ డ్రైవ్ కారుగా విడుదల చేశారు.బ్యాటరీ వేరియంట్:

దీని ప్రారంభ వేరియంట్‌ను 38.5 ుఔష్ట్ర బ్యాటరీతో పరిచయం చేశారు. దీని టాప్ వేరియంట్‌ను 55 ుఔష్ట్ర బ్యాటరీ వేరియంట్‌గా పరిచయం చేశారు. మొదటి వేరియంట్‌లో ూఖీ బ్యాటరీని అమర్చారు. రెండవ వేరియంట్‌లో చీవీజ బ్యాటరీని అమర్చారు. మొదటి వేరియంట్‌ను 133 హెచ్‌పి హార్స్‌పవర్‌తో పరిచయం చేశారు. రెండవ వేరియంట్‌ను 208 హెచ్‌పి హార్స్‌పవర్‌తో పరిచయం చేశారు. మొదటి వేరియంట్‌లో 267 ఎన్‌ఎమ్ టార్క్ ఉండగా, రెండవ వేరియంట్‌లో 290 ఎన్‌ఎమ్ టార్క్ ఉంది.440 కి.మీ. మైలేజ్:38.5 ుఔష్ట్ర బ్యాటరీతో కూడిన వేరియంట్ ఒకే ఛార్జ్‌పై 310 కిలోమీటర్ల వరకు మైలేజీని అందిస్తుంది. టాప్ వేరియంట్ ఒకే ఛార్జ్‌పై 440 కిలోమీటర్ల వరకు మైలేజీని అందిస్తుంది. టాప్ఒకే ఛార్జ్‌పై 440 కిలోమీటర్ల వరకు మైలేజీని వేరియంట్ 7.1 సెకన్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు. ణజ ఛార్జింగ్‌లో, మొదటి వేరియంట్ 23 నిమిషాల్లో, టాప్ వేరియంట్ 24 నిమిషాల్లో 80 శాతానికి ఛార్జ్ అవుతుంది.సౌకర్యాలు:ఈ రెండు వేరియంట్లను ఆటోమేటిక్ వేరియంట్లుగా పరిచయం చేశారు. ఈ రెండు వేరియంట్లు గరిష్టంగా గంటకు 160 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలవు. ఈ కారు 4,171 మిమీ పొడవు, 1,798 మిమీ వెడల్పు, 1,581 మిమీ ఎత్తు కలిగి ఉంది. ఈ కారును 5-సీటర్ కారుగా పరిచయం చేశారు. దీనికి 475-లీటర్ల ట్రంక్ ఉంది. ఈ కారుకు 19-అంగుళాల అల్లాయ్ వీల్స్ అమర్చారు. దీనికి ఎల్ఈడీ లైట్లు అమర్చారు. ఈ కారులో 360-డిగ్రీ కెమెరా సిస్టమ్, 10-స్పీకర్ల కాంటన్ ఆడియో సిస్టమ్, రిమోట్ పార్కింగ్, రివర్స్ అసిస్ట్ ఉన్నాయి. ఈ కారును భారత మార్కెట్లో ఎప్పుడు విడుదల చేస్తారనే దానిపై ఇంకా సమాచారం లేదు.

# ఇంటర్నెట్ మార్కెట్‌లో గుత్తాధిపత్యం.. శాటిలైట్ సేవలతో ధరలు దిగొస్తాయా?




హైదరాబాద్ శివారులోని ఓ చిన్న పట్టణంలో ఆఫీస్ బ్రాడ్‌బ్యాండ్ తరచూ మొరాయిస్తుండటంతో, డెడ్‌లైన్ ఒత్తిడిలో మొబైల్ హాట్‌స్పాట్, పొరుగింటి వైఫైపై ఆధారపడాల్సిన పరిస్థితి ఒక వినియోగదారుడికి ఎదురైంది. ప్రతినెలా బిల్లు కట్టి ఫిర్యాదు చేయడం, సమస్య పరిష్కారం కోసం ఎదురుచూడటం అక్కడి వినియోగదారులకు పరిపాటిగా మారింది. దేశవ్యాప్తంగా బ్రాడ్‌బ్యాండ్ విస్తరణ రికార్డు స్థాయిలో సాగుతున్న వేళ, క్షేత్రస్థాయిలో నాణ్యత మాత్రం ఇలాంటి సమస్యల నడుమ కొట్టుమిట్టాడుతోంది.ఆగస్టు 2026 అధికారిక నివేదిక ప్రకారం, దేశంలో మొత్తం బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ల సంఖ్య 1.1 బిలియన్లకు (1,101.21 మిలియన్లు) చేరింది. అయితే ఈ మార్కెట్లో దాదాపు 84 శాతం వాటా రెండు ప్రధాన సంస్థల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉంది. జియో 538.03 మిలియన్ల (48.86%) కనెక్షన్లతో మొదటి స్థానంలో నిలవగా, ఎయిర్‌టెల్ 386.39 మిలియన్ల (35.09%) కనెక్షన్లతో రెండో స్థానంలో ఉంది. మిగిలిన వాటాలో వీఐ 130.88 మిలియన్లు, బీఎస్ఎన్ఎల్ 27.82 మిలియన్లు, ఏసీటీ 2.48 మిలియన్ల కనెక్షన్లను కలిగి ఉన్నాయి.ఈ ఆధిపత్యం నడుమ శాటిలైట్ ఇంటర్నెట్ ప్రవేశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. స్టార్‌లింక్ జూన్ 2025లోనే జీఎంపీసీఎస్ లైసెన్స్, జూలై 2025లో ఇన్-స్పేస్ అనుమతులు సాధించినప్పటికీ, వాణిజ్య సేవలు ప్రారంభించడానికి అవసరమైన భద్రతా అనుమతులు, స్పెక్ట్రమ్ కేటాయింపుల దశలోనే నిలిచిపోయింది. వన్‌వెబ్, జియో శాటిలైట్ విభాగాలు సైతం ఇదే అనుమతుల ప్రక్రియను ఎదుర్కొంటున్నాయి. నిబంధనల అమలు నిష్పాక్షికంగా ఉందని ప్రభుత్వం చెబుతుండగా, మార్కెట్ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఎలాన్ మస్క్ ఆరోపిస్తున్నారు. శాటిలైట్ నెట్‌వర్క్‌ల భద్రత అంశాలు క్షేత్రస్థాయిలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.అండమాన్ నికోబార్ దీవుల్లో డ్రగ్స్ వేటలో, మణిపూర్‌లో మిలిటెంట్ల వద్ద అనధికార స్టార్‌లింక్ టెర్మినల్స్ పట్టుబడ్డాయి. అంతర్జాతీయంగా అమెజాన్ అక్రమ గనుల తవ్వకాలు, మయన్మార్ స్కామ్ కేంద్రాలు, ఉక్రెయిన్‌లో రష్యా సైనిక బలగాల వద్ద కూడా ఈ పరికరాలు కనిపించాయి. సంస్థ నిబంధనలను ఉల్లంఘించిన వేలాది టెర్మినళ్లను నిలిపివేసినప్పటికీ, స్థానిక నిఘా వ్యవస్థల పర్యవేక్షణకు చిక్కకుండా పనిచేసే స్వభావం వీటికి ఉండటంతో నియంత్రణ పెద్ద సవాలుగా మారింది.దేశంలో ఫైబర్, 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ విస్తరించిన ప్రాంతాల్లో కొత్త శాటిలైట్ సంస్థల రాక వల్ల నెలవారీ ధరలు తగ్గే అవకాశం తక్కువగానే కనిపిస్తోంది. జియో, ఎయిర్‌టెల్ 300 ఎంబీపీఎస్ వేగంతో కూడిన ఫైబర్

# బిగ్ బ్రేకింగ్.. కొత్త వడ్డీ రేట్లు ప్రకటించిన ఆర్బీఐ..

వడ్డీ రేట్లపై ఆర్బీఐ బిగ్ అనౌన్స్‌మెంట్ చేసింది. వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 5.50 శాతానికి చేర్చింది. అక్టోబర్ 5వ తేదీ నుంచి 7వ తేదీన ఆర్బీఐ ద్రవ్య విధాన పరపతి సమావేశాలు నిర్వహించారు. ఈ మీటింగ్‌లో రెపో రేట్లపై చర్చించిన అనంతరం ఈ ప్రకటన జారీ చేశారు. వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచనుందని గత కొద్ది కాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. పలు ఏజెన్సీలు, బిజినెస్ అనలిస్టులు కూడా రెపో రేటు పెంచే అవకాశముందని అంచనాలు వేశారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుండటం, ఆర్థిక వ్యవస్థపై ఎల్‌నినో ప్రభావం క్రమంలో ఆర్బీఐ వడ్డీ రేట్లను ఎలా ఉంచుతుందనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. దీంతో ఆర్బీఐ ప్రకటన కోసం ఎదురుచూశారు. ఇప్పుడు ఎట్టకేలకు ఆర్బీఐ నుంచి ప్రకటన వచ్చింది. ఊహించినదే జరిగింది..ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచనుందని గత కొద్ది రోజులుగా వార్తలు




వస్తున్నాయి. ఇప్పుడు అందరూ అనుకున్నదే జరిగింది. వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచుతున్నట్లు ప్రకటించింది. ఆర్బీఐ ప్రకటనతో స?క్ మార్కెట్లు కుప్పకూలాయి. 400 పాయింట్లకు పైగా నష్టంతో సెన్సెక్స్ కొనసాగుతుండగా.. నిఫ్టీ 170 పాయింట్లకుపైగా నష్టంతో కొనసాగుతోంది. రూపాయి మారకపు విలువ 10 పైసలు క్షీణించింది. రెపో రేరటు పెంపుతో ఈఎంఐలు కడుతున్నవారిపై భారం పడనుంది. ఫ్లోటింగ్ వడ్డీ రేటు ప్రకారం లోన్లు తీసుకున్నవారికి ఈఎంఐలు పెరగనున్నాయి. అలాగే కొత్తగా లోన్లు తీసుకోవాలన్నా అధిక వడ్డీ రేట్లు పడతాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసినవారికి, కొత్త ఎఫ్‌డీ చేసేవారికి మాత్రం దీని వల్ల లాభం జరగనుంది. వడ్డీ రేట్లు పెరగడం వల్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ల వల్ల అధిక ఆదాయం లభిస్తుంది. కొంతమందికి నష్టం జరగనుండగా.. మరికొంతమందికి రెపో రేటు పెంపు వల్ల లాభం జరగనుందని చెప్పవచ్చు.మరింత పెరుగుతాయా..?

అయితే ఆర్బీఐ రెపో రేటును రానున్న రోజుల్లో మరింత పెంచే అవకాశముందని తెలుస్తోంది. విడతల వారీగా వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచనుందని సమాచారం. వచ్చే సమావేశంలో మరో 25 బేసిస్ పాయింట్లు పెంచే ఛాన్స్ ఉండగా.. విడతల వారీగా 125 బేసిస్ పాయింట్ల మేర పెంచనుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 2023లో ఆర్బీ వడ్డీ రేట్లను పెంచగా.. 2025లో తగ్గించింది. మూడేళ్ల తర్వాత ఇప్పుడు ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచింది.




## పెళ్లి కాకున్నా బిడ్డ కావాలనుంది! అనుపమ బోల్డ్ కామెంట్స్

'క్రేజీ కళ్యాణం' సినిమా విశేషాలను పంచుకునే క్రమంలో అనుపమ పరమేశ్వరన్ చేసిన కొన్ని కామెంట్స్ ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సమాజంలో వివాహం, కుటుంబ బంధాలు, మహిళల పాత్రపై ఉన్న మూస ధోరణులను ప్రశ్నిస్తూ అనుపమ కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడారు. పెళ్లి చేసుకోకపోయినా ఫర్వాలేదు, పిల్లల్ని కనండి అని నరేశ్ గతంలో చెప్పిన మాటను సమర్థిస్తూ.. తన అమ్మ కూడా తనతో ఇదే చెబుతుందని అనుపమ చెప్పడం ఇప్పుడు తెలుగు టూ స్టేట్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది. అంతేకాదు అనుపమ తనకు పెళ్లికి ముందే ఒక బిడ్డ కావాలనే కోరిక ఉండేదని.. చెప్పుకొచ్చింది. భవిష్యత్తులో తనకు అసలు పెళ్లవుతుందో లేదో తనకే స్పష్టత లేదని.. కానీ, ఒక పాపనో బాబునో పెంచుకోవాలనే కోరిక మాత్రం బలంగా ఉందంటూ చెప్పుకొచ్చింది. అందుకోసం అడాప్షన్ ద్వారానో లేదా ఐవీఎఫ్ ఆప్షన్స్ ఉన్నాయి కదా. అంటూ.. నిర్మొహమాటంగా మాట్లాడేసింది. దాంపత్య జీవితంలో భార్యాభర్తల సమానత్వం గురించి కూడా అనుపమ మాట్లాడింది. పెళ్లి చేసుకునేది ఉచితంగా వచ్చే పనిమనిషి కోసం కాదని.. ఆడపిల్లల నిర్మొహమాటంగా మాట్లాడేసింది. దాంపత్య జీవితంలో భార్యాభర్తల సమానత్వం గురించి కూడా అనుపమ మాట్లాడింది. పెళ్లి చేసుకునేది ఉచితంగా వచ్చే పనిమనిషి కోసం కాదని.బయటకు వెళ్లి అలిసిపోయి ఇంటికి వచ్చాక మహిళనిర్మొహమాటంగా మాట్లాడేసింది. దాంపత్య జీవితంలో భార్యాభర్తల సమానత్వం గురించి కూడా అనుపమ మాట్లాడింది. పెళ్లి చేసుకునేది ఉచితంగా వచ్చే పనిమనిషి కోసం కాదని. ఒక్కతే వంటింట్లోకి వెళ్లి వంట చేయాల్సి రావడం, పురుషులు విశ్రాంతి తీసుకోవడం సరైన పద్ధతి కాదంటూ చెప్పుకొచ్చింది. ఇంట్లో పనులను ఇద్దరూ సమానంగా పంచుకోవాలి. కనీసం ఆమెకు తోడుగా నిలిచే పార్టనర్ ఉండాలంటూ.. తన ఆలోచనలను కుండబద్దలు కొట్టినట్టుగా అందరితో పంచుకుంది ఈ హీరోయిన్.



## బాడీ షేమింగ్‌తో ఎన్నో ఇబ్బందులు

సినిమా ఇండస్ట్రీలో అందం, ఫిట్‌నెస్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా హీరోయిన్లు తమ శరీరాకృతిపై ఎన్నో విమర్శలు ఎదుర్కొంటుంటారు. ఎంత మంచి నటన కనబరిచినా.. కొందరు మాత్రం వారి రూపాన్ని ఆధారంగా చేసుకుని ట్రోలింగ్ చేస్తుంటారు. అలాంటి అనుభవాలను ఎదుర్కొన్న నటీమణుల్లో మలయాళ బ్యూటీ మంజిమా మోహన్ కూడా ఒకరు. తక్కువ సినిమాలతోనే ప్రేక్షకులకు దగ్గరైన ఈ అందాల భామ.. ఒకప్పుడు తన నటనతో గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఇప్పుడు ఆమె సినిమాలకు దూరంగా ఉండటం, బాడీ షేమింగ్‌పై గతంలో చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశంగా మారుతున్నాయి. మంజిమా మోహన్ బాలనటిగా తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత హీరోయిన్‌గా మారి మలయాళం, తమిళ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అక్కినేని నాగచైతన్య హీరోగా నటించిన 'సాహసం శ్వాసగా సాగిపో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రంలో లీలా పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా చైతన్యతో ఆమె కెమిస్ట్రీకి మంచి గుర్తింపు లభించింది.అనంతరం నందమూరి బాలకృష్ణ నటించిన 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంలో నారా భువనేశ్వరి పాత్రలో కనిపించింది. మరోవైపు తమిళ నటుడు విష్ణు విశాల్ నటించిన 'ఎఫ్ఐఆర్' సినిమాలోనూ కీలక పాత్ర పోషించింది. ఇలా భాషతో సంబంధం లేకుండా విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించింది. వ్యక్తిగత జీవితంలోనూ మంజిమా మోహన్ వార్తల్లో నిలిచింది. తమిళ నటుడు గౌతమ్ కార్తీక్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. కొంతకాలం ప్రేమలో ఉన్న ఈ జంట 2022 నవంబర్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. వీరి పెళ్లి వార్త అప్పట్లో సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. సినిమాల్లో నటించేటప్పుడు హీరోయిన్ల రూపం, బరువు గురించి

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక.. ఇంద్రకీలాద్రిపై సందడి



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నటి రష్మిక మందన్న నటించిన రణబాలి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవలే థియేటర్లలోకి వచ్చిన రణబాలి సినిమా పాజిటివ్ టాక్ తో దూసుకుపోతుంది. కాగా తాజాగా విజయ్ దేవరకొండ, రష్మిక దంపతులు విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఈ జంటను చూసేందుకు అభిమానులు ఆసక్తి చూపించారు. తమ అభిమాన తారలతో ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు భక్తులు, అభిమానులు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయానికి చేరుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం అందజేశారు. అమ్మవారి తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. విజయ్, రష్మిక ఆలయానికి వచ్చిన విషయం తెలుసుకున్న అభిమానులు వారిని చూసేందుకు పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చారు.విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నలను ఒకేచోట చూసిన అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. వారితో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ప్రయత్నించారు. దీంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. ఈ జంటకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలోనూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి నటించడం అభిమానులకు ఎప్పుడూ ప్రత్యేక ఆసక్తిని కలిగిస్తుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన చిత్రాలు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. ప్రస్తుతం వీరి కలయికలో వచ్చిన రణబాలి సినిమా థియేటర్లలో సూపర్ హిట్ టాక్ తో దూసుకుపోతుంది.




## ఓటీటీలోకి వచ్చేస్తున్నా నాని ది ప్యారడైజ్.

నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' (ుష్ట్రవ ్ఖుత్థుఅంవ) ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 24, 2026న థియేటర్లలో విడుదలైంది. విడుదలైన తొలి రోజే భారీ వసూళ్లు సాధించి నాని కెరీర్‌లోనే అత్యధిక ఓపెనింగ్ అందుకున్న సినిమాగా నిలిచింది. ప్రస్తుతం ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ గురించి ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. నాని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ది ప్యారడైజ్ డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అక్టోబర్ 23 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుందనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. 'ది ప్యారడైజ్' కథ 1980ల నాటి సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల నేపథ్యంలో సాగుతుంది. సమాజంలో అణచివేతకు గురైన సవారీ తెగ ప్రజల జీవన పరిస్థితులు, వారి హక్కుల కోసం చేసే పోరాటం ఈ కథకు ప్రధాన నేపథ్యం. పేదరికం, సామాజిక వివక్ష, అధికార దుర్వినియోగం వంటి అంశాలను యాక్షన్‌తో మేళవిస్తూ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రాన్ని రూపొందించారు.ఈ సినిమాలో నాని జడల్ అనే పవర్ ఫుల్ పాత్రలో కనిపించారు. తన ప్రజలకు ఎదురవుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ.., వారిని అణచివేసే శక్తులను ఎదుర్కొనే వ్యక్తిగా ఆయన పాత్ర సాగుతుంది. మోహన్ బాబు, రాఘవ్ జుయల్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. యాక్షన్‌తో పాటు సామాజిక అంశాలు, ఎమోషన్స్ కు ప్రాధాన్యం దర్శకుడు ఈ సినిమాను తెరకెక్కించాడు. దసరా సినిమాతో నాని కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, ఈ చిత్రంలోనూ రా అండ్ రస్టిక్ మేకింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చారు. జడల్ పాత్ర కోసం నాని ప్రదర్శించిన కొత్త బాడీ లాంగ్వేజ్, మాస్ లుక్, యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచాయి.'ది ప్యారడైజ్' థియేటర్లలో విడుదలైన తొలి రోజే భారీ వసూళ్లతో వార్తల్లో నిలిచింది. ట్రేడ్




## ఓటీటీలో దుమ్మురేపుతున్న తెలుగు కామెడీ సిరీస్..

సోషల్ మీడియా తెగ ట్రెండ్ అవుతున్న క్రేజీ మూవీ.. తెలుగు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై కంటెంట్ ఓరియంటెడ్ వెబ్ సిరీస్‌లు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా యూత్ అండ్ ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్న సిరీస్‌లు రికార్డు స్థాయి వ్యూస్‌ను సొంతం చేసుకుంటున్నాయి. తాజాగా టాలీవుడ్ వర్గాల్లో ఎంతో ఆసక్తిని రేకెత్తించిన రొమాంటిక్ కామెడీ వెబ్ సిరీస్ 'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' డిజిటల్ రంగంలో సరికొత్త సంచలనం సృష్టిస్తోంది.ప్రముఖ హాస్య నటుడు హర్ష చెముడు ప్రధాన పాత్రలో నటించిన ఈ 6 ఎపిసోడ్‌ల మినీ సిరీస్, ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక 'ఈటీవీ విన్'తో పాటు గ్లోబల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో ఏకకాలంలో స్ట్రీమింగ్ అవుతోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ సిరీస్ ప్రేక్షకులను కట్టిపడేస్తూ ఏకంగా 100 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి అరుదైన రికార్డును నమోదు చేసింది.ప్రముఖ హాస్య నటుడు హర్ష చెముడు ప్రధాన పాత్రలో నటించిన ఈ 6 ఎపిసోడ్‌ల మినీ సిరీస్, ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక 'ఈటీవీ విన్'తో పాటు గ్లోబల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో ఏకకాలంలో స్ట్రీమింగ్ అవుతోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ సిరీస్ ప్రేక్షకులను కట్టిపడేస్తూ ఏకంగా 100 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి అరుదైన రికార్డును నమోదు చేసింది.పెళ్లి మార్కెట్లో యువకులు ఎదుర్కొనే వాస్తవిక ఇబ్బందులు , సరదా సన్నివేశాల నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. పల్నాడు ప్రాంతానికి చెందిన తేజ (హర్ష చెముడు) అనే అమాయక యువకుడు, తన లుక్స్ కారణంగా పెళ్లి చూపుల్లో రిజెక్షన్లు ఎదుర్కొంటూ ఉద్యోగం కోసం హైదరాబాద్ వస్తాడు. అక్కడ అతనికి ఆఫీస్‌లో ఎదురయ్యే ఊహించని పరిణామాలు, తన టీమ్ లీడ్ మధు (ఐశ్వర్య హోలక్కల్) తో ఏర్పడే లివ్-ఇన్ ఒప్పందం వంటి ఆసక్తికర మలుపులతో ఈ కథ నడుస్తుంది.పెళ్లి మార్కెట్లో యువకులు ఎదుర్కొనే వాస్తవిక ఇబ్బందులు , సరదా సన్నివేశాల నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. పల్నాడు ప్రాంతానికి చెందిన తేజ (హర్ష చెముడు) అనే అమాయక యువకుడు, తన లుక్స్ కారణంగా పెళ్లి చూపుల్లో రిజెక్షన్లు ఎదుర్కొంటూ ఉద్యోగం కోసం హైదరాబాద్ వస్తాడు. అక్కడ అతనికి ఆఫీస్‌లో ఎదురయ్యే ఊహించని పరిణామాలు, తన టీమ్ లీడ్ మధు (ఐశ్వర్య హోలక్కల్) తో ఏర్పడే లివ్-ఇన్ ఒప్పందం వంటి ఆసక్తికర మలుపులతో ఈ కథ నడుస్తుంది.హర్ష చెముడు తనదైన సెటిల్డ్ యాక్టింగ్ , సహజమైన కామెడీ టైమింగ్‌తో సిరీస్‌ను ముందుండి నడిపించారు. ఆయనతో పాటు ఐశ్వర్య హోలక్కల్ నటన ఆకట్టుకోగా, హైపర్ ఆది, శ్రీవిద్య , జీవన్ కుమార్ తమదైన పంచ్ డైలాగ్స్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. రొటీన్ ఫార్ములా అయినప్పటికీ, ఎంటర్‌టైనింగ్ స్క్రీన్‌ప్లే కారణంగా వీకెండ్ బింజ్ వాచ్ చేయడానికి ఈ సిరీస్ యూత్‌కు చక్కటి ఆప్షన్‌గా నిలిచింది.జుశ్రీఅస్త్రఅఎశ్రీవ ధీుఎష్ట్రఅశ్రీవతీ వీశీజ హర్ష చెముడు తనదైన సెటిల్డ్ యాక్టింగ్ , సహజమైన కామెడీ టైమింగ్‌తో సిరీస్‌ను ముందుండి నడిపించారు. ఆయనతో పాటు ఐశ్వర్య హోలక్కల్ నటన ఆకట్టుకోగా, హైపర్ ఆది, శ్రీవిద్య , జీవన్ కుమార్ తమదైన పంచ్ డైలాగ్స్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. రొటీన్ ఫార్ములా అయినప్పటికీ, ఎంటర్‌టైనింగ్ స్క్రీన్‌ప్లే కారణంగా వీకెండ్ బింజ్ వాచ్ చేయడానికి ఈ సిరీస్ యూత్‌కు చక్కటి ఆప్షన్‌గా నిలిచింది.యూట్యూబ్ కామెడీ వీడియోలతో 'వైవా హర్ష'గా పాపులర్ అయిన హర్ష చెముడు, సహాయ నటుడిగా టాలీవుడ్‌లో తనకంటూ

## హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరి.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"' అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్